ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 116, పేజీలు : 10+4 వెల : 6.50


## రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు అనుమతి

5లో

## సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ



శుక్రవారం కొత్త పార్లమెంటు భవనాన్ని పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

### జాతి గర్వించే రీతిలో

# కొత్త పార్లమెంటు

**ఉభయసభల ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ**

**స్పీకర్ ఛాంబర్, మిగిలిన ప్రాంగణంలో కలయదిరిగిన పిఎం**

**రేపు తెల్లవారుజామున యాగం, బహు మత ప్రార్థనలతో వేడుక ఆరంభం**

**నాలుగు అంతస్తుల భవనం 64,500 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం**

**న్యూఢిల్లీ, మే 26:** ప్రతిభారతీయుడు గర్వించదగిన రీతిలో కొత్త పార్లమెంటు భవనం ఉందని ప్రధాని మోడీశుక్రవారం వెల్లడించారు. కొత్తగా నిర్మించిన పార్లమెంటు కాంప్లెక్స్ విడియోను తన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మై పార్లమెంట్ మై ప్రైడ్ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకోవాలని ప్రజలను కోరారు. తాను రీట్వీట్‌చేసే విడియోను వారే స్వీయ స్వరంతో సోషల్ మీడియాలో ప్రచారంచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం కొత్త పార్లమెంటు భవనంలోని లోక్‌సభ ప్రాంగణంలో మోడీ స్వయంగా పర్యటించి అన్నింటినీ పరిశీలించారు. స్పీకర్ ఛాంబర్‌తోపాటు సభాప్రాంగణం మొత్తం కలియతిరిగారు. అనంతరం విడియోను సైతంతన ట్విట్టర్‌ఖాతాలో ట్వీట్‌చేసారు. లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను మొత్తం ప్రధాని పరిశీలించారు. కాగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఆదివారం ≫2



రూ. 75 ప్రత్యేక నాణెం

**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధానిలో కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.75 నాణేన్ని విడుదలచేస్తోంది. ఈ నాణెంపై ప్రధానంగా పార్లమెంటుభవనం ముందు ఉంచిన అశోకస్తంభంపైఉన్న సింహం గుర్తుతో ≫2



## రాజదండం రూపశిల్పులకు ఆహ్వానం

5లో



## ప్రముఖ దర్శకుడు కె. వాసు కన్నుమూత

**హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త:** సినీపరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్‌నటుడు శరత్‌బాబు మరణవార్త మరవకముందే ప్రముఖ దర్శకుడు కే.వాసు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆయన ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సీనీపరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ దర్శకుడు ≫2

# ఇది పేదల విజయం

**అమరావతిలో సామాజిక సమతుల్యత సాధిస్తున్నాం**

**50,793 మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ**

**వెంకటపాలెం బహిరంగసభలో ఇళ్ల పట్టాలు, స్థలాల పంపిణీ చేసిన సిఎం**

**సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి విజయం సాధించాం: సిఎం జగన్**



శుక్రవారం వెంకటపాలెం ఆర్-5జోన్‌లో ఇళ్ల స్థలం లబ్ధిదారుకు పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

**విజయవాడ, మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ విద్వేషకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రభుత్వం సాగించిన సుదీర్ఘ న్యాయపోరాటం ఫలితంగానే అమరావతిలో పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ సాధ్యమైందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందారులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. దేశ చరిత్రలోనే చిరస్థాయిలో నిలిచిపోయే ఘట్టంగా 50,793 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమం నిలిచిపోతుందన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్లు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుష్టశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు. అమరావతి అందరిదన్నారు. పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శన మన్నారు. అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. రాజధాని అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ) పరిధిలో ఇళ్లపట్టాలను అందజేయాలని నిర్ణయించింది. నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద ఈ పట్టాలను ఇస్తారు. ఈ ప్రాంతంలో ఆర్‌జోన్-5ను ఏర్పాటు చేసి,1,402.58 ఎకరాల్లో 25 లేఅవుట్లలో 50,793 పాట్లును పేదలకు అందించేందుకు నిర్ణయించింది. వీటితో పాటుగా సీఆర్డీఏ ప్రాంతంలో రూ.433.71కోట్లు నిర్మించిన5,024 టిడ్కోఇళ్లను కూడా లబ్దిదారులకు ఇవ్వదలిచింది. శుక్రవారం గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని భారీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు, టిడ్కో లబ్దిదారులకు ప్లాట్లు అప్పగింత పత్రాలను ఆశేష జనవాహిని హర్షధ్వనుల నడుమ లాంఛనంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముందు సీఎం జగన్ ఆర్‌జోన్-5 లేఅవుట్లు ప్రదర్శన తిలకించారు. పలువురు లబ్దిదారులతో కలిసి గ్రూప్‌ఫోటో దిగారు. అనంతరం సభా స్థలికి చేరకుని వేదికపై ఉన్న దివంత సీఎంవైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు. అనంతరం ఆయన సభావేదికపై నుంచి ప్రజలను ≫2

# టిడిపి మహానాడుకు అంతారెడీ

**రాజమహేంద్రవరంలో నేడు, రేపు 'పసుపు' పండుగ**

**పార్టీ శ్రేణుల్లో ఉరిమే ఉత్సాహం**

**దేశ, విదేశాల నుంచి ప్రతినిధుల రాక**



శుక్రవారం రాజమహేంద్రవరంలో మహానాడు వేదికను పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు, తదితరులు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీకి మహానాడు పండగే. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించడం తెల్సిందే. ఈ సారి మహానాడుకి రాజమహేంద్రవరం వేదిక అయ్యింది. ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే మహానాడు కోసం వేమగిరిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలిరోజు శనివారం తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా వచ్చే ప్రతినిధులతో సభకోసం ఒకవైపు, రెండోరోజు లక్షలాది పట్టే విధంగా విశాల ప్రాంతంలో బహిరంగ సభకు మరోవైపు ఏర్పాట్లుచేశారు. వేసవి తీవ్రతతో పాటు, వర్షం వచ్చిన సరే తట్టుకునే విధంగా పక్కా ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని మహానుడు కోసం చేసిన ఏర్పాట్లతో ఎటు చూసినా పసుపుమయం పరచుకుంది. పెద్ద పెద్దచక్రాలతో కూడి ఫ్లెక్సీలు, పసుపు జెండాలతో మహానాడు ప్రాంగణప్రాంతమంతా కళకళలాడుతోంది. ఇక మహానాడుకు వివిధప్రాంతాల నుంచి పార్టీశ్రేణులు ఉవ్వెత్తున తరలి రాబోతున్నారు. మళ్లీ మహానాడుకి ఎన్నికలు పూర్తవుతాయి. అందుకే ఇది ఎన్నికల మహానాడు కావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

**రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్న మహానాడు:** ఎన్టీఆర్ పుట్టినరోజున మహానాడు జరపడం సహజమే అయినప్పటికీ ఈసారి ఎన్టీఆర్ శతజయంతి కావడం ఒక విశేషం. ఎన్టీఆర్‌కి ఇష్టమైన రాజమహేంద్రవరంలో సెంటిమెంట్‌గా మహానాడు నిర్వహిస్తుండటం విశేషం. గోదావరి జిల్లాలు ఆదినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ ఎటు గాలివీస్తే అటే రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు సంభవిస్తాయి. ఎదురుగాలిలో సైతం గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలు టిడిపి పార్టీకి పట్టం కట్టాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా 2006లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా మహానాడు జరపడంతో 2007లో జరిగినమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపిపార్టీ ఘనవిజయాన్ని అందుకుంది. ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మళ్లీ రాజమహేంద్రవరం మహానాడుకి వేదిక అయ్యింది. పైగా వచ్చేది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈమహానాడు సహజంగానే ప్రాధాన్యత సంతరించుకుంది. గోదావరి ప్రాంతంలో జనసేనకు కూడా పట్టు ఉండటం, ఆ పార్టీతో చెలిమి ఉంటుందన్న సంకేతాలు వస్తున్న తరుణంలో ఇక్కడ జరిగే మహానాడు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతుందని భావిస్తున్నారు. ఎన్నికల శంఖారావాన్ని పూరించే విధంగా ఈ మహానాడులో తీర్మానాలు చేసేఅవకాశంఉంది. ఇప్పటికే అధికార వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనను, పెచ్చు మీరుతున్న వైకాపా వాళ్ల ఆగడాలను ఎండగడుతూ పలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్న టిడిపి పార్టీ క్యాడర్‌ని మరింత ఉత్తేజితులను చేసే విధంగా ఈ మహానాడు మార్గనిర్దేశం చేస్తుందనడంతో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే పార్టీ జాతీయ ప్రధాన ≫2

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

## హాజరుకానున్న సిఎం జగన్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల27న ఢిల్లీ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్నారు. ఇందు కోసం ఆయన శుక్రవారం మధ్యాహ్నం తరువాత విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరారు. నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ ఏపీ సాధించిన ప్రగతి,ఆరోగ్యం, పౌష్టికాహారం,వైద్యం, విద్యతదితరంశాలపై సీఎం జగన్ ప్రస్తావిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,నిర్దిష్ట లక్ష్యాలు తదితరంశాలపై సమావేశంలో సీఎం జగన్ తెలియజేస్తారు. రాష్ట్రానికి ఆయా సంక్షేమ రంగాలకు అవసరమైన నిధులు విషయం ప్రస్తావిస్తారు. వీటితో పాటు పలుఅంశాల గురించి సీఎం జగన్ సమావేశంలో వివరిస్తారు. ఈ సమావేశంలో ఏయేఅంశాలు ప్రస్తావించాలి అనే అంశంపై సీఎం జగన్ ఇటీవల అధికారులతో ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తరువాత సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ,హోం మంత్రి అమిత్‌షాలను విడిగా కలుసుకునే అవకాశం ఉందంటున్నారు. ఆయన వారితో భేటీ అయి రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులు రూ.10వేల కోట్లుకు పైగా కేటా ≫2

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ



**సిబిఐ విచారణలోనే లోపాలున్నాయన్న అవినాష్ న్యాయవాదులు**

**ఇంప్లీడ్ అయిన వివేకా కుమార్తె సునీత తరపు వాదనలు**

**ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారంటూ ప్రశ్న**

**నేడు కోర్టు నిర్ణయం వచ్చే అవకాశం**

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ అంశంలో వాదనలు కొనసాగుతూ ఉన్నాయి. ఆయన బెయిల్ పై సాధారణంగా నెలకొన్న ఆసక్తిని తాజా జాప్యం మరింత పెంచుతోంది. గురువారం జరగాల్సిన విచారణ శుక్రవారం ఉదయానికి వాయిదాపడింది. వాదనలు ప్రారంభం కాగానే అవినాష్ తరఫున న్యాయవాదులు చాలా సమయం తీసుకున్నారు. తర్వాత సిబిఐతో పాటు ఇంప్లీడ్ అయిన వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అంతటితో సమయం మీరిపోయింది. దీంతో సిబిఐ వాదనలు విన్పించే అంశాన్ని శనివారానికి వాయిదా వేశారు. ఇది ఇలా ఉండగా కర్నూల్‌లో వారం రోజులుగా కొనసాగిన హైడ్రామా శుక్రవారం ఉదయంకు తెరపడింది. లక్ష్మమ్మ ఆరోగ్యం మెరుగ్గానేఉందని మరింత మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాదుకు తరలిస్తున్నామని అవినాష్ ప్రకటించారు. అంతేకాక తన తల్లి ఆరోగ్యం బాగుండాలనికోరుకున్న కర్నూలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అవినాష్‌రెడ్డి బెయిల్ విషయంలో రోజురోజుకు ఆసక్తి పెరిగిపోతుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ విచారిస్తోంది. అయితే విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. చాలా మలుపుల తర్వాత శుక్రవారం ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. వివేక హత్య కేసులో సిబీఐ ఇంతకాలం చేసిన విచారణలో లోపాలు ఉన్నాయని అవినాష్ తరఫున వాదించారు. ఆ కేసులు మొదట స్టేట్మెంట్ ఇచ్చిన రంగన్న అనే వ్యక్తి విచారణ నుండి తాజా సంఘటనల వరకు అవినాష్ న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఇందులో సిబిఐ అధికారులు ఈ కేసును సెన్సేషనల్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు తప్ప చేయాల్సిన విచారణ చేయలేదని కోర్టుకు విన్నవించారు. అంతేగాక ముఖ్యంగా అవినాష్ రెడ్డిని ఇంతవరకు విచారిస్తున్నారు తప్ప ఆయనను దోషిగా ఎక్కడ పేర్కొనలేదని కోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డిపై ఇప్పటివరకు ఎలాంటి చార్జెస్ ఫ్రేమ్ చేయలేదని వివరించారు. కేవలం ఆయన విచారణలో ఆయన చెప్పే విషయాల ఆధారంగా ఆయనను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కావున ఆయన విచారణకు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమేనని కావున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారని వైఎస్ వర్గీయులు వివరించారు. ఇది ఇలా ఉండగా ఈ కేసులో సిబీఐతో పాటు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరఫు న్యాయవాదులు కూడా వాదనలు విన్పించారు. వారి వాదనలో ప్రధానంగా ఇప్పటివరకు సిబిఐ ఎందుకు అరెస్టు చేయ లేకపోయింది. విచారణకు వచ్చిన ప్రతిసారి ఎందుకు పంపించారు తెలియాల్సి ఉందన్నారు. అంతేగాక వారం రోజులు కర్నూలులో హైడ్రామా కొనసాగితే ఎందుకు అరెస్టు చేయలేకపోయారని ప్రశ్నించారు. అరెస్టు చేసేందుకు సిబిఐకి చేతకాలేదా లేక అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సాధ్యపడనంత పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదే వాస్తవమైతే వారం రోజులుగా ఎదురుగా ఉన్న మనిషిని అరెస్టు చేయలేని సిబిఐ బెయిల్ ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి

**ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం జగన్**

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూ.10వేల కోట్లకు పైగా రెవెన్యూలోటు నిధులు అందించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ సాయంత్రం ఏడుగంటల ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీ నిధులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమెకు సముచిత రీతిన సత్కరించారు. అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు. తమ రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కోరారు. వివిధ అభివృద్ధి పథకాల్లో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ఆయన శ్లాఘిస్తూనే పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకివిజ్ఞప్తి చేసారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ≫2

# ఇది పేదల విజయం

≫ఉద్దేశించి ఉద్వేగంగా మాట్లాడుతూ అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం న్యాయస్థానాల్లో పోరాటం చేయాల్సివచ్చింది.అమరావతిలో తనకు తెలిసిన సమాచారాన్ని అనుసరించి గజం స్థలం రూ.17వేల నుంచి రూ20వేల వరకు ఉంటున్నారు.ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ.10లక్షల దాకా ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు.ఆర్థికంగా వారు కొంత పరిపుష్టమవుతారన్నారు.అందుకే ఇక్కడ పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయన్నారు.ప్రభుత్వం ఇప్పుడు పేదలకు ఇస్తోంది ఇళ్ళ పట్టాలు కాదు,సామాజిక న్యాయపట్టాలు అన్నారు.ఇక్కడ వేసిన 25లేఅవుట్లులో ఇళ్ళ పట్టాల పంపిణీ వారం రోజుల పాటు జరుగుతుందన్నారు.స్థలాలన్నింటి జియో ట్యాగింగ్ చేస్తామన్నారు.వారం తరువాత ఇళ్ళ పట్టాల పంపిణీ పండుగ ముగుస్తుందన్నారు.ఆ వెంటనే ఇళ్ళు కట్టడానికి బీజం పడుతుందన్నారు.ఇళ్ళ పట్టాలను మహిళల పేరుతో ఇస్తా_మన్నారు.దివంగత మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా జూలై8వ తేదీన ఇళ్ళు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు ఇప్పటికే లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు.జూలై8వ తేదీలోపు ఇళ్ళకు సంబంధించిన జియో ట్యాగింగ్ పూర్తవుతుందన్నారు.ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి మూడు ఆప్షన్లు ఉంటాయన్నారు.సొంతంగా ఇళ్ళు కట్టుకుంటే రూ.1.80లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్నారు.రెండో ఆప్షన్లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు.ఇళ్ళ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. రెండో ఆప ్షన్లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు.ఇళ్ళ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తోందన్నారు.స్టీల్,సిమెంట్, డోర్ ఫ్రేమ్లు రాయితీపై అందిస్తామన్నారు.మెటీరియల్ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు.ఇది కాకుండా గృహనిర్మాణానికి లబ్ధిదారులైన మహిళలకు పావలా వడ్డీపై రూ.35వేల వరకు రుణాలను అందిస్తామన్నారు.పేదలకు ఇళ్ళ పట్టాలు అమరావతిలో ఇస్తామని చెప్పాం,ఇందుకోసం న్యాయపోరాటం చేసాం,పట్టాలను అప్పగించామన్నారు.సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వ ఎప్పటికి రాజీపడదన్నారు.కోవిడ్ సమయంలో తీ వ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నా మన్నారు.అయితే సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వాటి ప్రయోజనాన్ని కలిగించామన్నారు.ఏపీలో అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ.2లక్షల కోట్లు నుంచి రూ.3లక్షల కోట్ల సంపద ఉంచామన్నారు.ఇళ్ళ స్థలాలతో పాటు మంగళగిరి,తాడికొండ నియోజకవర్గాల పరిధిలో టిడ్కో ఇళ్ళపట్టాలు ఇస్తున్నామన్నారు.ఈ ఇళ్ళ నిర్మాణానికి కేం ద్రం ఇచ్చే సహాయం రూ.175కోట్లు ఉంటే రూ.250కోట్లు వరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు.నవరత్నాలు పథకాల అమలుకు శ్రీకారంచుట్టటంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.తమ పాలనలో లంచం,అవినీతి, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందజేసామన్నారు. ఎన్నికలు వస్తున్నాయి,ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్తా_దన్నారు. అమలు కాని మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడంటూ ఆరోపించారు.నరకాసురుడినైనా నమ్మండి, నారా చంద్రబాబును మాత్రం నమ్మొద్దన్నారు.తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు.దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు.పేదవాడికి స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం వద్దని గజదొంగల ముఠా అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలు వల్ల పేదలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు.ఇది చంద్రబాబు,ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టులకు కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు.చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయంలో పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ళ స్థలాల విషయంలోను ప్రజలను మోసం చేసారన్నారు.2014-2019 వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదన్నారు.తన హయంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు.ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్ళీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్ధమవుతున్నాన్నారు.ఇదేళ్ళ తన పాలనలో దోచుకో,పంచుకో,తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అనుసరించి దన్నారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణాల్లో పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు.పేదలు ఆర్థికంగా పరిపుష్టం కావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు.అమరావతిలో పట్టాలు పట్టాలు పేదలందరికి ఇళ్ళ స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు.ముఖ్యమంత్రి జగన్ సభలో ప్రసంగించడానికి ముందుకు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్,జోగి రమేష్ మాట్లాడారు.సభా నిర్వాహణ సమయానికి అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్కు హోంమంత్రి తానేటి వనిత,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పౌరసరఫరాల శాఖ మంత్రి కారు మూరు నాగేశ్వరరావు, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత ,ఎంపీ నందిగం సురేష్ ఇతర మం త్రులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.నిర్వాహకుల అంచనాలకు మించి సీఎం జగన్ పాల్గొన్న బహిరంగ సభకు ప్రజలు తరలివచ్చారు.సీఎం జగన్ అమరావతిలో బహిరంగ సభలో పాల్గొనడం ఇదే మొదటి సారి!.అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ ఈ సభ జరిగింది. మరో వైపు పట్టాల పంపిణీకి నిరసనగా అమరావతి ప్రాంతంలో కొద్ది మంది ఉద్యమకారులు బ్లాక్డే అంటూ ఆందోళన చేసారు.నలుపు రంగు బెలూన్లు తమ నిరసన శిబిరాల వద్ద ప్రదర్శించారు.


శుక్రవారం వెంకటాపురంలో జరిగిన సీఎం జగన్ సభకు హాజరైన అశేష జనవాహిని

# టిడిపి మహానాడుకు అంతారెడీ

≫ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర సాగిస్తూ జనం లోకి చొచ్చుకెళ్తున్నారు. ఇక పార్టీ శ్రేణుల్లో మహానాడు మరింత జోష్ పెంచనుంది.

**మహానాడుతో ఎన్నికల శంఖారావం:టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు:** ఎన్టీఆర్ శతజయంతి నేపథ్యంలో నిర్వహిస్తున్న మహానాడు రాష్ట్రంలో ఎన్నికల శంఖా రావం పూరిస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడు అన్నారు. రెండు రోజులపాటు తూర్పుగో దావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం లోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసం దర్భంగా ప్రతినిధుల సభప్రాంగణంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ తొలిరోజు ప్రతి నిధుల సభకు తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. రెండవరోజు బహిరంగ సభ పెద్దఎత్తున జనం తరలి వస్తారని ఆయన చెబుతూ ఈ మహా నాడుతో రాష్ట్రంలోమార్పులు చూస్తారని వ్యాఖ్యానించారు. **మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన నేతలు:** రెండురోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. మహానాడు బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాట్లను రూరల్ ఎమ్మెల్యే, పొలిట్బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరిశీలించారు. తగు సూచనలు చేశారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కూడా పరిశీలించారు. అలాగే ప్రతినిధుల సభ ప్రాంగణంలో ఏర్పాట్లను టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, పార్టీ కార్యాలయ కార్యదర్శి టిడి జనార్ధనరావు, రాజ మహేంద్రవరం సిటీఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, తదితరులు పరిశీలించారు.


రాజమహేంద్రవరంలో మహానాడుకు సిద్ధమైన వేదికలు

## పెండింగ్ నిధులు మంజూరు చేయండి

≫ 2019 ఫిబ్రవరిలో సాంకేతిక సలహాకమిటీ పోలవరం కోసం సవరించిన అంచనాలు రూ.55,548.87కోట్లు చెల్లించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణ దశలో ఉందని,పూర్తి కావాలంటే ఇంకా 31,188కోట్లు కావాల్సి వుందని,ఈ నిధులు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో 58శాతం జనాభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు. 2015-16లోతెలంగాణరాష్ట్ర తలసరి ఆదాయం రూ.15,454 ఉంటే,ఏపీ రూ.8,979 మాత్రమే ఉందన్నారు..తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు.రా ష్ట్రం లో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్కో విద్యుత్ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ధిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లించేలా తగిన ఆదేశాలు కేంద్రం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.బిల్లు తెలంగాణ ద్వారా తమకు అందించే విధంగా చర్యలు తీసుకోవ్వాలని కోరుతున్నారు. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బల పడతాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతం మంది,పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతం మంది లబ్ధిదారులు ఉన్నారు. కాకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గణాంకాలను చూస్తే జాతీయ స్థాయిలో సగటు లబ్ధిదారుల్లో గ్రామీణ ప్రాంత జనాభాలో 75శాతం మంది, పట్టణ ప్రాంత జనాభాలో 50 శాతం మంది లబ్ధిదారులు ఉన్నారు.ఆర్థికంగా గణనీయ ప్రగతి సాధించిన పొరుగు రాష్ట్రాల్లో పిడిఎస్ లబ్ధిదారులు ఏపిలో కన్నాకనీసం 10శాతం ఎక్కువగా ఉన్నారు. అర్హత ఉన్న చాలా మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవర్ కావడం లేదు.అదనంగా 56లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పిడిఎస్ ద్వారా అందిస్తోంది.ఇది రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతోంది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యరంగంలో రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు గురించి సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు వివరించారు.రాష్ట్రానిక నిధుల కేటాయింపుల్లో సహకరిస్తామని సీఎం జగన్కు నిర్మలా సీతారామన్ బదులిచ్చినట్లు సమాచారం. ఈ రాత్రికి సీఎం జగన్ హోంమంత్రి అమిత్షా, జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ను కలుస్తారంటున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 636584
2nd Prize Rs.7000/- 48419
3rd Prize Rs.3500/-
10878 15338 50358 64338 68096
85701 86149 91688 93900 94810
4th Prize Rs.200/-
1067 1456 2291 2470 4547 4610 5077
5414 6094 7076
5th Prize Rs.100/-
0150 0302 0734 1284 2173 2476 3301
8366 8659 9366
6th Prize Rs.50/-
0108 0955 2412 3218 4940 6789 8400
0145 1069 2422 3265 4983 6923 8518
0155 1150 2463 3360 5009 6937 8698
0278 1259 2473 3627 5015 6990 8920
0374 1411 2573 3653 5232 7094 9180
0395 1519 2583 3707 5553 7183 9385
0462 1709 2638 3963 5684 7192 9782
0477 1748 2662 4331 5772 7247 9874
0483 1793 2663 4355 5842 7281 9907
0505 1873 2702 4417 5858 7752 9941
0609 1984 2809 4623 6027 7769
0784 2044 2824 4698 6086 7933
0889 2083 2923 4716 6250 7943
0905 2114 3085 4870 6628 8277
0914 2208 3109 4926 6691 8399

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 344618
2nd Prize Rs.7000/- 32324
3rd Prize Rs.3500/-
31210 41852 41895 48236 55923
63098 63237 70972 81397 87556
4th Prize Rs.200/-
0743 1610 4252 4392 5460 5561 7005
7385 8432 9317
5th Prize Rs.100/-
0725 1070 1501 2768 2791 2930 3363
5931 8512 9338
6th Prize Rs.50/-
0006 1752 2737 4074 5770 7260 8901
0098 1754 2851 4106 5790 7294 9053
0449 1767 2924 4239 5908 7538 9276
0554 1772 2935 4353 5946 7568 9616
0646 1776 2943 4422 6033 7748 9662
0665 1847 2988 4475 6258 7751 9718
0686 1867 3191 4646 6479 7814 9727
0768 2065 3203 4717 6723 7929 9820
0825 2196 3294 4931 6818 7967 9849
0939 2233 3464 5115 6878 8402 9884
1022 2248 3540 5147 6900 8450
1038 2416 3755 5151 7155 8477
1086 2434 3778 5259 7157 8594
1145 2570 3827 5436 7189 8774
1549 2666 3874 5535 7195 8863

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:26/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 528431
2nd Prize Rs.7000/- 07739
3rd Prize Rs.3500/-
04269 11256 16907 27879 28280
59608 69300 76590 82120 86673
4th Prize Rs.200/-
0421 0486 2863 4579 5364 5843 6002
8444 9016 9127
5th Prize Rs.100/-
1349 1731 2009 2187 2433 2777 7413
8290 8897 9611
6th Prize Rs.50/-
0032 1597 3453 5188 6514 7849 9203
0283 1827 3515 5190 6683 7905 9338
0411 2065 3690 5594 6740 7916 9426
0721 2096 3693 5636 6832 7937 9520
1025 2165 3720 5730 6899 7945 9549
1065 2216 3885 5797 6948 8032 9565
1077 2413 3903 5834 6962 8198 9732
1098 2425 3945 5873 7025 8228 9837
1131 2654 3967 5967 7183 8571 9841
1314 3019 4215 6288 7296 8763 9916
1325 3235 4455 6309 7407 8817
1338 3250 4894 6346 7410 8888
1350 3348 4965 6456 7417 8922
1472 3363 5008 6463 7509 9023
1501 3395 5045 6467 7641 9096

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 454176
2nd Prize Rs.7000/- 96850
3rd Prize Rs.3500/-
04541 33792 34531 41088 43265
48849 56617 57240 75730 87454
4th Prize Rs.200/-
0566 0918 1783 3728 4764 5321 7947
8974 9004 9410
5th Prize Rs.100/-
0660 2553 2788 3018 5188 5754 6512
7088 7147 8538
6th Prize Rs.50/-
0273 1244 2129 3664 4701 6660 8097
0304 1279 2197 3806 4918 6680 8123
0464 1314 2248 3814 4940 6823 8143
0589 1489 2346 3824 4972 6884 8169
0710 1547 2373 3899 5066 6937 8325
0805 1549 2380 4021 5318 7004 8412
0849 1603 2544 4082 5401 7050 9161
0857 1653 2633 4179 5438 7269 9279
0885 1663 2845 4240 5614 7361 9635
0912 1731 2891 4353 5664 7437 9929
0919 1739 3010 4360 5984 7472
0924 1800 3136 4447 5989 7756
0965 1885 3169 4496 6356 7809
0980 1889 3212 4508 6363 7821
1056 2109 3341 4584 6367 7841

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 985969
2nd Prize Rs.7000/- 85586
3rd Prize Rs.3500/-
04990 08779 18775 31570 45168
48281 50176 51373 58557 66502
4th Prize Rs.200/-
3749 4565 4998 5254 5812 6382 8459
9091 9246 9678
5th Prize Rs.100/-
0026 0718 1534 3253 3329 6089 6670
7667 7851 8191
6th Prize Rs.50/-
0380 1421 2568 3875 5299 6994 8512
0498 1546 2696 3918 5577 6998 9029
0555 1581 2697 3932 5675 7090 9175
0567 1669 2713 3992 5714 7126 9273
0607 1708 2745 4166 5815 7344 9514
0820 1754 2755 4191 6001 7446 9574
0896 1773 2915 4200 6016 7612 9606
0927 1854 3164 4302 6023 7803 9648
0982 2001 3177 4329 6077 8008 9718
1021 2028 3215 4395 6350 8067 9925
1076 2089 3238 4542 6378 8090
1145 2242 3376 4681 6475 8095
1174 2339 3633 4704 6487 8332
1187 2407 3651 4771 6621 8396
1420 2427 3852 4820 6680 8415

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 723357
2nd Prize Rs.7000/- 60175
3rd Prize Rs.3500/-
04426 16880 18654 25680 50142
52140 62815 72192 87986 98617
4th Prize Rs.200/-
1189 1793 3604 4050 4226 5850 6014
7409 8639 8932
5th Prize Rs.100/-
0707 0968 4019 4600 5812 6005 8466
8881 9661 9702
6th Prize Rs.50/-
0117 1689 3165 4490 5984 7203 8681
0235 1700 3223 4496 6023 7336 8702
0320 1754 3441 4621 6117 7517 9249
0369 1960 3637 4651 6120 7618 9434
0522 2179 3746 4733 6339 7624 9455
0754 2243 3891 4809 6462 7653 9636
0773 2529 3912 4969 6472 7739 9709
0784 2552 4032 5078 6602 7862 9751
0843 2611 4075 5224 6697 7961 9793
0919 2624 4079 5254 6716 8241 9996
1192 2629 4107 5338 6730 8258
1199 2664 4174 5466 6823 8338
1203 2681 4231 5529 6976 8404
1276 2899 4266 5536 7040 8528
1584 3033 4380 5632 7162 8550

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 421137
2nd Prize Rs.7000/- 15234
3rd Prize Rs.3500/-
07350 19383 20989 21509 37587
57828 59503 75914 81880 96654
4th Prize Rs.200/-
1489 1988 4441 4456 6269 6560 8945
9554 9836 9864
5th Prize Rs.100/-
0288 0956 1590 1691 2344 2553 5968
6456 7148 7961
6th Prize Rs.50/-
0008 1656 2720 3746 5697 7562 8773
0161 1735 2966 3862 5733 7850 8787
0315 1867 2977 3865 5739 7918 8864
0725 1955 3076 4418 5776 7958 8963
0760 2075 3093 4711 5856 8010 8965
0813 2192 3164 4767 5998 8148 9044
0983 2278 3230 4789 6072 8169 9322
1019 2284 3246 4894 6084 8253 9708
1069 2406 3338 4991 6333 8296 9731
1154 2416 3463 5014 6532 8310 9790
1236 2522 3574 5029 6692 8369
1306 2612 3582 5193 6775 8567
1370 2639 3598 5298 7115 8580
1470 2663 3703 5367 7336 8656
1481 2702 3733 5536 7385 8717

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 136974
2nd Prize Rs.7000/- 61466
3rd Prize Rs.3500/-
05252 19980 25538 27773 52558
58886 63267 76638 80390 91155
4th Prize Rs.200/-
1642 1653 4868 4927 4933 5825 6060
6360 7444 9099
5th Prize Rs.100/-
0876 1011 1301 1493 2226 2960 3198
4580 7793 8132
6th Prize Rs.50/-
0022 1422 2646 4221 6063 7919 9259
0045 1489 2732 4255 6075 7958 9308
0062 1513 2828 4289 6367 8231 9460
0297 1970 2864 4362 6440 8316 9582
0543 2010 2902 4661 6750 8357 9591
0584 2110 3157 4891 6757 8358 9605
0595 2147 3173 5019 6842 8391 9666
0668 2201 3453 5052 6880 8443 9730
0684 2278 3549 5237 7100 8648 9828
0778 2301 3630 5304 7201 8719 9930
0894 2340 3998 5310 7353 8781
1191 2373 4000 5675 7541 9010
1346 2483 4010 5803 7547 9084
1361 2562 4100 5892 7579 9105
1378 2644 4211 5928 7837 9124

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 384438
2nd Prize Rs.7000/- 72183
3rd Prize Rs.3500/-
03732 14453 21132 22287 29450
36562 40053 49236 56965 93367
4th Prize Rs.200/-
1195 1752 2417 2663 3620 3868 3958
5163 6224 7917
5th Prize Rs.100/-
1062 1454 1571 4549 4759 5574 6995
7142 8775 9440
6th Prize Rs.50/-
0039 1649 3241 4255 5256 6968 9087
0117 1788 3411 4258 5325 7118 9100
0229 1902 3418 4297 5417 7130 9224
0645 1951 3468 4311 5602 7268 9354
0663 2083 3560 4437 5867 7423 9483
0768 2240 3652 4496 5900 7469 9627
0769 2264 3680 4518 6104 7489 9755
0835 2270 3681 4530 6317 7728 9964
0863 2362 3773 4532 6438 8023 9965
0981 2374 3888 4624 6522 8134 9970
1121 2407 3924 5059 6567 8247
1224 2752 4004 5144 6718 8464
1270 2840 4016 5223 6768 8893
1483 2852 4123 5229 6886 9004
1527 3085 4166 5236 6912 9047

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 552187
2nd Prize Rs.7000/- 43883
3rd Prize Rs.3500/-
32040 35251 38812 40682 45134
53363 54148 60001 77175 80030
4th Prize Rs.200/-
3289 3398 5888 6545 6645 7304 8279
8895 9400 9541
5th Prize Rs.100/-
3399 3453 3997 5714 5951 6806 8882
9040 9842 9977
6th Prize Rs.50/-
0178 1478 3043 4614 6187 7136 8338
0236 1481 3247 4647 6208 7211 8778
0274 1490 3502 4732 6437 7230 8785
0334 1711 3619 4806 6451 7234 9092
0383 1743 3670 4812 6492 7291 9356
0705 1778 3939 4941 6516 7305 9402
0769 1821 3955 5186 6566 7328 9557
0831 1921 3958 5288 6796 7576 9652
0882 1926 4172 5309 6801 7716 9825
0900 2017 4208 5424 6866 7749 9987
0976 2494 4217 5484 6894 7775
0986 2608 4345 5499 6896 7898
1081 2616 4383 5741 6942 7982
1298 2731 4502 5903 6977 8261
1437 2744 4608 6106 7017 8268

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 192643
2nd Prize Rs.7000/- 68187
3rd Prize Rs.3500/-
13509 13994 24210 35501 57662
68642 79561 81441 81615 92445
4th Prize Rs.200/-
1570 2593 2943 3083 4812 5768 6420
6601 7230 9349
5th Prize Rs.100/-
2169 2538 2753 3026 4733 4988 5277
6175 6196 8880
6th Prize Rs.50/-
0045 1652 3849 4829 6371 7228 9405
0250 1895 3950 4949 6414 7336 9427
0372 1904 3976 4967 6425 7474 9504
0500 2045 4006 5038 6482 7492 9532
0627 2088 4136 5213 6502 7692 9597
0769 2317 4172 5221 6506 7909 9611
0943 2463 4275 5290 6681 8014 9684
0974 2578 4305 5337 6714 8115 9767
1044 2656 4347 5449 6752 8324 9785
1045 2670 4414 5748 6839 8515 9922
1068 2760 4443 5875 6916 8524
1182 3022 4564 6148 7036 8930
1212 3488 4574 6203 7053 8955
1315 3609 4703 6276 7085 9008
1429 3614 4723 6277 7114 9191

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 434421
2nd Prize Rs.7000/- 89577
3rd Prize Rs.3500/-
12606 23998 34957 45870 56906
67844 78628 89114 91241 91918
4th Prize Rs.200/-
0340 3400 4482 4545 5916 5959 6773
7895 9561 9865
5th Prize Rs.100/-
3966 4193 4563 5071 5074 6238 7095
7663 7731 9063
6th Prize Rs.50/-
0039 1351 3447 5517 6624 7549 8659
0098 1512 3518 5518 6737 7880 8967
0350 1608 3563 5546 6767 7915 9184
0361 1689 3604 5684 6822 7920 9313
0558 1956 3625 5716 6920 7933 9366
0598 1989 3682 5748 6925 8013 9443
0639 2001 3684 5796 6982 8043 9451
0795 2244 3860 5833 7108 8123 9480
0806 2269 3997 5911 7177 8191 9632
0886 2428 4004 5932 7190 8276 9994
0918 2449 4154 5934 7335 8322
0960 2485 4398 6296 7349 8403
0964 2651 4671 6321 7368 8615
0971 2841 5079 6599 7428 8626
1190 2981 5234 6611 7537 8656

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ

≫ ఇస్తే తర్వాత అరెస్టు చేయలేదు..కావున బెయిల్ ఇవ్వొద్దు అని సునీత తరపు లాయర్లు వాదించారు. ఈ వాదనలతో చాలా సమయం గడిచిపోయింది. ఇక సీబీఐ తరపు న్యాయవాదులు వాదనలను మరుసటి రోజు వింటామని కోర్టు వాయిదా వేసింది. దీంతో అవినాష్ రెడ్డి శనివారం బెయిల్ ఎపిసోడ్ శనివారం ఉదయానికి వాయిదా పడింది.

హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండగా కర్నూలులో వారం రోజులుగా కొనసాగిన హై డ్రామ హఠాత్తుగా ముగిసిపోయింది. ఏం జరిగింది, ఇంకేం జరుగుతోంది అనే అయోమయంలో స్థానికులు ఉండిపోయారు. శుక్రవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో ఆస్పత్రి వద్ద కొంత హడావిడి నెలకొంది. అవినాష్ తల్లిని తీసుకుని ఆసుపత్రి బయటకు వచ్చారు. అక్కడి వాహనంలో ఆమెను ఎక్కించిన తర్వాత అక్కడ ఉన్న ప్రజలకు, మీడియాకు ఆయన అభివాదం చేశారు, తన తల్లి ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగా ఉందని మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తున్నామని చెప్పారు,కాగా తన తల్లి ఆరోగ్యం బాగుండాలని కర్నూలు ప్రజలు కోరుకున్నారని అందుకు కర్నూలు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.తర్వాత అవినాష్ వాహన శ్రేణిఅక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళిపోయింది. వారంరోజులుగా విశ్వభారతి ఆసుపత్రి ప్రాంత మంతా హడావిడిగా ఉండిఒక్కసారిగా హై డ్రామాకు తెరపడటంతో ఆ ప్రాంతమంతా బోసిపోయినట్లు అయిపోయింది. ఏదిఏమైనా తిరిగి అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా శుక్రవారం కర్నూలుకు వచ్చిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ.పాల్ కర్నూల్ లోనే ఉన్నారు. శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి మరో మారు అవినాష్ ఎపిసోడ్పై మాట్లాడారు.

వివేకానంద రెడ్డి హత్య కేసులో సీఎం జగన్ను ఆయన సతీమణి భారతిని ఇరికించే ప్రయత్నం జరుగుతుందన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కర్నూల్లో బసచేసిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నానికి కర్నూలు విడిచి వెళ్లిపోయారు. కర్నూల్లోని నాయ కులు హమ్మయ్య అంటూ ఊపిరిప్పించుకొని అందరూ రిలాక్స్ మోడ్లోకి వెళ్లిపోయారు. ఏది ఏమైనా అవినాష్ రెడ్డి హైడ్రామాతో కర్నూలు నగరంలో నెలకొన్న ఉద్రిక్తత తొలగిపోయింది.

# కొత్త పార్లమెంటు

≫ ప్రారంబించనున్నారు. ఈ వేడుకలు తెల్లవారుఝామున హవన్ మరియు బహుళ మత ప్రార్థనలతో ప్రారంభిస్తారు. ఉదయం ఏడు గంటలకు కొత్తభవనం వెలుపల హవనం నిర్వహి స్తారని, శైవక్రమానికి చెందిన ప్రధాన అర్చకులు ఉత్సవ రాజదండాన్ని మోడీకి అందచేస్తారని లోక్సభ సెక్రటేరియట్ అధికారులు తెలిపారు. కొత్తపార్లమెంటు భవనంలో స్పీకర్ కుర్చీకి సమీపంలో సెంగాల్ అంటేఈ రాజదండాన్ని ఏర్పాటుచేస్తారు. ఈప్రారంభోత్సవానికి మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ ప్రధాని హెచ్డిదేవెగౌడ, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్నారాయణ్ తదితరులు హాజరవు తున్నారు.

త్రిభుజాకారంలో నాలుగు అంతస్తుల పార్లమెంటు భవనం 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ భవనంలో జ్ఞాన్ద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్ అనే మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి. అనంతరం లోక్సభను ప్రధానిమోడీ లాంఛనంగా ప్రారంభిస్తారు.

## ప్రత్యేక నాణెం

≫ఉంటుంది. మధ్యలో సింహం దిగువభాగంలో సత్యమేవ్జయతే అన్న అక్షరాలు లిఖించి ఉంటాయి. అశోక స్తంభంపై భారత్ అనే పదాలు దేవనాగరి లిపిలో ముద్రించారు. అలాగే ఆంగ్లంలో ఇండియా అన్న పదం కుడివైపున ముద్రించారు. వెనుకభాగంలో ఈ నాణెంపై పార్లమెంటు కాంప్లెక్స్ చిత్రం ఉంటుంది. 2023 సంవత్సరం కూడా ఈ కాంప్లెక్స్ కిందనే ముదించినట్లు ఆర్థికశాఖ వివరించింది. వృత్తాకారంలో ఉండే ఈ కాయిన్ 44 మిల్లీమీటర్ల డయామీటర్ వైశాల్యంతో ఉంటుంది. 35 గ్రాముల బరువు ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి, ఐదు శాతం నికెల్, ఐదుశాతం జింక్ మూలవనరులుగా ఈ నాణేన్ని తయారు చేసారు. 2023లోనే భారత్ 75వ స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సరం జరుపుకుంటోంది.

# కె. వాసు కన్నుమూత

≫కె.ప్రత్యగాత్మ కుమారుడే కె.వాసు. ఆయన బాబాయి హేమాంబరధరరావు దర్శకులే. కృష్ణాజిల్లా ముదునూరుకు చెందిన ఆయన తండ్రి బాటలోనే సినీపరిశ్రమలోకి అడుగుపెట్టి ప్రేక్షకులను అలరించేలా పలు చిత్రాలు తెరకెక్కించారు. కె.వాసు దర్శకత్వంలో వచ్చిన తొలిచిత్రం "ఆడపిల్ల తండ్రి "కృష్ణంరాజు హీరోగా నటించిన ఈసినిమా బాక్సాఫీసువద్ద మంచి విజయాన్ని అందుకుంది. 'ప్రాణం ఖరీదు'తో ఈయనే చిరంజీవిని నటుడిగా పరిచయం చేశారు. 'కోతలరాయుడు' 'సరదా రాముడు' పక్కింటి అమ్మాయి 'కలహాల కాపురం' అల్లుళ్ళొస్తున్నారు "కొత్తదంపతులు' 'ఆడపిల్ల' 'పుట్టినిల్లా మెట్టినిల్లా' చిత్రాలు వాసుకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.2008లోవిడుదలైన 'గజిబిజి' సినిమా తర్వాత వాసు దర్శకత్వానికి దూరమయ్యారు.

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

≫ యించినందుకు ధన్యవాదాలు తెలిపే అవకాశం ఉంది.రాష్ట్రానికి ఇంకా రావాల్సిన నిధులు, తెలంగాణ డిస్కం బకాయిలు,పోలవరానికి సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధులు కేటాయింపు,అత్యవసరంగా రూ.10వేల కోట్ల వరకు నిధుల విడుదల, రామాయపట్టణం పోర్టు,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేత, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పన వంటి అంశాలను అంశాలను వారి వద్ద ప్రస్తావించే అవకాశం ఉంది.అమరావతిలో 50వేల మందికిపైగా ఇళ్ళ పట్టాలు పంపిణీ అంశంతో పాటు,రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపైన ఆయన వారితో మాట్లాడే అవకాశంఉంది.

## రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. టిడిపిపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మహానాడు ఏర్పాట్లు, ప్రభుత్వ అడ్డంకులు, తీర్మానాలు వంటి అంశాలపై చర్చ, మహానాడు ఏర్పాట్లు, రెండురోజుల పాటు జరిగే కార్యక్రమాలపై పొలిట్ బ్యూరో సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వివరించారు. **టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని (2023-25) ఎన్నికకు ఎన్నికల కమిటీ నియమాకం తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సమావేశంలో 6గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కమిటీలో సభ్యులుగా పూసపాటి అశోక్ గజపతి రాజు, నక్కా ఆనంద్బాబు, రావుల చంద్రశేఖర్రెడ్డి, కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండి ఫరూఖ్ నియమించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యి సాయంత్రానికి ముగుస్తుంది. సాయంత్రం 4గంటలకు ఓటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు.



మణిపూర్లో శాంతియుత పరిస్థితుల కోసం ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

## వారం - వర్జ్యం

27-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
అష్టమి పూర్తి; మఖ రా.09-26
వర్జ్యం ఉ.08-08 ల 09-54
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారస్తులకు లాభం. ఉద్యోగస్తులకు పని వత్తిడి ఉంటుంది.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను కలుస్తారు.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. చిరకాల స్వప్నం ఫలించే సూచనలు అధికం.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి పదోన్నతి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:**ఉన్నతాధికారుల వత్తిడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం. సంయమనం కోల్పోకండి.

**కుంభం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. స్త్రీలకు శుభ యోగం.

**మీనం:** వ్యాపారులకు సమస్యలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



షార్‌లో సర్టిఫికెట్లు అందుకున్న యువికా విద్యార్థులు

## ముగిసిన యువికా విద్యార్థుల పర్యటన

### ఇస్రో ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న విద్యార్థులు

### షార్‌లో రాజరాజన్‌చే సర్టిఫికెట్ల ప్రదానం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే అంతరిక్ష పరిజ్ఞానంలో పరిణత చెందేందుకు ఇస్రో చేపట్టిన యువికా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఇది వరుసగా ప్రతి ఏడాది జరుగుతున్న కార్యక్రమం. ఎంపిక చేసిన విద్యార్థులను భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన వివిధ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయడం దీని లక్ష్యం. అంతరిక్ష విజ్ఞానంలో ఆరితేరేందుకు,చిన్నారుల కలలు నెరవేర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది. డెహ్రాడూన్, తిరువనంతపురం,షార్, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్, షిల్లాంగ్, కేంద్రాలలో ఈ నెల 15 నుంచి 26 దాకా యువికా విద్యార్థులు సందడి చేశారు. శ్రీహరికోటలో 56మంది విద్యార్థులు అనుక్షణం అంతరిక్ష శాస్త్రవేత్తల మధ్య మెలిగారు. రాకెట్ విజ్ఞానం, ఉపగ్రహాల తయారీ, పరిశోధనలు, ప్రయోగాల గురించి తెలుసుకున్నారు. బుల్లి రాకెట్లను తయారు చేసి విజయవంతంగా విడిచిపెట్టారు. శ్రీహరికోటలోని పలు విజ్ఞాన కేంద్రాలతో పాటు సమీపంలోని ప్రముఖ కేంద్రాలు, విశ్వవిద్యాలయాల్లోనూ పర్యటించారు.శుక్రవారం శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిగా విద్యార్థులు తమ అనుభవాలను వెల్లడించి భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదుగుతామన్న ధీమా వ్యక్తం చేశారు. ఇదేవిధంగా దేశంలోని వివిధ కేంద్రాల్లోనూ చివరిరోజు సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు వర్చువల్ విధానం ద్వారా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సందేశాన్ని కూడా విన్నారు. ఆరంభం నుంచి భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఇస్రో ఛైర్మన్ ఉత్సాహంగా మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక రాకెట్‌ప్రయోగాల గురించి కూడా ఆయన వివరించారు. ఆయా కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మణికంఠేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## శివాలయం సంప్రోక్షణ

**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సమీపంలోని హర హరతీర్థంలో సుమారు వారం రోజుల క్రితం దుండగులు గుప్తనిధుల కోసం శివలింగాన్ని పెకలించిన విషయం విదితమే. అయితే వారం రోజులుగా ఆలయాధికారులు పట్టించుకోలేదు.అయితే శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు. సంప్రదాయం మేరకు ఇక్కడ పూజలునిర్వహించి లింగాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని మణికంఠేశ్వరాలయానికి తరలించారు. ఇక్కడ సంప్రదాయం మేరకు సంప్రోక్షణ గావించారు. పూజలు జరిపారు. భద్రపరచారు.

**యుద్ధ ప్రాతిపదికపై ఆలయ నిర్మాణం జరగాలి:** హరహర తీర్థంలో శిధిలావస్తకు చేరుకున్న శివాలయాన్ని యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ఛైర్మెన్ శ్రీనివాసులు ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలకు ఆదేశించారు. షార్ట్ టెండర్‌నోటీసుతో పనస కోనలో ఆలయ నిర్మాణం జరగాలని ఆదేశించారు.సంక్రాంతి నాటికి ఇక్కడి ఆలయానికి కుంభాభిషేకం జరిపించాలని కోరారు.ఇక మణికంఠేశ్వరాలయంలో భద్రపరచిన శివలింగానికి నిత్య పూజలు నిర్వహిస్తామని ఛైర్మెన్ ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఒ లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, దేవస్థానం ఉపప్రధానార్చకులు దక్షిణామూర్తి, అనుబంధ ఆలయాల ఇన్‌ఛార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, వేదపండితులు రాజేశ్‌శర్మ, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.

## మండుతున్న నిత్యావసర సరకుల ధరలు



**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు బతుకు భారంగా మారుతుంది.ఈ నేపధ్యంలో 15రోజుల క్రితం మార్కెట్లో ఉన్న ధరలకు నేటి ధరలకు ఎంతో వ్యత్యాసం చోటుచేసుకుంది.ముఖ్యంగా పప్పుల ధరలు దడపుట్టిస్తుండగా రాబోవు రోజుల్లో అన్నం మెతుకుకూడా కరువే ఏమో అనే భయం సామాన్యుల్లో పట్టుకుంది. అయితే ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వశాఖలు పట్టించుకో వటంలేదనే విమర్శలుచోటుచేసుకున్నాయి.మరీఇంతధరల పెరుగుదలా?అనిజనం తల్లడిల్లుతున్నారు.

**ఉడకని పప్పులు:** కుటుంబం నడవాలంటే భోజనం చేయాలంటే ప్రతినిత్యం ఏదో పప్పు కావాలి. అయితే గత 15రోజులుగా క్రమంగా కందిపప్పు, మినపపప్పు,పెసర పప్పుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. 15రోజుల్లో సుమారు 40శాతం ధలు పెరిగాయి.దాంతో కొనుగోలు దారుడు బెంబేలెత్తుతున్నాడు. వివరాలను పరిశీలిస్తే మేలురకం కందిపప్పు ధర 15రోజుల క్రితం కిలో రూ.115 నుంచి 120లుండేది. శుక్రవారం మార్కెట్లో సచిన్ బ్రాండ్ కందిపప్పు కిలో రూ.150 దాటింది. ఇక మినప పప్పు ధర కిలో రూ.100 ఉంటే నేడు రూ.120 దాటింది. పెసరపప్పు ధర కిలో రూ.100నుంచి 125లకు పెరిగింది. ఇలా పప్పుల ధరలు పెరుగుతున్నాయి. ఇక కందిపప్పును రేషన్ షాపుల్లోఇస్తారు.కానీ అది నాసిరకంగా ఉందని వాపోతున్నారు.రేషన్ షాపుల్లో ఇచ్చే కిలో,అర్థకిలో ఎక్కడకు సరిపోతుందని వాపోతున్నారు. అంతేకాక ఇది నాసిరకంగా ఉంటుందని చెబుతున్నారు.

**బియ్యం ధరలకు రెక్కలు:** రోజంతా కష్టపడితే వచ్చే కూలితో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు బియ్యమో, నూకలో కొనుగోలు చేసి గంజి నీళ్ళు తాగే వారు. అయితే గత వారం రోజులుగా మార్కెట్లు బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పచ్చిబియ్యం కిలో రూ.65కు చేరింది. సాధారణ రకాలు రూ.50 నుంచి 60 మధ్య ఉంది.ఇక ఇడ్లీ తయారుచేసే బుడ్డల బియ్యం రూ.26 ఉండగా నేడు 36కు చేరింది. కొందరుకూలీలు నూకలతో గంజికాసుకొని తాగేవారు. నూకల కిలో రూ.26 ఉండగా నేడు 32కు చేరింది. ఇలా బియ్యం ధరలు పెరుగుతుంటే సామాన్యుడు బెంబేలెత్తుతున్నారు.తాము సంపాదిస్తున్న సంపాదన కనీసం పప్పు,బియ్యానికి కూడా సరిపోవటం లేదని వాపోతున్నారు. మరి ధరలను నియంత్రించాల్సిన వ్యవస్థలు మౌనం వహించటం సామాన్యునికి కల వరపెడుతుంది. సామాన్యుని బతుకుభారంగా మారింది.

### టిటిడితో ఎంవిఎస్ ప్రసాద్ అనుబంధం

## ఆయన సేవలను కొనియాడిన ఉద్యోగులు




ఎంవిఎస్ ప్రసాద్(ఫైల్)

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వపు ఇఒ ఎంవిఎస్ ప్రసాద్ ఇఒగా చేసినసేవలను ఉద్యోగులు గుర్తుచేసు కుంటున్నారు. ఎంవిఎస్ ప్రసాద్ ఆలయంలో భక్తు లకు చేపట్టిన సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి తదితర వాటిని చర్చించుకున్నారు. మాజీ ఇఒ ఎంవిఎస్‌ప్రసాద్ అకాలమృతి చెందడంతో శుక్రవారం టిటిడి వర్గాలు, ఉద్యోగసంఘాల నాయకులు, కార్మిక సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం మాజీ ఇఒ ప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

# ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహంతో ఎంతో మేలు

### 29న సహచర ఉపగ్రహాలతో చేరనున్న నావిక్

### శ్రీహరికోటలో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్



జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య భద్రంగా ఎన్‌విఎస్ 01 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ఎన్‌విఎస్ 01 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ద్వారా 2232 కిలోల బరువు ఉన్న ఈ నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహ సేవలను 12 సంవత్సరాల పాటు పొందాలని లక్ష్యంగా అత్యంత శక్తివంతంగా దీన్ని రూపొందించారు. నావిక్ సిరీస్‌లో ఐఆర్‌ఎన్‌ఎస్‌ఎస్ 1జి అనే ఉపగ్రహం సేవలు నిలిచిపోవడంతో దానికి బదులుగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఉపగ్రహంలో పొందుపరిచారు. నావిక్ అంటే మన మొత్తం భారతదేశంతో పాటు మరియు దేశ సరిహద్దుకు ఆవలివైపు 1500 కిలోమీటర్ల దాకా కవరేజి ఉండే విధంగా రూపొందించబడిన ఉపగ్రహాల శ్రేణి. అంటే ఇది మన రక్షణ రంగానికి కూడా ఎంతో ఉపయోగపడనుంది.

ఈ ఒక్క ఉపగ్రహాన్ని ఒక అతిపెద్ద రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగిస్తోంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్‌వెహికల్ ద్వారా కేవలం మన స్వదేశీ నావిక్ ఉపగ్రహం కోసమే ప్రయోగిస్తున్నారంటే దీని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫార్ ఆర్బిట్‌లో ఉపగ్రహం ప్రవేశించిన అనంతరం దీన్ని శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి సరైన కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఈ ఉపగ్రహ సేవలు భూకేంద్రాల్లోని శాస్త్రవే త్తల కు అందుతాయి. నావిక్ సిరీస్ సేవలను మరింత విస్తృతం చేయడానికి ఈ ఉపగ్రహంలో అదనంగా ఎల్1 బ్యాండ్ సిగ్నల్‌లను అమర్చారు. అత్యా ధునిక స్వదేశీ వ్యవస్థను కూడా ఇందులో పొందుపరిచారు. ఇదిలావుంటే జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి సంబంధించి తనిఖీలు, లాంచ్ రిహా ర్సల్స్ నిర్వహిస్తున్నారు.షార్‌లో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం ఈ రాకెట్ షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి నింగికి ఎగరనుంది.

# హత్యకేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్టు, రిమాండ్

### వాడిన ఆయుధాలు, వాహనాలు స్వాధీనం

**శ్రీకాళహస్తి, మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వరదయ్యపాళెంలో గత ఏడాది జూలై 26వ తేదీన జరిగిన విశ్రాంత అసిస్టెంట్‌లైన్‌మెన్ హత్యకేసుకు సంబంధించి బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ వి.భీమారావు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హత్యకు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ కృష్ణాజిల్లా గుడివాడ గ్రామానికి చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో అసిస్టెంట్‌లైన్‌మెన్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం వరదయ్యపాళెంకు చేరుకున్నారు. విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా పదవీవిరమణ చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు(63) మిస్సింగ్‌పై ఆయన సోదరుడు బోలపాటి.ఆజంనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యన్.విక్రమ్‌ను దర్యాప్తుకి ఆదేశించడంతో ఈకేసులో తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తుని వివిధ కోణాల్లో పరిశీలించి ఈకేసులో అనుమానితులు మరియు అతని అనుచరులపై ప్రత్యేక నిఘా ఉంచగా ఈనెల 24వతేదీన శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డులోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ క్రాస్‌లో ఉన్న నలుగురుని అదుపులోకి తీసుకుని విచారించారు. అదుపులోకి తీసుకున్న వారు చెప్పిన వివరాల మేరకు తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యుల బృందం, అటవీశాఖ సిబ్బంది మరియు నలుగురు ముద్దాయిల సమక్షంలో ఈకేసులో ప్రధాన ముద్దాయి విజయయకుమార్ అలియాస్ విక్కీ మరియు అతని అనుచరులు మృతుడు వెంకటేశ్వర్లు(61)ను గుప్త నిధులు ఉన్నాయని చెప్పి నమ్మించి తొట్టంబేడు మండలం బోనుపల్లి రెవెన్యూ పరిధిలోని రిజర్వు ఫారెస్టుకు రాత్రి 11గంటలకు తీసుకువచ్చి గుప్త నిధులకోసం అక్కడికి వెళ్ళి అందరు ఉన్న సమయంలో వెంకటేశ్వర్లును చంపి ఆతని శరీరభాగాలు వేరు వేరుగా పూడ్చిపెట్టారు. తిరిగి పలుమార్లు వెంకటేశ్వర్లు శరీరభాగాలను పూడ్చిపెట్టిన ప్రదేశాలకు చేరుకుని వాటిని బయటకుతీసి ఆధారాలను చెరిపివేసిన ప్రదేశంలో అధికారులు బృందం మృతదేహం మరియు ఇతర భాగాలు పూడ్చిన ప్రదేశాన్ని వెలికి తీయగా అక్కడ దానికి తారుమారు చేసి, సాక్ష్యాన్ని అక్కడ లేకుండా చేసి తెలుగుగంగ కాలువలో పడేసినట్లు వివరించారు. ఈమేరకు మండల తహశీల్దార్ అక్కడ దొరికిన వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో ఈనెల 25న ఉదయం రాబడిన సమాచారం మేరకు వరదయ్యపాళెం బజారువీధికి చెందిన పసుపులేటి విజయకుమార్ అలియాస్ విక్కీ(35), వరదయ్యపాళెం అంబూరు యానాది సెంటర్‌కు చెందిన తుపాకుల చిన్నపుట్టయ్య(35)అలియాస్ పుట్టయ్య, వరదయ్యపాళెం మండలం చావలి లింగమనాయుడుపల్లి గ్రామంకు చెందిన పోలూరు మహేష్ అలియాస్ పాండా(35)లతో పాటు వరదయ్యపాళెం మండలం చెంగాలమ్మ గుడి సమీపంలోని బిసి కాలనీకి చెందిన కాసుల లోకేష్(21)లను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఈనెల 25వతేదీన కొత్తకండ్రిగ గ్రామం ఉన్న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం రామకృష్ణనగర్, ప్రస్తుతం వరదయ్యపాళెంలో నివాసం ఉంటున్న పసుపులేటి దుర్గాప్రసాద్ అలియాస్ ఠాగూర్(21), వరదయ్యపాళెం మండలం చావాలి లింగమనాయుడుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల చెల్లయ్య అలియాస్ ప్రకాష్(23)లను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినటున్ల వివరించారు. ఈకేసులో ముద్దాయిలను రిమాండ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారించి మిగిలిన ఇద్దరి పాత్ర ఏమేరకు ఉందోవిచారణ చేపడుతామని డిఎస్పీ వివరించారు. ఈకేసును చేధించడంలో ప్రధానంగా ఉన్న బుచ్చినాయుడుకండ్రి సిఐ విక్రమ్, సత్యవేడు సిఐ శివ కుమార్,ఎస్ఐ నాగార్జున, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, బిఎన్‌కండ్రిగ ఎస్ఐ మంజునాధరెడ్డి, మరియు సిబ్బందిని అభినందించారు.



హత్యకేసులో నిందితుల అరెస్టును మీడియాకు చూపుతున్న డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు

# 'ఉపాధి హామీ'లో నిత్య కూలీగా అమరాపురం ఎంపిపి

### జగన్ ఆశీస్సులతో నాకు ఎంపిపి పదవి



ఉపాధి హామీ పనులు చేస్తున్న ఎంపిపి కింకెర ఈరన్న
( లుంగీ కట్టుకొని చేతిలో గుణపం పట్టుకున్న వ్యక్తి)

**అమరాపురం,మే 26,ప్రభాతవార్త:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గం అమరాపురం మండల ప్రథమ పౌరుడు ఎంపీపీ జాతీయ ఉపాధి హామి పథకంలో నిత్యం కూలిగా పనులు చేస్తు అనంతరం యేతావిధిగా మండల పరిషత్ కార్యలయంనకు విచ్చేసి అధికారులతో కలసి ప్రభుత్వ కార్యకలాపలలో పాల్గొని,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిదులతో కలసి ప్రజల సమస్యల సరిష్కారానికి చొరవ తీసుకోంటున్నారు.ప్రస్తుతం వార్డు మెంబర్, సర్పంచ్‌స్థాయిలో ఉంటేనే దర్జాగా తెల్ల చొక్క,ప్యాంట్ వేసుకొని మోటర్ బైక్, కార్లలో తిరిగే ఈ కాలంలో ఏంపీపీగా ఉండి ఉపాధి హామి పనులలో పాల్గొనడం పట్ల అమరాపురం ఏంపీపీ కింకెర ఈరన్న శైలి విభిన్నంగా ఉంది. ఉపాధి హామీ పనుల్లో ఏంపీపీ కూలిగా వెల్తున్నారన్న సమాచారం తెలుకొన్న ప్రభాత వార్త కింకెర గ్రామంలో ఉపాధి హామి పనులు జరుగుతున్న పోలంను సందర్శించగా ఉపాధి హామీ కూలిగా పనులు చేస్తున్న ఏంపీపీ ద్వారా పలు వివరాలను సేకరించింది.ఏంపీపీ ఈరన్న మాట్లాడుతూ మాది చాలా నిరుపేద కుటంబం,కుటుంబ పోషన సాగేందుకు వైస్ రాజశే కర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన ఉపాధి హామి పథకం ద్వారా అమ్మ,నాన్న పనులు చేసి ముగ్గరు కుమారులను చదివించారని ఇది మా కుటుంబానికి ఓ వరంగా మారిందన్నారు.నేను ఎంఏ బిఈడి, రెండో తమ్ముడు బికాం, బిఈడి,మూడో తమ్ముడు బిఎస్సీ,బిఈడి చదువు పూర్తి చేయ దానికి వైస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ఫీజ్ రియంబర్సిమెంట్ ఏంతో ఉపయోగ పడిందన్నారు.2009 నుంచి సేలవుల సమయంలో ఉపాధి పనులకు పోతు చదువు పూర్తి చేసుకోన్న తర్వత కుటుంబ పోషన కష్టతరంగా మారిన తరుణంలో 2016 నుంచి 2020 వరకు పూర్తిగా ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగించానన్నారు.ఉన్నత విద్యా చదివి వైయస్సార్ అభిమానిగా ఉన్న తనకు జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత స్థానికంగా ఎంపిటీసీ ఎన్నికల్లో పోటి చేయడానికి అవకాశం వచ్చిందని మా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సహకారం,స్థానిక నాయకులు,ప్రజలు సహకారంలో ఎంపిటీసీగా 612 ఓట్ల మోజార్టీతో గెలుపొందాను.ఈలాంటి సమయంలో ముఖ్యమంత్రి జగన్ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం ఏంపీపీగా సేవ చేయడానికి నిరు పేద కూలి అయిన నాకు అవకాశం కల్పించిన జగన్‌కు రుణపడి ఉంటాన న్నారు. ప్రస్తుతం కూడా ఉపాధిహాహీ పనులలో కూలీగా పాల్గొంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు.

# 122 మంది ఆర్టీసీ డ్రైవర్లకు పదోన్నతులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి-చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ డిపోలలో పనిచేస్తున్న 122 మంది గ్రేడ్-2 డ్రైవర్లకు గ్రేడ్-1 డ్రైవర్లుగా,అలాగే 82 మంది గ్రేడ్-2 కండక్టర్లకు గ్రేడ్-1 కండక్టర్లుగా పదోన్నతి కల్పించడం జరిగిందని ఏపిఎస్‌ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే 2016 జనవరి 1 నుండి 2019 డిసెంబర్ 31 మధ్య కాలంలో ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ 29న వారికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి,అనంతరం మే 15న ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్(పిఇటి) నిర్వహించాము.ఇందులో అర్హత సాధించిన 14 మంది అభ్యర్థులకు ట్రేడ్ విన్నర్ పథకం(టిడబ్ల్యూఎస్) కింద ఆర్టీసీలో కానిస్టేబుల్/శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపిక చేశాము.వీరికి మెడికల్ టెస్ట్,శిక్షణ అనంతరం ఉద్యోగాలలో నియమించడం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి వెల్లడించారు.

# నాణ్యతలో రాజీలేకుండా సంస్థ అభివృద్ధికి కృషి

### లక్ష్యసాధనకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలతోబాటు దేశంలోని అనుబంధ ఆలయాల్లో జరిగే దైనందిన పూజాకార్యక్రమాలు ప్రసారం చేయడంలో నాణ్యతలో రాజీలేకుండా ఎస్వీబిసి పనితీరు సంస్థ అభివృద్ధికి దోహదపడుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సంస్థ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. గత మూడేళ్లలో ఎస్వీబిసి ఈ ఘనత సాధించిందని అన్నారు. ఎస్వీబిసి కార్యాలయంలో శుక్రవారం ఎస్వీబిసిలో పనిచేస్తున్న ఉద్యోగులతో ముఖాముఖి జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌తో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు,సలహాలపై వివరించారు. ప్రస్తుత సిఇఒ షణ్ముఖకుమార్ సమర్థవంతంగా సమన్వయం చేసుకుని ఎస్వీబిసి పరిపాలన, ఆర్థిక అంశాల్లోని లోపాలను అధిగమించారన్నారు. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను అర్థంతోబాటు ఉదహరిస్తూ ప్రతి ఉద్యోగి సంస్థను సొంతంగా భావించి,దానిప్రతిష్టకోసం కృషి చేయాలని కోరారు. శ్రీసుందరకాండ,భగవద్గీత ,యోగదర్శనంమొదలైన కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, ప్రేక్షకుల నుంచి ఎస్వీబిసికి విశేష ఆదరణ, పేరు ప్రఖ్యాతులు లభించాయన్నారు. గత మూడుసంవత్సరాల నుండి ఎస్వీబిసి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆధ్యాత్మిక ఛానెల్‌లలో అగ్రస్థానంలో ఉందని, ప్రసారమయ్యే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. 50శాతం దాదాపు అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఈ ఘనతను సాధించామని, అదే సమయంలో కార్యక్రమాల నాణ్యతలో ఎక్కడా రాజీపడలేదని, ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టి కృషితో ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. త్వరలో ఎస్వీబిసిలో భక్తుల కోసం ఏ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు రూపొందించాలని, కార్యక్రమాల నాణ్యతపై ఉద్యోగులు, సిబ్బంది అభిప్రాయాలు,సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్వీబిసి పరిపాలన, న్యూస్, ప్రొడక్షన్, సాంకేతిక, ఆర్థిక,ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



# గోవిందరాజుని బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం

### నేటి నుంచి వాహనసేవలు

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం మిథునలగ్నంలో వైభవంగా ధ్వజారోహణం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడచిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. అనంతరం స్వామివారి ఆస్థానం నిర్వహించారు. అంతకుముందు ఉదయం గోవిందరాజస్వామి,ధ్వజపటం,చక్రత్తాళ్వార్, పరివారదేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాఢవీధుల్లో విహరించారు. ఊరేగింపుద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విశ్వక్సేనారాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ట, రక్షాబంధనం చేపట్టారు. మిథునలగ్నంలో శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. 18గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం ధ్వజారోమణం ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఎపి శ్రీనివాసదీక్షితులు, ఆగమ సలహాదారుడు సీతారామాచార్యులు,ఆలయ ప్రధానఅర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్‌రావు,నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షల విరాళం



**తిరుమల, మే 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు వస్తున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా,శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్న ప్రసాదం ట్రస్టుకు దాతలు విరాళాలిస్తూనే ఉన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసులురెడ్డి 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అంద జేశారు. భక్తులకు మరింతగా అన్నప్ర సాదాలు అందించేందుకు వినియోగించాలని కోరారు.

### జోరందుకున్న శ్రీనివాససేతు మూడోదశ పనులు

# జూన్ 15కి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు సిద్ధం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి స్మార్ట్‌సిటీలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు వారధిని జూన్ 15వతేదీకి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి నిర్ణయించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతి రోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు తిరుపతిలో నిర్మాణంలో ఉన్న 'శ్రీనివాససేతు' ఫ్లయిఓవర్ పనులు మరింత చకచకా సాగడానికి టిటిడిచొరవతీసుకుంది.దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌లో టిటిడి వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేయాలి.టిటిడి ఇప్పటికే 287కోట్లు కేటాయించడంతో మిగిలిన వందకోట్ల రూపాయలు పైగా నిధులు త్వరలోనే విడుదల చేయనున్నారు. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసి బస్టాండ్ శ్రీనివాసం వద్దనుంచి కపిలతీర్థం సమీపంవరకు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా 2021లో అందుబాటులోకితీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిచేప్రారంభించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మూడవదశ పనులు రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలోమేనెలాఖరుకు పూర్తిచేయాలని లక్ష్యంగా తీసుకున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపుగానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు చేరుకోవాలన్నా రామానుజ కూడలి కీలకంగా మారనుంది.

## వారాంతం లక్షకుపైగా భక్తులతో కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 40గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులు..ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శుక్రవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 36గంటలు సమయంపడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్నిఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారిసేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 54వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా వేసవి సెలవుల రద్దీతో తిరుమల ఆలయంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శుక్రవారం ఉదయం వెంకన్నకు నిర్వహించే అభిషేకంసేవ సమయం 6.30గంటలకు పూర్తిచేసేలా చూశారు. సుప్రభాత సేవనుంచి అభిషేకం వరకు ప్రతినిమిషం పర్య వేక్షించారు. స్వామివారికి అలంకరణపూర్తిచేసి ఉదయం 8.30గంటలకే సామాన్య భక్తులకు దర్శనం ప్రారంభించేలా చూశారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.09/VMC/CDB/2023-24, Dt: 26-05-2023

GGMP, Roads, Drains, Steps, Water Supply, RCC, Paintings, Repairs, HDPE Pipe Line, Community Halls, Wall, Culverts, Slabs, Appointment of Transaction Advisor for Development of Gandhi Hill 2nd Call, (Offline Tender) (98 works)-Est. Amount: 2256.71 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen **@www.tender.apeprocurement.gov.in**
Offline Tender can be seen @ **https://vmc.ap.gov.in/searchTenders & http://www.ourvmc.org/engg/gentenders.asp**

Sd/- For COMMISSIONER

వార్త


ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.

-అవిలా సెయింట్ థెరిస్సా

# ధరణి తిప్పలు తప్పేనా?

భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయట పడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. అన్నింటి కంటే ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపట్ల అంతగా అవగాహన లేని సిబ్బంది వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు పరిష్కరిస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టిన దరఖాస్తుల విషయంలో కేవలం తిరస్కరించినట్లు సందేశాలు వస్తున్నాయే తప్ప ఎందుకు తిరస్కరిస్తున్నారు?దాన్ని సవరించేందుకు ఏంచేయాలి? తదితర వివరాలు చెప్పేవారు లేకుండాపోయారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల వలయంగా మారి కొందరు దళారులకు కల్పతరువుగా ఏర్పడింది. ముఖ్యంగా తెల్లకాగితాలపై ఒప్పందాలతో భూములు కొనుగోలు చేసినవారు వాటిపై శాశ్వత హక్కుల కోసం ఎదురుచూస్తున్నారు. ధరణిలో అవి నమోదు కాకపోవడంతో ఏం చేయాలో? ఎలా చేయాలో అర్థంకాక సతమతమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తప్ప అన్ని జిల్లాల్లో సాదాబైనామా ఒప్పందాలతో కొనుగోలు చేసిన భూములు ఎన్నో ఉన్నాయి. అలా కొనుగోలు చేసినవారు సాగులో ఉన్నా, పాసు పుస్తకాలు యాజమాన్య హక్కులు లేవు. దీంతో రైతు బంధు, వడ్డీమాఫీ వంటి పథకాలతోపాటు బ్యాంకు రుణాలు కూడా లభించడం లేదు. సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించినా ఇప్పటికీ పూర్తికా లేదనే చెప్పొచ్చు. 2014కు ముందు తెల్లకాగితాలపై రాసుకొని భూములు కొనుగోలు చేసిన వారు రాష్ట్రంలో భారీ ఎత్తునే ఉన్నారు. అయితే ధరణిపోర్టల్ వచ్చిన తర్వాత తమ పేరు సాగులో కానీ, ప్రభుత్వ రికార్డుల్లో కానీ లేకపోవడం, పాత యజమానుల పేర్లే కొనసాగడంతో అయోమయంలోపడ్డారు. అంతేకాదు ప్రభుత్వం నుంచి వస్తున్న రైతుబంధుతోసహా అనేక పథకాలు పాత యజమానులకే అందుతున్నాయి. దీనికితోడు అనధికారికంగా ఈ భూముల అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు సమాచారం. తెలంగాణ ఆవిర్భావానికి ముందు 2014 జూన్ 2కు ముందు సాదాబైనామాలతో జరిగిన భూ కొనుగోళ్ల క్రమబద్ధీకరణకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. మొదటిదశలో 2016లో 11లక్షల 19వేల దరఖాస్తులు చేసుకోగా ఆరులక్షల పద్దెనిమిదివేల మందికి క్రమబద్ధీకరించి పట్టాలు మంజూరు చేశారు. రెండోదశలో 2020అక్టోబరు చివరి వరకు వచ్చిన రెండు లక్షల ఇరవైనాలుగువేల దరఖాస్తులు రాగా మళ్లీ నవంబరు వరకు పొడిగించడంతో మరో ఆరులక్షల అరవైఆరు వేల దరఖాస్తులు వచ్చాయి. గత యేడాది భూసమస్యలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినా ఈ సమస్యల పరిష్కారంఇంకా ఒక కొలిక్కిరాలేదని చెప్పొచ్చు. సంస్కరణలను, చట్టాలను ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. అందులోని కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అవి ఎవరు పరిష్కరించాలి?తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదనే చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయ స్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తచట్టం (ధరణి పోర్టల్) రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో అనేక ఇబ్బందులు ఎదరవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో అధికారులు చేసిన, చేస్తున్న చిన్నచిన్న పొర పాట్లకు భూయజమానులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేసుకోవడమే కాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. గతంలో వందల రూపాయిల్లో అయిపోయే పని ఇప్పుడు వేలు, లక్షల్లోకి చేరుకుంది. ఈ విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను సేకరించి సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేయాలి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించాలి. గతంలో భూముల విషయాల్లో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికీ అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

మానవ చరిత్రను నిర్ణయించేది మానవ హృదయాల్లో వచ్చే మార్పులే కాని, ఆకాశంలోని గ్రహాల చలనాలు కాదు.

సర్ ఆర్థర్ కీత్

## ప్రజావాక్కు



### పోలీసు సిబ్బంది నియామకాలేవి?

రాష్ట్ర పోలీసుశాఖలో దాదాపు25వేల ఉద్యోగాలుఖాళీ ఉండగా 6511 మంది కానిస్టేబుళ్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి మాసంలో తుది ఫలితాలను వెల్లడించారు. అయితే ఇంతవరకు నియామకాలుచేపట్టలేదు. మరో వైపు అవినీతి, నిబంధనల ఉల్లంఘన వంటి పలు కారణాలతో పలువురు సిబ్బంది విధులకు దూరం అవుతున్నారు. శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రతి అంశంలోనూ ప్రచార ఆర్భాటం తప్పితే ఆచరణలో పూర్తిగా డొల్లతనమే. క్విడ్ ప్రోకో లేకుండా అడుగు ముందుకు పడటం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేదవారికందరికీ పంచుతారట. మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా! ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడు రాజధానులు అంటున్నవారు విశాఖలో, ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? మరి కర్నూలు పేదలు అమరావతి ఇచ్చి ఉంటారా? ఇదెక్కడి చోద్యం? నవ్విపోదురు గాక నాకేటిసిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆన్‌లైన్ మోసాలకు కళ్లెం వేయాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. ఈ మధ్యనే హైదరాబాద్‌కిచెందిన ఒకవ్యాపారి క్రిప్టోకరెన్సీ ముసుగులో రెండు కోట్లరూపాయలు పోగొట్టుకున్నాడు. మోసాలకువాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటివద్ద నుండే పనిచేసుకుంటూ జీతం తీసుకోండంటూ, ఉచితంగా మొబైల్ రీఛార్జ్ పొందండని, తక్కువ ధరకే మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయ్యండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మన అకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. ఇటువంటి మోసాలు జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్‌కి తెలియచేయాలని, లింకులు తెరవ రాదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి వార్తాపత్రికలు, టి.వి ఛానళ్ల ద్వారా, అవగాహన కల్పించాలి.

-డి.జె మోహన్ రావు, శ్రీకాకుళంజిల్లా

### ఖాళీల భర్తీ మాటేమిటి?

పేదల తలరాతలు మార్చేది విద్యే అని ముఖ్యమంత్రి గారు చెప్పింది నిజమే. అయితే ఆచరణలో గత నాలుగు సంవత్సరాలలో ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధన లేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ఆపైన వారికి అనేక ఇతర బాధ్యతలు అప్పచెప్పి వేధింపులకు గురిచేస్తున్నారు. అనేకపాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచి నీటి సౌకర్యంలేని పరిస్థితి. పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు. అదీ పేదల తలరాత. ఇక ముఖ్యమంత్రి మాటలకు విలువ, విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కుక్కల బెడద

ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లోని కాశీనగరంలో కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చి నగర ప్రజలను మాత్రమే కాక యాత్రికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. నిత్యం కాశీనగరానికి లక్షలాది మంది గంగాస్నానం, కాశీ విశ్వేశ్వరుడు, విశాలాక్షి, మిగతా ఆలయాలు, గాట్లను సందర్శించి వెళుతూఉంటారు. ఘాట్ల దగ్గర గుంపులు, గుంపులుగా కుక్కలు తిరుగుతూ భక్తులమీద దాడులుచేస్తున్నాయి. ఘట్టాల దగ్గర విడిచిన దుస్తులను లాక్కుపోతున్నాయి. వింత అరుపులతో కుక్కలు వాటికి అవే కరుచుకుంటూ రోడ్ల మీద పరుగెత్తి యాత్రికులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాశీలోని మున్సిపల్ అధికారులు కుక్కలని ఘాట్‌లలోకి రాకుండా నియంత్రించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రుణాలు మంజూరు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా నిరుద్యోగ వికలాంగుల నుండి స్వయం ఉపాధి నిమిత్తంరుణాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. ఉన్నత విద్యలను అభ్యసించినవారు, వయోపరిమితి దాటిపోతున్న నిరుద్యోగ వికలాంగులకు, అంధులకు రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. నిరుద్యోగ వికలాంగులు ఏ పనిచేయలేరు. కుటుంబ పోషణ నిమిత్తం, భార్యపిల్లలను పెంచి పోషించడం కోసం రుణాలు మంజూరు చేయాలి. వికలాంగులను అన్ని విధాల సహాయపడే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'నకిలీ'లతో ప్రజారోగ్యానికి తూట్లు!

**దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతానంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు.**

**దామెర్ల సాయిబాబ**

జనారోగ్యమే జాతిమహాభాగ్యం అంటూ ఆ ఆశయం కోసం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు యాభైకోట్ల మంది అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కోట్లాది మంది కనీస వైద్యసదుపాయాలకు నోచుకోక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక దేశంలో దిగువ మధ్య తరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా వైద్యానికే వెచ్చిస్తున్నారు. అన్నింటికంటే మించి మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్నిపతనం అంచునకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ముప్పైవేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపుస్థాయిలో అనధికారికంగా నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం దాదాపు ఇరవై వేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత తగ్గుతున్నందువల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. వీటి నివారణకు పాలకులు తీసుకొంటున్న చర్యలు అంతగా ఫలితాలివ్వడం లేదు. గతంలో ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపుకు వాడే మందులో కల్తీ జరిగి ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. ఆనాడు దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కలవరపడిన ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని లెంటిన్ ఎత్తిచూపుతూ సమగ్ర నివేదిక అందించారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను, సిఫారులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలను అటుంచి జబ్బుతగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణామా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుంగిపోతున్నాడు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్నటి కరోనా విజృంభణలో మన వైద్యఆరోగ్య రంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి అటుంచి మనిషి జీవించడానికి ప్రాణధారమైన ప్రాణవాయువులను అందించలేకపోవడం ఎంతటి దుర్భర పరిస్థితుల్లో భారతదేశవైద్యరంగం ఉందో స్పష్టమైంది. కరోనా కోరల్లో చిక్కుకున్న అనేక మంది అభాగ్యులు ప్రాణవాయువు అందక అసువులు కోల్పోయారు. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి లక్షలాది మందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. వెంటిలేటర్ల కొరత, సిబ్బంది కొరత, మందుల కొరత, మాస్క్ లాంటివి కూడా సకాలంలో సరఫరా చేయలేకపోయారంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? ఇప్పటికీ పరిస్థితుల్లో మార్పులు వచ్చినట్లు కన్పించడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు వర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు కూడా రాయలేని వారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యంగా వర్షాకాలం ఆరంభంలో వచ్చే కొత్తనీరుతో ముంచుకువస్తున్న రోగాలతో గిరిపుత్రులు విలవిల్లాడిపోతున్నారు. శతాబ్దాల నాటి పసర్లు, వేర్లు లాంటి నాటువైద్యంతో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ నకిలీ, నాసిరకం మందుల విజృంభణ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారత్‌లో విక్రయిస్తున్న ఔషధాల్లో దాదాపు తక్కువలో తక్కువ పదిశాతం వరకు నకిలీవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏనాడో హెచ్చరించింది. 2021లో దేశవ్యాప్తంగా మార్కెట్లోకి వచ్చినవాటిల్లో మూడుశాతంపైగా ఔషధాలు నాసిరకమని, 0.29 శాతంకు పైగా పూర్తిగా నకిలీవని ఇటీవల కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నివేదిక బయటపెట్టింది. నకిలీ మందులను గుర్తించడం పెద్ద సవాలుగా మారుతున్నది. నకిలీ, నాసిరకం మందులు కనిపెట్టేందుకు అవసరమైన పరీక్షాకేంద్రాలు లేవు. మందుల పరీక్షకు తీవ్రజాప్యం జరుగుతున్నది. గత నాలుగేళ్లలో ఒక కర్ణాటక రాష్ట్రంలోనే జన్‌ఔషధ్ కేంద్రాల్లో విక్రయిస్తున్న 632 ఔషధాలను నాణ్యత లేనివిగా గుర్తించి వెనక్కి పంపారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో నిత్యం నకిలీ ఔషధాలు బయటపడుతూనే ఉన్నాయి. మొన్నటి కరోనా సమయంలో కూడా బ్లాక్ ఫంగస్ మందులకు నకిలీవి సృష్టించి కొందరు సొమ్ము చేసుకున్నారు. ఈ నకిలీ, నాసిరకం మందులు దేశప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నాయి. ఎగుమతి అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో ఆయా దేశాలు వెనక్కి పంపుతున్నాయి. మొన్న తమిళనాడుకు చెందిన ఒక ఫార్మా కంపెనీ ఎగుమతి చేసిన కంటిచుక్కల మందును అమెరికా తన మార్కెట్ నుంచి ఉపసంహరించింది. ఆ మందులు కళ్లలో వేసుకున్న వారిలో ఒకరు మరణించగా యాభైనాలుగు మందికిపైగా కంటి సమస్యలకు గురయ్యారు. కొందరికి కంటిచూపు కూడా పోయింది. అంతకుముందు ఉజ్బెకిస్థాన్, గాంబియా దేశాల్లో భారతీయ కంపెనీలు విక్రయించిన దగ్గు మందులు పలువురు చిన్నారులను బలితీసుకున్నాయి. చనిపోయిన వారిలో గాంబియా ఆరోగ్యశాఖ మంత్రి సమీప బంధువు ఉండడంతో పెద్దఎత్తున చర్చకు దారితీసి చర్యలకు ఉపక్రమించారు. హర్యానాకు చెందిన ఒక ఫార్మాసూటికల్ సంస్థ గాంబియాకు దగ్గుమందు ఎగుమతి చేయగా, ఢిల్లీ సమీపంలో నోయిడాకు చెందిన మరొక కంపెనీ ఉజ్బెకిస్థాన్‌కు సరఫరా చేసింది. వీటిలో డైఇథిలిన్‌గ్లైకాల్, ఇథిలిన్‌గ్లైకాల్‌తో కలుషితమైనట్లు ఆ రెండుదేశాలు వెల్లడించాయి. ఈ కేసులకు సంబంధించి ఆ కంపెనీకి చెందిన ఉద్యోగులను అరెస్టు చేశారు. ఉత్పత్తులు నిలిపివేయాలని కూడా ఆదేశించారు. అదే కంపెనీ కొన్నేళ్ల కిందట వియత్నాంకు సరఫరా చేసిన మందుల్లో కల్తీ ఉన్నట్లు బయటపడింది. ఆ కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. ప్రపంచ దేశాలకు అరవైశాతం టీకాలను, ఇరవైశాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తున్నది. అత్యధికంగా ఉత్తర అమెరికా ఖండానికి మనదేశం నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఆఫ్రికా దేశాలకు కావాల్సిన జనరిక్ మందుల్లో సగంపైగా మనమే సరఫరా చేస్తున్నాం. అంత ప్రధానమైన ఆఫ్రికా మార్కెట్లో భారతీయ ఔషధాల నాణ్యత ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగించే అంశం. భారతీయ మందులను అనేక దేశాలు పదేపదే మార్కెట్ నుంచి ఉపసంహరిస్తున్నాయి. వివిధ వ్యాధులను నియంత్రించేందుకు వాడే ఆయింట్‌మెంట్‌ను అమెరికా ఇటీవల ఉపసంహరించింది. భారతీయ కంపెనీలు మధుమేహ నియంత్రణకు ఉపయోగించే మాత్రలలో నకిలీవి ఉన్నట్లు గతంలో గుర్తించారు. ఆ కంపెనీ కూడా అంగీకరించాల్సి వచ్చింది. అందుకోసం నష్టపరిహారం కూడా చెల్లించింది. మొన్న కొవిడ్ ఉధృతంగా ఉన్న తరుణంలో కొన్ని సంస్థలు ఇండియా నుంచి నకిలీ రెమ్‌డెసివిర్ ఔషధాలను ఎగుమతి చేశాయి. ఇలా నకిలీ నాసిరకం మందులను అటు విదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో వెనుకబడుతున్నామని చెప్పొచ్చు. ఇందుకు కారణాలు ఎన్నోఉన్నా పటిష్టమైన చట్టం లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. కల్తీ ఔషధాల తయారీతో రోగుల మరణానికి కారణమయ్యేవారికి మరణశిక్ష విధించాలని 2003లో మషేల్కర్ కమిటీ చేసిన సిఫార్సులను నేటికీ పట్టించుకోలేదు. 2016 ఔషధాల చట్టానికి చేసిన సవరణ ప్రకారం దోషులకు మూడేళ్ల నుంచి ఐదేళ్ల శిక్ష కానీ, పదివేల జరిమానా కానీ విధిస్తే సరిపోతుంది. ఈ జరిమానా చెల్లించి బయటపడుతున్నవారు ఎందరో ఉన్నారు. అందుకే ఈ నాసిరకం, నకిలీ మందుల నిరోధానికి పటిష్టమైన ప్రణాళికలు రూపుదిద్దాలి. ఏ పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేమనే భయం ఆ వ్యాపారుల్లో కల్పించాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఎందరో అమాయకులు బలికాకతప్పదు. ●

## ఒక్క మాట

# లాభాపేక్ష కన్నా ప్రజాప్రయోజనమే ముఖ్యం

**జి.వి.సాయికుమార్ గుంత**

మున్నెపెన్నడూ లేని విధంగా భారత రైల్వే వ్యవస్థ వార్తల్లో ప్రముఖంగా నిలుస్తుంది. స్వదేశీ గడ్డ మీద తయారైన వందేభారత్ రైళ్లను పట్టాల మీదపరుగులు పెట్టించడం డెబ్భైఐదేళ్ల స్వాతంత్ర భారతావనికి గర్వకారణంతో పాటు జాతిపితకి అసలైన నివాళి. సామాన్యుడి రథంగా ముద్ర పడిన రైలుబండి సంస్కరణల దిశగా పయనిస్తున్నప్పటికీ అది సామాన్యుడికి అందనంత దూరంగా వెళ్తుంది అన్నది నేటి చేదు వాస్తవం. బ్రిటీష్‌వారి దోపిడీ కార్యక్రమంకోసం రైళ్లను ఆరంభించినప్పటికీ కాలక్రమేణ స్వాతంత్ర భారత సామాన్యుడి జీవనానికి ఊతంగా నిలిచింది. నామమాత్రపు రుసుములతో సుదూరపు ప్రయాణాలు సైతం రైలు ద్వారా సులభమైంది. నేడు రోడ్లపై ప్రయాణం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. నెత్తురోడ్డుతున్న రోడ్లు వాహనచోదకుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ప్రపంచంలో జరిగే 10రోడ్డు ప్రమాదాల్లో ఒకటి మనదేశంలో జరుగుతుంది. అంటే మనదేశంలో రోడ్డు భద్రత ఎంత దీనస్థితిలోఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి సంక్లిష్టస్థితిలో రైల్వేవ్యవస్థ సురక్షిత ప్రయాణానికి ఊతంగా నిలిచింది. ఒకవైపు వందే భారత్ రైళ్ల పట్టాల మీద పరుగులు పెడుతుంటే మరోవైపు భారత రైల్వే వ్యవస్థ లాభాల్లో అదే జోరు చూపిస్తుంది. ఇటీవల రైల్వేశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రైల్వే 2.40లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి 25శాతం వృద్ధిని నమోదు చేసింది. 2026వ సంవత్సరానికి ముంబాయి-అహ్మదాబాద్ మధ్య బులెట్ రైలు ప్రారంభానికి సంసిద్ధంగా ఉన్నట్లు రైల్వేమంత్రితెల్పి చెప్పారు. నామమాత్రపు రుసుముతో సామాన్య ప్రయాణికులకు ఆసరాగా నిలిచిన ప్యాసింజర్ రైళ్లు కొవిడ్ పుణ్యమాని ఇప్పుడు వాటిల్లో ప్రయాణించాలిఅంటే ఎక్స్‌ప్రెస్ రైలురుసుము చెల్లించాల్సిందే. క్లుప్తంగా చెప్పాలి అంటే నాటిప్యాసింజర్ రైళ్లు నేడు కనుమరుగయ్యాయి. తీవ్రద్రవ్యోల్బణంతో అల్లాడిపోతున్న వారికి గొడ్డలిపెట్టు లాంటిది ఈ నిర్ణయం. ఒక సగటు ప్యాసింజర్ రైలుఎంతో మందికి జీవన ఉపాధి కల్పిస్తుంది. తినుబండారాలు అమ్మేవారు, నిత్యం పల్లెల నుంచి పట్టణాలకు వెళ్లేకార్మికులు మొదలగు అసంఘటిత రంగానికి వెన్నుదన్నుగా నిలిచింది. నేడు అది కనుమరుగు అవ్వడం, వారి జీవనోపాధి మీద తీవ్రప్రభావం చూపుతుంది. రైలుప్రయాణం రుసుములు పెరిగినప్పటికీ ప్యాసింజర్ రైలులో ప్రయాణించే వారికి క్రాసింగ్ ఇబ్బందులు తప్పట్లేదు. ప్రత్యేక రైళ్లు, సూపర్ ఫాస్ట్ తదితర వాటికి మార్గం కొరకు స్టేషన్లలోనే నిలిపేస్తున్నారు. ఒక్కసారి ఆగితేమళ్లీబండి ముందుకు ఎప్పుడు కదులుతుందో తెలీని పరిస్థితి. నిర్ణీత సమయానికి ప్యాసింజర్ రైళ్లు చేరుకున్న సందర్భాలు వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. గంటల కొలదీ ఆలస్యంతోపాటు ఒక్కోసారి ముందస్తు సమాచారం లేకుండానే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం మొదలగునవి వీటిపట్ల పాలకులకు, అధికారులకు ఉన్న శ్రద్ధాసక్తులను ప్రతిబింబిస్తుంది. భారీ రుసుములతో ఒకవైపు ప్రజల నడ్డి విరుస్తూ మరోవైపు ఎన్ని కోట్లు ఆదాయం ఆర్జించినా లాభమేమి? పేద, మధ్య తరగతి ప్రజల కొరకు రైల్వేశాఖ లాభాపేక్ష పక్కనపెట్టి రుసుములు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రచించాలి. రైల్వేశాఖకు భారీగా ఆదాయాన్ని సమకూర్చే సరుకు రవాణా విభాగం మీద ఖర్చు భారం పెంచి ప్యాసింజర్ విభాగంలో రుమసులు చౌకగా ఉండేలా విధానాలు రూపొందించాలి. వృద్ధు లకు రాయితీని పునరుద్ధరించాలి. తృతీయ స్థాయి ఆరోగ్యసేవల కొరకు పల్లెల నుంచి మెట్రో నగరాలు రావాల్సి ఉంటుంది. రాయతీలుంటే వారికి ఉపశమనం కలుగుతుంది. హైదరాబాద్ మెట్రో లాంటి విజయవంతంగా నిర్వహించబడుతున్న మెట్రోల నుంచి రైల్వే శాఖ వారు స్ఫూర్తి పొందాలి. మెట్రో రైలులోకి టికెట్ లేకుండా ప్రవేశించడం అసాధ్యం. అటువంటి పటిష్ట వ్యవస్థల్ని భారత రైల్వేశాఖ అవలంబించాలి. తద్వారా అధిక రుసుములు వడ్డించకుండానే ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుంది. టికెట్ లేకుండా రైలుప్రయాణం చేసేవారు కోకొల్లలు. కొన్నిరాష్ట్రాల్లో టికెట్ అడిగితే ఎక్కడా దాడిచేస్తారో అనిసిబ్బంది భయపడే పరిస్థితిఉంది. ఇటువంటి వాటిల్లో ఇంకా సంస్కరణలు చేపట్టాలి. టెక్నాలజీని అందిపుచ్చుకుని టికెట్‌లేని ప్రయాణానికి అడ్డుకట్ట వేయాలి. రైల్వేవ్యవస్థలో ఎన్ని సంస్కరణలు వచ్చినా, ఎన్ని ఆవిష్కరణలు వచ్చినా రైలు ప్రయాణం అందరికి అందుబాటులో ఉంటేనే అసలు లక్ష్యం నెరవేరుతుంది. ●

# నోటు ఉపసంహారణతో చెమట పట్టేదెవరికి?

**బి.మధుసూదన్ రెడ్డి**

దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఇన్‌కమ్ టాక్స్ రైడ్స్ జరిగినా అపరిమిత, అసమాన ఆస్తుల ఫిర్యాదులతో రైడ్స్ జరిగినా ఆయా ఆఫీసులు, గృహాలు, రహస్య స్థావరాల్లో కోట్లలో రూ. 2000 నోట్ల కట్టల గుట్టలు బయటపడడం విస్తుపోయి చూస్తున్నాం. మార్కెట్లో రూ.2000 నోటును సామాన్యుడు చూసి చాలా రోజులు అయింది. రూ.2000 నోటు పేదలకు దూరమైన కుబేరులు, అక్రమార్కులు, అవినీతిపరులు, రాజకీయ నాయకుల పక్షాన చేరి నల్లధనం రూపంలో బందీ అయింది. అవసరమైనప్పుడు ఓట్లు కొనాలనుకున్నప్పుడు, అక్రమ ఆస్తుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు ఆ నల్లధనం గుట్టలు బయటపడి, సామాన్యుల చేతుల్లో నాట్యం చేస్తాయి. ఓట్లు రాల్చుతాయని అనాదిగా చూస్తున్నాం. వింటున్నాం. రూ.2000 నోట్ల చెలామణి 08 నవంబర్ 2016న (ఆర్‌బిఐ చట్టం సెక్షన్ 24(1), 1934కు అనుగుణంగా) ప్రవేశపెట్టినప్పుడే దీనికి అర్థాయువే ఉందంటూ నిపుణులు భవిష్యవాణి చెప్పడం చూశాం. మే 19, 2023న భారత రిజర్వ్‌బ్యాంకు రూ. 2000 నోట్లను 'క్లీన్ నోట్ పాలసీ' పేరున ఉపసంహరిస్తున్నామని 30 సెప్టెంబరు 2023 నాటికి (గరిష్టంగా 20,000వరకు) వాటిని మార్చుకోవాలని లేదా తమతమ అకౌంట్లలో వేసుకోవాలని, బ్యాంకులు రూ.2000 నోట్లను ఎవ్వరికీ ఇవ్వకూడదని పలు మార్గదర్శకాలను విడుదల చేయడం తాజా వార్తలుగా వింటున్నాం. నవంబరు 2016లో ప్రకటించిన డీమానిటైజేషన్‌లో భాగంగా చెలామణిలో ఉన్న రూ.500 రూ.1000 నోట్లను రద్దు చేయడం అందరూ నానాతంటాలు పడడం, బ్యాంకులు ముందు చాంతాడంత క్యూలు కట్టడం అనుభవించాం. ఈ సందర్భంగా మార్కెట్లో నగదు నిల్వలు, సర్క్యులేషన్ యధావిధిగా కొనసాగడానికి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టడం జరిగింది. మార్చి 2017కు పూర్వమే 89 శాతం రూ.2000 నోట్లను ముద్రించి ప్రవేశపెట్టడం, 2018-19 తరువాత ముద్రణ ఆపివేయడం జరిగిందని తెలుస్తున్నది. రూ.2000 నోట్ల జీవిత కాలం 4-5 ఏళ్ల మాత్రమే ఉందంటూ నేడు 'క్లీన్ నోట్ పాలసీ'లో భాగంగా ఉపసంహరిస్తున్నామని ఆర్‌బిఐ వివరించింది. ఆర్‌బిఐ చెలామణిలోకి తెచ్చిన కరెన్సీ నోట్లలో రూ.2,5,10,20, 50,100,200,500, 2000 ఉండగా నాణాల రూపంలో 50పైసలు రూ.1-,2-,5-,10-,20-కరెన్సీ చెలామణి అవుతున్నది. 2022 మార్చి నాటికి రూ.2000 నోట్ల సంఖ్య 21,240 లక్షలు (విలువ రూ. 4,28,394 కోట్లు) రూ. 500



నోట్ల సంఖ్య 4,55,468 లక్షలు (విలువ రూ. 22,77,340 కోట్లు) రూ.200 నోట్ల ఖ్య 60,441 లక్షలు (విలువ రూ. 1,20,881కోట్లు) రూ. 100 నోట్ల సంఖ్య 1,81,420 లక్షలు (విలువ రూ.1,81,421 కోట్లు) రూ.50 నోట్ల ఖ్య 87,141 లక్షలు( విలువ రూ.43,571 కోట్లు) రూ.20 నోట్ల సంఖ్య 1,10,129 లక్షలు (విలువ రూ.22,026 కోట్లు) రూ.10 నోట్ల సంఖ్య 2,78,046 లక్షలు (విలువ రూ.27,805 కోట్లు)గా చెలామణిలో ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మార్చి 2022లో మొత్తం చెలామణిలో ఉన్న అన్ని కరెన్సీ నోట్ల సంఖ్యలో రూ. 2000 నోట్ల సంఖ్య 1.6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. మార్చి 2022 నాటికి మొత్తం కరెన్సీలో 34.9 శాతం, రూ. 500 నోట్లు, 21.3 శాతం రూ.10 నోట్లు చెలామణిలో ఉన్నాయి. ప్రస్తుతం రూ. 3.6 లక్షల కోట్ల విలువైన రూ.2000 కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. సామాన్యుల వద్ద రూ. 2000 నోట్లు అందుబాటులో లేవు. లేదా ఒకవేళ ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయి. వీటిని సామాన్య జనం మార్చుకోవడానికి పెద్ద అవరోధాలు ఏమీ ఉండవు. డిజిటల్ చెల్లింపులు పెరగడంతో నోట్ల వాడకం కూడా క్రమంగా తగ్గిపోవడం చూస్తున్నాం. రూ.2000 నోట్లను ఉపసంహరించడంతో డిజిటల్ చెల్లింపులు పెరుగుతాయని రూ.500 నోట్ల చెలామణి విపరీతంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2016లో ప్రకటించిన 500-1000 నోట్ల రద్దుతో ఒకేసారి 86 శాతం దేశ కరెన్సీని ప్రజానీకం మార్చుకోవలసి వచ్చింది. నేడు రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో సామాన్యులు బులియన్ మార్కెట్, వ్యాపార వర్గాలపై పెద్దగా ప్రభావం ఏమీ పడకపోవచ్చునని వింటున్నాం. మొత్తం కరెన్సీలో రూ.2000 నోట్ల చెలామణి మార్చి 2020లో 22.6 శాతం, మార్చి 2021లో 17.3 శాతం, మార్చి 2022లో 13.8 శాతం, మార్చి 2023 నాటికి 10.8 శాతం కరెన్సీ మాత్రమే అని విశ్లేషించారు. రూ.2000 నోట్లను వెనక్కి తీసుకోవడంతో అక్రమార్కులు, కుబేరులు, అక్రమ రాజకీయ వ్యవస్థలకు చెమటల వరదలు పారుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చడానికి రూ.2000 నోట్లు వారధిగా మారాయి. ఓట్లను నోట్లతో కొనడానికి రూ.2000 నోట్లు బాగా ఉపయోగపడ్డాయి. ముందు ముందు ఉపయోగపడతాయి. చీకటి గదుల్లో బందీలైన రూ.2000 నోట్ల కట్టలు నేడు యజమానులను చూసి పరిహాసంగా నవ్వుతున్నాయి. ఓటు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నది. పనిలో పనిగా రూ.500 నోట్లను కూడా ఉపసంహరించాలనే గళాలు పెరుగుతున్నాయి. నల్లధనం తెల్లబోతున్నది. ఈ రూ.2000 నోటు వెనక్కి తీసుకోవడానికి అసలైన ఉద్దేశం 'క్లీన్ నోట్ పాలసీ' కాకపోవచ్చని 'క్లీన్ బ్లాక్ మనీ పాలసీ' కావచ్చని వింటున్నాం. ఎవరు ఓడినా, ఎవరు గెలిచినా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కోరుకుందాం. నోటుకు నినాదానికి పాతరేద్దాం. అంతరిస్తున్న 2000నోటుకు నల్లధనానికి వీడ్కోలుపలుకుదాం. ●

# కంబోడియాలో వృద్ధుడిపై 40 మొసళ్ల దాడి

**ఫ్నాంపెన్, మే 26:** కంబోడియా దేశంలో దారుణం జరిగింది. వృద్ధుడిపై మొసళ్లు దాడి చేసి చంపేశాయి. సీమ్‌రీప్ నగరంలో ఉన్న మొసళ్ల ఫామ్‌లోకి వెళ్లిన 72 ఏళ్ల వృద్ధుడు ప్రమాదవశాత్తు మొసళ్ల ఎన్‌క్లోజర్‌లో పడడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. 40 మొసళ్లు ఒక్కసారిగా ఆ వ్యక్తిపై అతి క్రూరంగా దాడి చేసి చంపినట్లు వివరించారు. ఆ మొసళ్ల ఫామ్ వృద్ధుడి బంధువులది అని తెలిపారు. వృద్ధుడి మృతదేహంపై మొత్తం గాయాలు ఉన్నట్లు తెలిపారు. రక్తపు మడుగులో పడి ఉన్న వృద్ధుడి శవాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫామ్‌లో ఉన్న ఓ మొసలి ఒక బోనులో గుడ్లు పెట్టిందని పోలీసులు తెలిపారు. ఆ బోనులో ఉన్న మొసలిని ఆ వృద్ధుడు బయటికి రప్పించేందుకు ప్రయత్నించడంతో అది దాడికి దిగిందని పేర్కొన్నారు. వృద్ధుడు పట్టుకున్న కర్రను మొసలి తన నోటితో లాగేసిందని ఆ సమయంలో ఆ వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడిపోయారని సీమ్‌రీప్ పోలీస్ చీఫ్ మే సాప్రీ చెప్పారు. వృద్ధుడు ఎన్‌క్లోజర్‌లో పడగానే మొసలి దాడికి దిగినట్లు పోలీసులు చెప్పారు. అది గమనించిన మిగతా మొసళ్లు కూడా ఆ వ్యక్తిపై మూకుమ్మడిగా దాడి చేశాయని చెప్పారు. దాదాపు ఒకేసారి 40 మొసళ్లు వృద్ధుడిపై దాడి చేసి చంపేశాయని తెలిపారు. వృద్ధుని శరీరం నిండా మొసళ్లు కొరికిన గాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వృద్ధుడి ఒక చేయి మొత్తం విరిచేసిన మొసళ్లు దాన్ని తిన్నట్లు గుర్తించారు. గతంలోనూ ఇలాంటి భయంకరమైన సంఘటనలు జరిగినట్లు చెప్పారు.

2019లో అదే గ్రామంలో మొసళ్ల ఫామ్‌లో ఆడుకుంటున్న రెండేళ్ల బాలికను అవి చంపి తిన్నాయని వెల్లడించారు. సీమ్‌రీప్ నగరంలో మొసళ్లను పెంచే ఫామ్‌లు చాలా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మాంసం, గుడ్లు, మొసళ్ల చర్మం కోసం వీటిని పెంచుతారని వివరించారు.

# సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, మే 26:** సోనియా గాంధీ కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తమ పన్ను మదింపులను సెంట్రల్ సర్కిల్‌కు బదలీ చేయాలన్న ఐటి అధికారుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలుచేశారు ఆమె కుటుంబ సభ్యులు. అయితే ఆ పిటిషన్లను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఐటి శాఖ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ, ఇతర స్వచ్ఛంద ట్రస్టులు ఢిల్లీ హైకర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దినేష్ కుమార్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఆ పిటిషన్లను కొట్టేశాయి. ఐటి తీసుకున్న బదలీ నిర్ణయం చట్టానికి లోబడి జరిగిందని తాము గుర్తించినట్లు బెంచ్ ఈ సందర్భంగా పేర్కొంది.



సమన్వయంతో కూడిన దర్యాప్తు కోసమే ఐటి శాఖ ఈ బదలీ నిర్ణయం తీసుకుంది. అందుకే ఐటి అధికారులు జారీచేసిన ఆదేశాలను సమర్థిస్తున్నాం. న్యాయపరమైన ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉన్నందున ఇందులో జోక్యం చేసుకోదల్చుకోలేదు. మెరిట్ ఆధారంగా ఈ వ్యవహారాన్ని మరింత క్షుణ్ణంగా పరిశీలించదని బెంచ్ స్పష్టం చేసింది. అయితే తాము పిటిషన్లు కొట్టేసి నప్పటికీ, తగిన చట్టబద్ధమైన అధికారం వ్యవస్థ ముందు తమ వాదనలు వినిపించే స్వేచ్ఛ పిటిషనర్లకు ఉంటుందని మాత్రం బెంచ్ సూచించింది.

# రాజదండం రూపశిల్పులకు కేంద్రం ఆహ్వానం



## పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి వుమ్మిడి బంగారుచెట్టి కుటుంబం

**చెన్నై, మే 26:** చరిత్రాత్మక సువర్ణ రాజదండం రూపొందించిన తమిళనాడులోని వుమ్మిడిబంగారుచెట్టి కుటుంబ ప్రతినిదులకు కొత్త పార్లమెంటుభవనంప్రారంభోత్స వానికి ఆహ్వానం అందింది. ఆకుటుంబం రూపొందించిన రాజదండాన్నే ఇపుడు పార్లమెంటులో స్పీకర్ పోడియం వద్ద ప్రతిష్టించనున్నారు. 95 ఏళ్ల వుమ్మిడి యతిరాజు మాట్లాడుతూ తనకు 20 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఈ రాజదండం నిర్మాణంలో ఇతరులతోకలిసి పాలుపంచుకున్నట్లు తెలిపాడు. భారత్‌కు స్వాతంత్రం ఇచ్చేందుకు కసరత్తులు జరుగుతున్న తరుణంలో చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ మొట్ట మొదటి ప్రధాని కాబోతున్న జవహర్‌లాల్‌నెహ్రూను అధికార బదలీకి చిహ్నం ఎలా ఉండాలనికోరారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి భారత్‌కు అప్పగించేందుకువీలుగా నెహ్రూ ఆనాటి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారిని సలహా కోరారు. దీనితో రాజగోపాలాచారి తమిళ సాంప్రదాయంప్రకారం ఉన్నతస్థాయి మతాధీశుడు ఒక రాజదండాన్ని కొత్తగా పాలన చేపట్టే రాజుకు అందచేయడం అధికార బదలీగా పరిగణిస్తారని సూచించారు. చోళరాజుల కాల నుంచి ఈ సాంప్రదాయం ఉందని రాజగోపాలాచారి చెపుతూ రాజదండాన్ని వినియోగించాలని సూచించినట్లు తెలిపారు. ఇందుకోసం రాజగోపాలాచారి అత్యంత పురాతన శివమఠాల్లోని తిరువదుతురరై అధీనంను సంప్రదించారు. ఆనాటి మఠాధీశుడు ఈ బాద్యతలను స్వీకరించి వుమ్మిడి బంగారుచెట్టి అనే ఆనాటి మద్రాసు ఆభరణాల వ్యాపారికి ఈ పనులు అప్పగించారు. ఇపుడు దశాబ్దాల తర్వాత వుమ్మిడి కుటుంబ వారసులు పార్లమెంటుభవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆహ్వానాలు అందుకున్నారు. ఇటీవలి కాలంవరకూ ఈ రాజదండాన్ని అలహాబాద్ మ్యూజియంలోని నెహ్రూ గ్యాలరీలో ఉంచారు. ఇపుడు ఈ దండాన్ని కొత్తపార్లమెంటు భవనంలో ఉంచేందుకుగాను తరలించారు. అన్ని పురావస్తుశాలలకు లేఖలు రాసామని, ఏడాదిగా తమకు సమాధానం రాలేదని, చివరిగా అలహాబాద్ మ్యూజియంకు లేఖలురాసామని, మూడునాలుగు నెలల తర్వాత తాము వివరించిన మూలాలతోనే ఉన్న ఒక రాజదండం ఉన్నట్లు వారు తెలిపారని వుమ్మిడి బంగారు జ్యూయలర్స్ మేనేజింగ్ పార్టనర్ వుమ్మడి అమరేంద్రన్ తెలిపారు.

తమిళసాంప్రదాయంలో ఉన్నట్లుగానే ఈ రాజదండం ఉందని గుర్తించినట్లు తెలిపారు. ఆనాటి చివరి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారికి తమిళసాంప్రదాయాలు అన్నీ తెలుసునని అందుకు అనుగుణంగానే తమ కుటుంబం ఈ రాజదండం రూపొందించి ఇచ్చామన్నారు. కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ 20 మఠాధిపతులనుంచి ఈ రాజదండాన్ని అందుకుంటారు. దేశంలోని 25 రాజకీయ పక్షాలు ఈప్రారంభోత్సవానికి హాజరవుతుంటే కాంగ్రెస్‌తో సహా 20 ప్రతిపక్షాలు బాయ్‌కాట్‌చేస్తున్నటు ప్రకటించాయి.

# ప్రపంచదేశాల్లో 68.92 కోట్లమంది వైరస్ బాధితులు

## 68.82 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 26:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్‌ప్రభావం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.92కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.82 లక్షలమందిచనిపోయారు. మరో 38,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.16కోట్లకుపైగా నమోదుకాగా మో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 24.93 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.60 లక్షలమందిచనిపోయారు. మరో 5797 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6220 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 1,5424 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదయితే మరో 1.47 కోట్లవరకూ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.84 లక్షలమంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,765 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరకో 4,79,299 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.43కోట్లకుపైగా నమోదుకాగా 27,858 మంది చనిపోయారు. రికవరీలు 1.41కోట్లవరకూ ఉంటే మరో 1,45,455 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు తమతమ హెల్త్‌బులిటెన్లలోప్రకటించాయి.

# చిక్కుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద అణు కేంద్రం!

## కీలక పత్రాలు పోగొట్టిన ఉద్యోగి

**టోక్యో, మే 26:** ప్రపంచంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రరో కాషీవాజాకీ-కరీవా' కు మరిన్ని చిక్కులు వచ్చిపడ్డాయి. ఇప్పటికే భద్రతా లోపాల కారణంగా జపాన్‌లోని ఈ న్యూక్లియర్ ప్లాంట్ పునః ప్రారంభం వాయిదా పడగా, తాజాగా ఇక్కడి ఓ ఉద్యోగి ప్లాంట్‌కు సంబంధించిన కీలక పత్రాలను పోగొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ ఉద్యోగి, సంబంధిత పత్రాలను కారు మీద పెట్టి మర్చిపోయారని ప్లాంట్‌ను నిర్వహించే టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ' వెల్లడించడం విశేషం. జపాన్‌లో ప్రస్తుతం 33 క్రియాశీల అణు రియా క్టర్లు ఉన్నాయి. జాతీయ అణు నియం త్రణ ప్రాధికార సంస్థ వీటిని పర్యవేక్షి స్తుంది. అయితే 2021 పుకుషిమా విపత్తు నేపథ్యంలో చాలా వాటిని మూసివేశారు. ఇప్పుడు వాటి పునఃప్రారంభానికి భద్ర తాపర లోపాలు, కఠినమైన నియంత్రణ చర్యలు సవాళ్లుగా నిలుస్తున్నాయి.



'కాషీవాజాకీ-కరీవా' ప్లాంట్‌లో చేపట్టిన భద్రతాపర ఏర్పాట్లు చాలవని చెబుతూ, దానిపై విధించిన నిషేధాన్ని కొనసాగించాలని వారు క్రితమే అణు పర్యవేక్షణ సంస్థ నిర్ణయించింది. ఈ క్రమంలోనే కీలక పత్రాలు పోగొట్టడం ప్లాంట్‌కు కొత్త తలనొప్పిగా మారింది.' కాషీవాజాకీ-కరీవా' ప్లాంట్‌కు సంబంధించిన కొన్ని కీలక పత్రాలు ఇటీవల ఓ స్థానికుడికి దొరకడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ పేపర్లను తిరిగి పొందేందుకు సంస్థ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు విధి నిర్వహణలో నిర్లక్ష్యం విషయంలో ఉద్యోగులు, మేనేజర్లకు' టెప్కో' హెచ్చరికలు జారీచేసింది. కీలక పత్రాలు, సమాచారం విషయంలో సిబ్బంది కఠినమైన నియమాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపింది.



# రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు ఓకే

**న్యూఢిల్లీ, మే 26:** మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కొత్త పాస్‌పోస్టు విషయంలో ఊరట లభించింది. 'సాధారణ పాస్‌పోర్టు' కోసం నిరభ్యంతర పత్రం కోరుతూ ఆయన చేసిన అభ్యర్థనను ఢిల్లీ కోర్టు అంగీకరించింది. మూడేళ్ల కాలానికి గానూ ఆయనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీచేసింది. దీంతో రాహుల్ త్వరలోనే కొత్త పాస్‌పోర్టు పొందేందుకు వీలు లభించినట్లయింది.' మోడీ ఇంటిపేరు' వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం విదితమే. దీంతో ఆయన లోక్‌సబ సభ్యత్వం కోల్పోయారు. ఫలితంగా తన దౌత్య హోదా పాస్‌పోర్టును ఆయన అధికారులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే బిజెపి నేత సుబ్రమణ్యస్వామి ఫిర్యాదుతో నమోదైన నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ నిందితుడు. ఇందులో 2015 నుంచి ఆయన బెయిల్‌పై ఉన్నారు. దీంతో పాస్‌పోర్టు జారీ కోసం నిరభ్యంతరం పత్రం కోరుతూ ఆయన ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు రోజుల క్రితం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు సమయంలో రాహుల్‌పై ఎలాంటి ప్రయాణ ఆంక్షలు విధించలేదని తెలిపింది. అయితే రాహుల్ ఎన్‌ఒసి పిటిషన్‌ను సుబ్రమణ్యస్వామి వ్యతిరేకించారు. ఆయనకు పాస్‌పోర్టు మంజూరైతే, అది నేషనల్ హెరాల్డ్ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాదించారు. దీంతో అభ్యంతరాలను లిఃతపూర్వకంగా సమర్పించాలని స్వామిని న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది. తాజాగా శుక్రవారం మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం, సుబ్రమణ్యస్వామి వాదనలను తిరస్కరించింది. రాహుల్‌కు నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది. అయితే ఆయన కోరినట్లు 10యేళ్లకు కాకుండా, మూడేళ్ల కాలానికి ఎన్‌ఒసి జారీ చేస్తున్నట్లు తెలిపింది. దీంతో రాహుల్ కొత్త పాస్‌పోర్టు పొందొచ్చు.



# హెడ్మాస్టర్‌ను జుట్టుపట్టుకొని ఈడ్చుకొచ్చి చితకబాదిన లేడీ టీచర్లు!

**పాట్నా,మే 26:** విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో ఉపాధ్యాయులు జట్లుపట్టుకుని కొట్టుకున్న సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంపై విద్యాశాఖ సీరియస్ అయింది. ఒకే పాఠశాలలో లేడీ హెడ్‌మాస్టర్‌తోపాటు మరో ఇద్దరు మహిళా టీచర్లమధ్య ఇలాంటి వ్యక్తిగత అంశాల్లో గొడవలు ఎక్కువయ్యాయి. చివరకు రోడ్డుమీదకు వచ్చి జుట్టుపట్టుకుని కొట్టుకునేవరకూ వెళ్లింది. రాజధాని పాట్నాకు సమీపంలోనే ఉన్న కూరియా పంచాయితీప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠవాలలో శాంతకుమారి హెడ్‌మాస్టర్‌గా కొనసాగుతున్నారు. ఇదే స్కూలులో అనితాకుమారి అలియాస్ అనితా, మీనాబాయ్ అనే మేడమ్‌తోపాటు కొంతమంది టీచర్లుగా ఉద్యోగాలు చేస్తున్నారు. కొంతకాలంనుంచి హెడ్‌మాస్టర్ శాంతకుమారితో కొంతమంది టీచర్లకు గొడవులు జరుగుతున్నాయి. లేడీ టీచర్ల వ్యక్తిగత విషయాలు లీక్‌కావడంతో మరింత పెరిగాయి. టీచర్ అనిత స్కూలులో క్లాస్ చెపుతున్న సమయంలో హెడ్‌మిస్ట్రెస్ శాంతకుమారి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లారు. క్లాస్‌రూమ్ కిటికీలు మూసివేసే సమయంలో గొడవజరిగింది. ఆ మయంలో హెడ్‌మాస్టర్ శాంతకుమారి, అనితాకుమారిలమద్య క్లాస్‌రూమ్‌లో విద్యార్థులముందే ఘర్షణ జరిగింది. సహనం కోల్పోయిన అనిత శాంతకుమారిని క్లాస్‌నుంచి బయటకు లాగి చితకబాదేసింది. తర్వాత లేడీ హెడ్‌మాస్టర్ శాంతకుమారిని బయటకు తరిమి కొట్టారు. మరో లేడీ టీచర్ మీనాబాయ్‌కూడా వెళ్లి చెప్పులు తీసుకుని లేడీ హెడ్‌మాస్టర్‌ను చితకబాదేసారు.

# ఉక్రెయిన్‌పై దాడికోసం బెలారస్‌కు రష్యా అణ్వాయుధాలు!

**మిన్స్క్(బెలారస్), మే 26:** ఉక్రెయిన్‌పై రష్యా మలిదశ యుద్ధానికి ఉపక్రమిస్తోంది. వ్యూహాత్మక అణ్వాయుధాలను ప్రయోగించేందుకు వాటిని రష్యానుంచి సరిహద్దుల్లోనే ఉన్న బెలారస్‌కు తరలిస్తున్నది. బెలారస్ నేత అలెగ్జాండర్ లుకాషెంకో స్వయంగా ఈ సమాచారం వెల్లడించారు. తమ ప్రాదేశిక ప్రాంతంలోకి రష్యా తమ అణ్వాయుధాలను తరలిస్తోందని బెలారస్ యూరోపియన్ యూనియన్ దేశాలతో సరిహద్దును కలిగి ఉందని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ వివాదంతో పాశ్చాత్యదేశాలనుంచి ముప్పు ఎదురవుతున్నందున వ్యూహాత్మకంగా తన అణుసంపదను మొత్తం బెలారస్‌కు తరలిస్తోంది. ఇక దౌత్యపరంగాచూస్తే తాజాగా ఉక్రెయిన్‌కోసం చైనా నియమించిన ప్రనత్యేక రాయబారి లీహ్యూయి రష్యా సందర్శనకు రానున్నారు. రష్యా విదేశాంగమంత్రి సెర్గేయి లావ్రోవ్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. ఇప్పటికే ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీని క్యీవ్‌లో కలిసి చర్చలుజరిపారు. ఈతరుణంలోనే బెలారస్ నేత లుకాషెంకో చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఉద్రిక్తతలను లేవనెత్తుతున్నాయి. అణ్వాయుధ సామగ్రి తరలింపుప్రారంభించిందని చెప్పారు. మాస్కో పర్యటనలో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను కలుసుకునేందుకు వచ్చిన సందర్భంగా ఆయన ఈ తరలింపుపైనే ఎక్కువ చర్చలుజరిపారు. ఇక వాషింగ్టన్‌పరంగా ఈ వ్యాఖ్యలపై శ్వేతసౌధం తీవ్రంగా స్పందించింది. ప్రెస్ సెక్రటరీ కరైన్ జీన్ పియరీ రష్యా చర్యలు రెచ్చగొట్టేవిధంగాను, బాధ్యతా రాహిత్యంగాను ఉన్నాయని వ్యాఖ్యానించారు.



రష్యా తమకు ఎలాంటి అణ్వాయుధాలను బెలారస్‌కు చేరవేస్తున్నట్లు సమాచారం రాలేదని బెలారస్‌నుంచి రష్యా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించనున్నట్లు కూడా నిఘా సమాచారం ఏదీలేదని వెల్లడించారు. అణ్వాయుధ బదలీలపై ఇప్పటివరకూ రష్యానుంచి అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. అమెరికా వైమానికదళ యుద్ధవిమానాలు బాల్టిక్ సముద్రంవైపు తరలి రావడాన్ని అడ్డుకున్నామని రష్యా ఇటీవలే ప్రకటించింది. అలాగే జపాన్ కూడా రష్యా విమానాలు తమ కోస్తాతీరంవైపునకు చొచ్చుకువస్తుండటాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని, యుద్ధ విమా నాలను మొహరింప చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే చైనా, ఉక్రెయిన్‌లకోసమే ఏర్పాటయిన ప్రత్యేక దూత లీకి యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యాపై వత్తిడిపెంచాలనిసూచించాయి. ఉక్రెయిన్‌నుంచి దళాలను వెంటనే ఉపసంహరింపచేయాలని స్పష్టంచ ేయా.ఇ రష్యాచైనాదేశాలు రెండూ కూడా సన్నిహితంగా కొనసాగు తున్నాయి ఐరోపాకూటమి విదేశీ వ్యవహారాలశాఖ అధికారి ఎన్రిక్ మోరా బ్రస్సెల్స్‌లో లీని కలిసి చర్చలుజరిపారు. యూరేసియన్ వ్యవహారాల ప్రతినిధిగా లీ మొదటిసారి యూరోప్ ప్రాంతానికి వచ్చారు. ముందు ప్రధానంగా ఉక్రెయిన్ యుద్ధంపైనే లీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలోనే మాస్కో పర్యటనలో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్తశకంలోకి మారుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ వివాదంపై తాము తటస్థంగా ఉన్నామని, మాస్కో దండయాత్రను విమర్శిం చేందుకు సైతం నిరాకరించింది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్‌పై ఇరాన్ తయారీ క్షిపణులు షహీద్‌లను ప్రయోగిస్తు న్నా యని 36 ప్రయోగించినా ఏవీ లక్ష్యాలను ఛేదించలేక ోపోయాయయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. మా వైమానిక రక్షణదళాలు నూరుశాతం ప్రతిఘటించాయన్నారు.



## ఇక శాఖల కేటాయింపుపైనా


# సిద్ధు వర్సెస్ డికెఎస్

## కీలక మంత్రిత్వశాఖలు కావాలంటూ హైకమాండ్‌కు డిమాండ్

**బెంగళూరు, మే 26:** అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మెజార్టీని సాధించి 135 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటుచేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మాత్రం తగ్గలేదు. మెజార్టీ శాఖలు తమకే కావాలంటూ అటు ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్, ఇటు ముఖ్యమంత్రి సిద్దరామయ్యలు పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి ఇరువురునేతలు మరో 25 మందితో కేబినెట్ విస్తరణకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేయించుకున్నప్పటికీ మెజార్టీ పరంగా డికెఎస్ తమకు కీలకశాఖలు కావాలని పట్టుబడుతున్నారు. బెంగళూరు నగరాభివృద్ధిశాఖ, భారీ నీటిపారుదలశాఖ, విద్యుత్‌శాఖ, హోంశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ, పంచాయితీరాజ్‌శాఖ తమకే కావాలని డికె పార్టీ హైకమాండ్‌ముందు తేల్చిచెప్పినట్లు తెలిసింది. తనకు ఈ రెండుశాఖలతోపాటు మా వాళ్లకుపైతం కీలకశాఖలు కేటాయించాలని పట్టుబడుతున్నట్లు తేలింది. వీరిద్దరికీ సర్దిచెప్పలేక కాంగ్రెస్ హైకమాండ్‌కు తలనొప్పులు పెరిగాయి. ఈ వివాదం ఎటుపోయి ఎటుతిరుగుతుందోనని హైకమాండ్ హడలిపోతోంది. ఉపముఖ్యమంత్రిగా తాను తప్ప మరొకరు ఎవ్వరూ ఉండకూడదని తెగేసి చెప్పిన శివకుమార్ ఇపుడు కీలకశాఖలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన డిప్యూటిసిఎంలు ఇపుడు మంత్రులుగా పనిచేయాల్సివస్తోందని, అందువల్ల తాను మినహా ఎవ్వరూ డిప్యూటీలు ఉండకూడదని కూడా హామీ తీసుకుని వచ్చారు. గతంలో లాగ ఇద్దరుముగ్గురు ఉపముఖ్యమంత్రులను నియమించేందుకు తాను అంగీకరించనని కూడా తొలినుంచీ డికెఎస్ చెపుతున్నారు. అలాగే కీలకశాఖలు తనకు కావాలని పట్టుబట్టిన డికెఎస్ ప్రతిపాదించిన శాఖల్లో మూడుశాఖలు తనకే కావాలని సిద్ధరామయ్యకూడా డిమాండ్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితో ఇరువర్గాలకు నచ్చచెప్పలేక హైకమాండ్ తలలుపట్టుకుంటున్నది. ఇదిలా ఉంటే శనివారం 24 మందితో కేబినెట్‌ను విస్తరించేందుకు సిద్ధరామయ్య, డిప్యూటీ డికెఎస్‌లు ఢిల్లీ హైకమాండ్‌తో చర్చలుజరిపి ఆమోదింపచేసుకున్నారు.

# యుఎస్‌క్యాపిటల్‌పై దాడికేసు

## ఓత్‌కీపర్స్ వ్యవస్థాపకుడు స్టెవార్ట్‌రోడ్స్‌కు జైలు



**వాషింగ్టన్, మే 26:** అమెరికా పార్లమెంటు భవనం యుఎస్ క్యాపిటల్‌పై వారంరోజులపాటు దాడులకు కుట్రపన్నిన అభియోగాలపై ఓత్‌కీపర్స్ ఉగ్రవాదగ్రూపు వ్యవస్థాపకుడు స్టెవార్ట్ రోడ్స్‌కు న్యాయస్థానం 18 ఏళ్ల జైలుశిక్షను విధించింది. 2020లో డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ ఎన్నికయిన తర్వాత ఆయన్ను పాలనపగ్గాలుచేపట్టకుండా కుట్రపన్ని యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడిచేసేందుకు కుట్రలుచేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. దేశద్రోహం, కుట్ర అభియోగాలపైనే 58 ఏళ్ల రోడ్స్‌కు శిక్ష పడింది. క్యాపిటల్‌భవనంపై దాడికేసులు వందలాదిగా నమోదయ్యాయి. ఇపుడు రోడ్స్‌కు శిక్షతో ఇక న్యాయస్థానం విచారణలు వేగవంతం అవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా జస్టిస్ విభాగం జనవరి 6వ తేదీనాటి విచారణప్రకారంచూస్తే దేశద్రోహం కుట్ర అభియోగాలు మరో ఇద్దరునేతలపైనా ఉన్నట్లు తేలింది. వీరుసైతం అతివాద హింసావాద గ్రూపులకు చెందినవారని తెలుస్తోంది. ఈ కుట్రపూరిత విధానాలతో నాటి రిపబ్లికన్ అధ్యక్షుడు జోబైడెన్‌ను అధికారంలో కొనసాగించేందుకు హింసనుప్రేరేపించారని తేలింది. జస్టిస్ శాఖ రోడ్స్ పై నమోదయిన అభియోగాలతో ఏకీభవించింది. ఉగ్రవాదం తరహా కేసుల్లో శిక్షకు 18 ఏళ్లకు తక్కువ కాకుండానే ఉటుందని తేల్చారు. వాదనల్లో భాగంగారోడ్స్ తాను ఒక రాజకీయ ఖైదీనని అధ్యక్షుడు ట్రంప్‌లాగే తాను కూడా దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిపైనే చర్యలకు దిగుతున్నట్లు వాదించారు. అయితే రోడ్స్ రాజకీయ ఖైదీ కానేకాదని, ఆయన్ను రాజకీయ వ్యవహారాలకింద ప్రాసిక్యూట్‌చేయడంలేదని కేవలం యుఎస్‌క్యాపిటల్‌పై దాడికి కుట్రల అభియోగాలపైనే విచారణచేస్తున్నట్లు జడ్జి వెల్లడించారు. రోడ్స్ ఎంతమాత్రం రాజకీయ ఖైదీకానేకాదని జడ్జి అభిప్రాయపడ్డారు. రోడ్స్‌తోపాటే మరో ఓత్‌కీపర్ ప్రతినిధి దేశద్రోహం అభియోగాలపైనే శిక్షార్హుడయ్యారు. ఫ్లోరిడా చాప్టర్ నేత కెల్లీమెగ్స్‌కు కూడా 12 ఏళ్లపాటు జైలుశిక్ష విదిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఇదేకేసులో మరికొందరు ఓత్‌కీపర్లపైనా శిక్షపడే అవకాశం ఉంది. వాషింగ్టన్ డిసి జ్యూరి అధ్యక్ష అధికారాలను ఒత్తిడి, హింసాత్మకంగా బదలీచేచేసేందుకు రోడ్స్ కుట్రపన్నారనే వాదనతో ఏకీభవించింది. ప్రాసిక్యూటర్లు తమ వాదనల్లో రోడ్స్ ఈ కుట్రకోసం అనేకమందిని సభ్యులుగా నియమించుకున్నారని, ఆయుధాలను సమకూర్చుకున్నారని, అంతేకాకుండా క్విక్ రియాక్షన్‌ఫోర్స్ బృందాలను వర్జీనియా హోటల్‌కేంద్రంగా ఏర్పాటుచేసారని, దేశ రాజధానిపై ఆయుధాలతోనే దాడికి సిద్ధం అయ్యారని ఆరోపించారు.

# చైనాలో మళ్లీ కొవిడ్ పంజా - జూన్ నాటికి వారానికి 6.5 కోట్ల కేసులు!

**బీజింగ్, మే 26:** కరోనా వైరస్ పుట్టినిల్లు చైనాలో మరోసారి కొవిడ్ మహమ్మారి కోరలు చాచుతోంది. కొవిడ్ కొత్త వేవ్ కారణంగా గత కొన్ని రోజులుగా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. జూన్ చివరి నాటికి ఈ తీవ్రత గరిష్ట స్థాయికి చేరి వారానికి 6.5 కోట్ల కొత్త కేసులు నమోదయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ మేరకు డ్రాగన్ దేశంలో కరోనా ఉధృతిపై అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువుడుతున్నాయి. ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా చైనాలో ఏప్రిల్ నుంచి రోజువారి కేసు సంఖ్య పెరుగుతోంది. మే చివరి నాటికి వారానికి 4 కోట్ల కేసులు నమోదయ్యే అవకాశముందని స్థానిక వైద్య నిపుణులు చెప్పినట్లు ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక జూన్ చివరి నాటికి వారానికి 6.5 కోట్ల మంది వైరస్ బారిన పడే ప్రమాదమున్నట్లు అంచనాలు వెలువడ్డాయి. 2022 డిసెంబర్‌లో చైనా జీరో కొవిడ్ విధానానికి స్వస్తి పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పలుమార్లు వైరస్ కొత్త వేవ్‌లు వచ్చినప్పటికీ ఈ స్థాయిలో ఉధృతి కనిపించడం ఇప్పుడేనని డ్రాగన్ వైద్య నిపుణులు చెబుతున్నారు. తాజా వైరస్ ఉధృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కొవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకు వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్‌ను మరింత వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. ఒమిక్రాన్ వేరియంట్లకు రోగనిరోధక శక్తిని ఏ మార్చే సామర్థ్యం ఉండటంతో ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎక్స్‌బిబి వేరియంట్లను ఎదుర్కొనే టీకాలను అభివృద్ధి చేస్తున్నామని చైనీస్ అంటువ్యాధుల నిపుణుడు జాంగ్ నన్షాన్ చెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 490, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,88,916

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే26:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 490 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,88,916కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,51,353మంది కోలుకోగా 5707 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,856చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

# కుట్ర రాజకీయాలను ఛేదిద్దాం
# వలెంటీర్ల పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు

## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అభివృద్ధిని కూడా పరుగు పెట్టిస్తున్నట్లు చెప్పారు. కానీ కొందరు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, వాటిని ఛేదిద్దామని పిలుపునిచ్చారు. అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని తెలుగుదేశం పార్టీ నేతలు.. ఇప్పుడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వాలెంటీర్లు నిస్వార్థ సేవకులని కొనియాడారు. దేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సరికొత్త విప్లవాన్ని సీఎం జగన్ సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీలు దోపిడి చేస్తే వైసిపి వచ్చాక సచివాలయ వ్యవస్థతో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని చెప్పారు.

# ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా
# సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం : హోంమంత్రి తానేటి వనిత

**విజయవాడ,మే26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని



రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు.శుక్రవారం అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో నిర్వహించిన పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆమె ఆత్మీయ స్వాగతం పలికారు.సభా కార్యక్రమానికి ఆయన చేరుకునే సందర్భంలో సీఎం జగన్‌కు ఆమె కొవ్వూరులో ప్రజలు అర్జీలదా ్వరా అడిగిన,తాను అభ్యర్థించిన పనులన్నింటిని వెంటనే అమలులోకి తీసుకుని వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.కొవ్వూరు సీఎం జగన్ పర్యటన విజయవంత కావడం, సభలో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ పర్యటన సందర్భంలో ఆయనను కలుసుకున్న బాధితులకు 24గంటల్లో చెక్కులు అధికార యంత్రాంగం ద్వారా పంపిణీ చేయించడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన విజ్ఞప్తిలో భాగంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.30కోట్లుతో పాటు మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, కొవ్వాడ కెనాల్ వద్ద కల్వర్ట, మూడు మండలాల్లో మూడు అంబేద్కర్ భవనాలు, ముస్లింలకు షాదీఖానా,ఎస్సీలకు కమ్యూనిటీ హాలు,కాపుల కల్యాణ మండపం నిర్మాణానికి హామీ ఇవ ్వడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత కృతజ్ఞతలు తెలిపారు,అభివృద్ధికి నేను అండగా ఉంటాను,
కార్యచరణకు మీరు శ్రద్ధ చూపండి,ప్రజలతో మమేకం కావాలని సీఎం జగన్ తానేటి వనితతో వ్యాఖ్యానించారు.
అమరావతిలో 51 వేలమంది పేదలకు లేఅవుట్లు కేటాయించడం ముదావహం అన్నారు. ఇంత పెద్ద వెంచర్ ఎక్కడా లేదన్నారు.ఒక్కసారి 51వేలమంది సుమారు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం సంతోషమన్నారు.మంత్రి కారుమూరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైవేపై ప్రమాదం
### -భార్య మృతి భర్తకు తీవ్రగాయాలు

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని విజయవాడ- హైదరాబాద్ హైవేపై కొనకంచి-చిల్లకల్లు మధ్య గౌరవరం గ్రామ సమీపంలో ఆగివున్న లారీని కారు ఢీకొనటంతో ఒక మహిళ మృతి చెందగా ఆమె భర్తకు తీవ్రగాయాలయ్యాయి. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం సమీపంలో శుక్రవారం ఈప్రమాదం జరిగింది. మంగళగిరి డిజిపి కార్యాలయంలో రిపోర్టర్ వింగ్‌లో పనిచేస్తున్న పోలంరాజు రాఘవేంద్రరావు, ఆయన భార్య లక్ష్మీ శైలజ కారులో విజయవాడవైపు వెళ్తుండగా ఆగివున్న లారీని కారు ఢీ కొట్టింది. దీంతో రాఘవేంద్రరావు భార్య లక్ష్మీ శైలజ అక్కడికక్కడే మృతి చెందింది. రాఘవేంద్రకు బలమైన గాయాలు కాగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం పోలీసులు అదనపు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## రైల్వే సిబ్బంది అప్రమత్తతో నాగర్ కోయిల్‌కు తప్పిన ప్రమాదం
### - హాట్ యాక్సిల్‌కు గురైన పాంట్రీ కార్ బోగీ - రైలు నుంచి బోగీ తొలగింపు

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే యాంత్రిక విభాగం సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద తీవ్రత, సంకేతాన్ని గుర్తించి పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. ముంబై నుంచి



గురువారం రాత్రి నాగర్ కోయిల్‌కు బయల్దేరిన నెంబర్ 16339 నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం ఉదయం గుంతకల్లుకు 10-25 గంటలకు రావలసి ఉంది. అయితే ఈ రైలుకు సంబంధిత పాంట్రీకార్ బోగీ (నెంబర్ యస్‌ఆర్ 181631)కి యాంత్రిక వభాగానికి చెందిన బోగీ చక్రాల వద్దగల యాక్సల్ బాక్స్ కవర్ కంట్రోల్ విరిగిపోయిన ఉన్న స్థితిలో ఉండటాన్ని గుర్తించిన రోలింగ్ ఎగ్జామినేషన్‌లో ఉన్న సిఅండ్‌డబ్ల్యూ విభాగం సిబ్బంది అప్రమత్తమైన వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అధికారుల బృందం, ప్రాథమిక విచారణ జరిపి చేసేదిలేక పాంట్రీకార్ బోగీని రైలు నుంచి తొలగించాలని నిర్ణయించి పాంట్రీకార్ బోగీని నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ నుంచి విడదీసి గుంతకల్లు యార్డులో ఉంచి రైలును సాగనంపారు. దీంతో నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 1:45 గంటలకు (2.20 గంటల ఆలస్యంగా) బయల్దేరి వెళ్లింది. ఏది ఏమైనా సి అండ్ డబ్ల్యూ విభాగం సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాద సంకేతాన్ని గుర్తించకపోయి ఉంటే పరిస్థితి తీవ్రత ఎలా ఉండేదో.

## నెలవారీ లక్ష్యంగా రహదారుల పనులు జరగాలి
### రేణిగుంట-నాయుడు పేట రోడ్డు విస్తరణ పనులు డిసెంబర్‌కు పూర్తి కావాలి

**తిరుపతిరూరల్, మే26 ప్రభాతవార్త:** రేణిగుంట - నాయుడుపేట జాతీయ రహదారి 57 కిలోమీటర్ల పనులు వేగవంతం చేసి, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో రహదారుల పురోగతిపై కలెక్టర్ వెంకటరమణారెడ్డితో కలిసి ఎన్.హెచ్ అధికారులతో కలిసి సమీక్షించారు. సి.ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారి పనులు నెలవారీ లక్ష్యం నిర్ధేశించుకుని పనులు పూర్తి చేయాలన్నారు. రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, నాయుడు పేట మధ్య పెద్ద జంక్షన్‌లు ఉన్నాయ



న్నారు. రైల్వేకి సంబంధించిన భూ సేకరణ చేపట్టాలని సూచించారు. వందే భారత్ రైల్ వస్తుందని, నడికుడి-శ్రీకాళహస్తి ఆలస్యం లేకుండా చేపట్టాలని, వెంకటగిరి, డక్కిలి భూసేకరణ పూర్తి చేయాలన్నారు. తిరుపతి- చెన్నై రైల్వే లైన్ రేణిగుంట బై పాస్ అవార్డు పాస్ కావాలని, త్వరగా పనులు పూర్తి కావాలని సూచించారు. కడప-రేణిగుంట భూసేకరణ, పర్యావరణ అనుమతులు పూర్తయిందని, అవార్డు అనుమతులు పూర్తి కానున్నాయని తెలిపారు. మదనపల్లి-పీలేరు రహదారుల పనులు జరుగుతున్నాయని, పీలేరు-కాలూరు అటవీ అనుమతులు రావాలని, అవసరం లేనిచోట పనులు వేగవంతం చేయాలన్నారు. సి.మల్లవరం-గాజులమండ్యం 17 కిలోమీటర్ల రోడ్డు పెండింగ్ లేకుండా 6లైన్ల కలపడానికి ప్రతిపాదనలు కావాలని, అప్పుడే చిత్తూరు-నాయుడుపేట పూర్తయినట్లు ఉంటుందన్నారు. కృష్ణపట్నం పోర్టు ప్రస్తుతం ఒక రహదారి మాత్రమే ఉందని, 2,3,4 ప్యాకేజీతో 4రహదారులు రానున్నాయని, నెల్లూరు ఒక పెద్ద పోర్టు సిటీ కానున్నదని తెలిపారు. గాజులమండ్యం-చెన్నై కూడా రహదారి 6లైన్‌కు వెళ్లాల్సి ఉందన్నారు. మల్లవరం, విద్యానికేతన్ ఆర్ అండ్ బి పనులు పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఇన్‌చార్జి జె.సి.శ్రీనివాసరావు, జాతీయ రహదారుల పి.డి.లు వెంకటేశ్వర్లు, దేవేస్ గోయల్, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని, రైల్వే ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## బెంగళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలో భద్రతా పనులు
### - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలో యలహంక-ధర్మవరం సెక్షన్‌లో, ఉమ్మడి అనంతపురం జిల్లాలోనిరంగేపల్లి రైల్వే స్టేషన్‌లో రైల్వే, రోడ్డు భద్రతా పనులు యుద్ధ ప్రాతిపాదికన జరుగుతున్నాయి. దీంతో బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి అనంతపుంర జిల్లాలోని పెనుకొండ రైల్వేస్టేషన్‌ను బైపాస్ చేస్తూ మడకశిర-సోమందేపల్లిలకు వెళ్లే రోడ్డు మార్గాన్ని అనుసంధాన పరుస్తు నైరుతి రైల్వే, బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్‌లోని రంగేపల్లి రైల్వే స్టేషసన్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న రైల్వే, రోడ్డు అండర్ పాస్ (ఆర్‌యుబి) నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నందున బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్లు నిర్ణీత సమయంకంటే తీవ్ర ఆలస్యంతో తిరుగుతున్నాయి.

# జాతీయ ఖోఖో పోటీలలో ఆంధ్ర జట్టు సత్తా చాటాలి



### - అంతర్‌జాతీయ పోటీల నిర్వహణకు సహకరిస్తాం
### - పంగులూరుకు స్టేడియం మంజూరు చేయిస్తా
### - కోకోకు పంగులూరు పుట్టినిల్లు
### - క్రీడల మంత్రి రోజా

**ప్రభాతవార్తప్రతినిధి,ఒంగోలు** కోకో క్రీడకు పంగులూరు పుట్టినిల్లులాంటిదని రాష్ట్ర క్రీడల శాఖామంత్రి ఆర్‌కె రోజా అన్నారు. శుక్రవారం రాత్రి అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగులూరు మండల కేంద్రంలో జాతీయ కోకో పోటీలలో పాల్గొనే క్రీడా కారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం మాగుంట సుబ్బరామిరెడ్డి, బాజీ నారాయణమ్మ జూనియర్ కళాశాల అవరణలో 37వ జాతీయ క్రీడలకు ఎంపికైన రాష్ట్ర పురుషుల జట్టు కోచింగ్ క్యాంపును రాష్ట్ర కీడాసాధికార సంస్థ, రాష్ట్ర కోకో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సందర్భంగా నిర్వహించన సభలో మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ కోకో క్రీడను జె.పంగులూరు ప్రాంతంలో ఆదరిస్తున్న తీరును ఆమె అభినందించారు. ఈ క్రీడలో ప్రతిభ కనపరిచిన వారిలో 100మందికి పైగా ఉన్నతస్థాయిలో ఉద్యోగాలలో స్థిర పడ్డారంటే ఆ క్రీడకు వున్న ప్రాధాన్యత ఎమిటో అర్థమౌతుందన్నారు. పంగులూరుకు మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని జాతీయ స్థాయిలో గోవాలో జరిగే కోకో పోటీలలో ఆంధ్ర జట్టు తన సత్తా చాటాలని ఆమె ఆకాంక్షించారు.
ఆక్టోంబరులో పంగులూరులో నిర్వహించే అంతర్‌జాతీయ కోకో పోటీలకు సహకారం వుంటుందని మంత్రి వెల్లడించారు. పంగులూరులో తనకు లభించిన ఆదరణ చేస్తే పుట్టినింట తనకు లభించిన అదరణగా భావిస్తున్నానని ఆమె అన్నారు. పంగులూరు అంటే కోకోకు పుట్టినిలులాంటిదని ఇక్కడ తనకు లభించిన ఆదరణ మనస్సుకు హత్తుకుందన్నారు. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్నానని పంగులూరు లభించిన ఆదరణ తాను ఎన్నటికీ మరువ లేనినని అన్నారు. ముందుగా పంగులూరు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు చిన్నారులు ఘనంగా స్వాగతం. ముందుగా క్రీడాకారులను పరిచయ చేసుకుని క్రీడా జ్యోతిని వెలగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ కోకో క్రీడకు జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. రాష్ట్ర కోకో అసోసియేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ పంగులూరులో కోకో క్రీడా పరంగా 200 శిక్షణ కార్యక్రమాలు జరిగాయని జాతీయ అంతర్‌జాతీయంగా 10 పర్యాయాలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయని పంగులూరు ప్రాంత వాసులు కోకో ఇసు్తన్న సహకారాన్ని మరువలేనిదన్నారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోకో క్రీడకు అందిస్తున్న ఆదరణ, సహకారంఅభినందనీయమని అన్నారు. ముందుగా పంగులూరు పర్యటనకు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మంత్రి స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచుగరటయ్య, బాచిన చెంచు ప్రసాద్, రాష్ట్ర కోకో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, ఎస్‌టిపి సి.ఇ.ఒ. పల్లవి, ఆర్‌డిఒ సరోజిని, స్పోర్ట్ అథారటీ చైర్మన్ కె. హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి కాశి రెడ్డి, ఎంపిపి పి. నాగమ్మ, జడ్‌పిటిసి రాయని ప్రమీలా నాగేంద్రమ్మ, రాయని వెంకటసుబ్బారావుతోపాటు పలువురు మండల అధికారులు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు, కోకో క్రీడాకారులు, క్రీడా అభిమానులు, పాల్గొన్నారు.

# సిఎం ప్రసంగం తర్వాత రోడ్లపైకి వచ్చిన అమరావతి రైతులు
### జై జగన్ అంటూ నినాదాలు చేసిన వైఎస్సార్సీ అభిమాని పై దాడి



**తుళ్లూరు, మే26, ప్రభాతవార్త:** అమరావతిలో సీఎం జగన్ పర్యటనను నిరసిస్తూ అమరావతి రైతులు గ్రామాల్లో నల్ల రిబ్బన్లు ధరించి, నల్ల బూరలు ఎగురవేశారు. అమరావతి పరిధిలో జరగుతున్న శిబిరాల నుంచి రైతులు బయటకు రాకుండా పోలీసులను మోహరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటపాలెం ఇళ్ల పట్టాల పంపిణీ సభలో ప్రసంగం పూర్తవగానే అమరావతి రైతులు తుళ్లూరు శిబిరం వద్ద ఆందోళనకు దిగారు. రహదారి పైకి రాగా పోలీసులకు రైతులకు వాగ్వాదం జరిగింది. రైతులు రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. అదే రహదారి వైపు వివిధ మండలాల నుంచి తరలివచ్చిన లబ్ధిదారులు వందలాది బస్సులు సభ ముగించుకుని వస్తుండడంతో పోలీసులు వాహనాలను కొద్దిసేపు నిలిపివేశారు. అదే సమయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కారు అటువైపు వెళుతుండగా ప్రభుత్వానికి, రైతులను వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. లాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమాని వెంకటపాలెం సభ నుంచి వెళుతూ తుళ్లూరు సెంటర్‌లో ఆగి జై జగన్ అంటూ నినాదాలు చేయడంతో ఆవేశంలో అమరావతి రైతులు అతనిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. పోలీసులు అక్కడే ఉండడంతో అతన్ని వెంటనే అదుపులోకి తీసుకుని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సభకొచ్చిన బస్సులు వెళుతున్నంతసేపు రైతులు రహదారి పక్కనే ఉండి సీఎం గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

## రైతు భరోసా కింద ఈ యేడాది తొలి విడతలో రూ.3,934.25కోట్లు కేటాయింపు
### - ఈ నెల 30న పత్తికొండలో రైతుల ఖాతాలకు జమచేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే26,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు భరోసా-ప్రధాని కిసాన్‌సమ్మాన్ కార్యక్రమం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయాధారులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం సన్నద్ధమైంది. రైతులకు పెట్టుబడి సాయంగా విడుతల వారిగా ప్రభుత్వం రూ.13500లు అందిస్తోంది.ఇందులో ఖరీఫ్ సీజన్‌లో రూ.7500లు,రెండో విడుతగా అక్టోబరులో 4000లు,మూడో విడుతగా జనవరిలో రూ.2000లు అందజేస్తుంది.ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభానికి ముందే తొలివిడుత రూ.7500లను అందించేందుకు ఏర్పాట్లును ఏపీ ప్రభుత్వం చేసింది,ఇందులో భాగంగా రైతులకు ఈ నెల 30న కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ రైతులకు తొలివిడుత రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా,ఇటీవల అకాల వానలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని వారి,వారి ఖాతాల్లో నేరుగా జమచేస్తారు.ఈ ఏడాది తొలివిడుతలో 52.31 లక్షలమంది రైతులకు రూ.7500ల చొప్పున రూ.3,934.25 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమచేస్తారు.పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతు కుటుంబాలకు ఇన్‌పుట్ సబ్సీడీ వారి ఖాతాలకు జమచేస్తారు.అకాల వానలకు మార్చి,ఏప్రిల్,మే నెలల్లో 78,510 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి,వీటిలో 59,230 ఎకరాల్లో వ్యవసాయ పంటలు,19,280 ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉన్నాయి.ఈ పంటలకు సంబంధించి నష్టపోయిన 48,032 మంది రైతులకు రూ.46.39 కోట్ల పంట నష్ట పరిహారాన్ని ఈ నెల 30న సీఎం జగన్ జమ చేయనున్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రాజెక్ట్ పవర్ సమావేశం

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాతువార్త' :** విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం విజయవాడ గుంటూరు మచిలీపట్నం ఒంగోలు అండ్ నరసరావుపేట రీజియన్‌లకు ప్రాజెక్ట్ పవర్ సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఉనికిని విస్తరించడానికి ఎంచుకున్న ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రాధాన్యత బ్యాంకుగా మారాలనే ధైర్యమైన ఆశయాన్ని బ్యాంక్ ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా 126 జిల్లాలను కవర చేస్తూ ప్రాజెక్ట్ పవర్ బ్యాంకుల వ్యాపారంలో ఆధిపత్యాన్ని సృష్టించే అధిక సామర్థ్యం ఉన్నట్లు గుర్తించబడింది. 2024 మార్చి 31కి 21.50 ట్రిలియన్ల గ్లోబల్ వ్యాపారాన్ని సాధించి, 3వ అతిపెద్ద పిఎస్‌బి'గా అవతరించాలనే బ్యాంకుల జంట ఆకాంక్షను నెరవేరుస్తుంది. ప్రాజెక్ట్ పవర్‌కి ఊతమివ్వడానికి ఆశావహ జిల్లాల సిబ్బందిని చేరుకోవడానికి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఈవో / ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు / సిజిఎంల అధ్యక్షతన పవర్ కాన్‌క్లేవ్‌లు 15 మరియు 26 మే, 2023 నుండి 34 వేరు వేరు ప్రదేశాల్లో షెడ్యూల్ చేయబడ్డాయి. అందులో బాగంగా విజయవాడ జోన్‌లో రెండు సమావేశాలు షెడ్యూలు చేయబడ్డాయి. మొదటి సమావేశం ఈ నెల 19న తిరుపతిలో ఎండి అండ్ సిఈవో ఏ మణిమేఖలై అధ్యక్షతన, రెండవ సమావేశం విజయవాడలో లాల్ సింగ్, సిజిఎమ్‌హెచ్‌ఆర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడమైనది. కార్యక్రమానికి జోనల్ హెడ్ నవనీత్ కుమార్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు, విజయవాడ, గుంటూరు,
మచిలీపట్నం, ఒంగోలు అండ్ నరసారావుపేట రీజనల్ హెడ్‌లతో పాటు డివై రీజనల్ హెడ్‌లు మరియు అన్ని బ్రాంచ్ హెడ్‌లు ఆస్పిరేషనల్ శాఖల అధిపతులు శుక్రవారం కన్వెన్షన్ హాల్లో జరిగిన పవర్ కాన్‌క్లేవ్‌కు హాజరయ్యారు.

## జమ్మూలో శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణకు రండి
### - లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్రమంత్రికి టిటిడిచైర్మన్ ఆహ్వానం



**అమరావతి, మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయ మహా సంప్రోక్షణకు హాజరురావాలని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు టిటిడిచైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆహ్వానించారు. శుక్రవారం ఢిల్లీలో చైర్మన్ వీరిని కలిసి మహాసంప్రోక్షణ ఆహ్వాన పత్రిక అందజేశారు.. జూన్ 3 నుంచి 8 వరకు జమ్మూశ్రీవారి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారికి వివరించారు.. జూన్ 8న మహాసంప్రోక్షణ నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్టు చైర్మన్ వైవిసుబ్బారెడ్డి తెలిపారు.. అనంతరం వీరిద్దరినీ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## 'మా' సభ్యత్వం రద్దుపై న్యాయపోరాటం
### సినీనటి కరాటే కల్యాణి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ తీసుకున్న నిర్ణయంపై న్యాయపోరాటం చేయాలని సీనియర్ నటి కరాటే కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడినందుకే తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుండి సస్పెంచ్ చేశారని ఆరోపించారు. షోకాజ్ నోటీస్ ఇచ్చిన తర్వాత తన తరుపు న్యాయవాదితో వివరణ ఇచ్చానని తెలిపారు. ఇక ఎన్టీఆర్ విగ్రహం విషయమై తాను వేసిన పిటీషన్‌కు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కారణం లేకుండా సస్పెండ్ చేయడంపై న్యాయపోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

## అంతర్వేది సముద్రంలో ఇద్దరు మునక
### - ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**సఃనేటిపల్లి, మే 26,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఃనేటి మండలం అంతర్వేది బీచ్‌లో విషాదం నెలకొంది. సముద్రంలో గల్ల ంతైన బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లిన బెల్ల ఒకొండ జ్యోతి ప్రయత్నించగా ఇద్దరు సముద్రంలో నీట మునిగి కొట్టుకుపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిలా సఃనేటిపల్లి మండలంలోని అంతర్వేది పల్లిపాలెం గ్రామంలోని సముద్రం వద్ద అన్నాచెల్లెల గట్టు సముద్రతీరంలో బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లిన పశ్చిమగోదావరి జిల్లా విస్సాకోడేరు గ్రామానికి చెందిన బెల్ల ఒకొండ జ్యోతి (20) మృతిచెందగా, మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన బాలుడు రాజీవ్ కుమార్(5) గల్లంతయ్యాడు. బాలుడు రాజీవ్‌కుమార్ (5) కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జ్యోతి మృతదేహం మాత్రం లభ్యమైంది. సరదగా గడపడానికి అంతర్వేది బీచ్‌కి వెళ్లిన కుటుంబ సభ్యుల్లో ఒకరి మరణం,మరొకరి గల్లంతుతో అక్కడ విషాదం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్, శ్రీలంక పౌరుడి అరెస్టు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేసేందుకు అడ్డా కోసం వెతుకున్న ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పో లీసులతో పాటు, సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 గ్రాముల మెపిడ్రోన్ అనే సింథటిక్ డ్రగ్‌ను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను నైజీరియన్ కాగా మరొకడు శ్రీలంక పౌరుడు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోగల ముంబ్రాలో వుంటున్న శ్రీలంక పౌరుడు సోహైల్ అహ్మద్ మహమ్మద్ హాసన్ షేక్ (40), నైజీరియాకు చెందిన చుక్వుమెక (35) (ఇతను నవీ ముంబాయిలోని కర్గర్‌లో వుంటున్నాడు)తో కలిసి కొంత కాలంగా పలు రకాల సింథటిక్ డ్రగ్స్‌ను అమ్ముతున్నారు. వీరిద్దరు థానే, ముంబాయిలో చిన్నపాటి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే తమ వ్యాపారాల్లో ఆశించినంత మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పి డ్రగ్స్ స్మగ్లర్లుగా మారారు. ఈ క్రమంలోనే తమకు పరిచయం వున్న డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్‌ను కొని వాటిని ఎక్కువ ధరకు ఇతరులకు అమ్మసాగారు. ముంబాయి సహా పలు ప్రాంతాలలో వీరు వీటిని అమ్ముతున్నారు. తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కు విస్తరించేందుకు నిర్ణయించిన వీరు కొద్ది రోజులుగా ఇందుకోసం కసరత్తులు చేశారు. ఇందులో భాగంగా మొదట చుక్వుమెక శుక్రవారం నాడు ఉదయం లక్డికాపూల్‌కు వచ్చి తన వద్ద వున్న 20 గ్రాముల మె ఫిడ్రోమ్ డ్రగ్స్‌ను విక్రయించేందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృ ందంతో పాటు సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు ఏకకాలంలో దాడిచేసి పట్టుకున్నారు.

## మొదటి రోజు ఐసెట్ పరీక్షలకు 92.5 శాతం హాజరు

### తెలంగాణలో 16 రీజనల్ కేంద్రాల్లో.. ఏపిలో 4 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షకు 92.92 శాతం విద్యార్థులు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించినట్లు ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కూడా రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షలకు 75,932 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొదటిరోజు మొదటి సెషన్‌కు 18,983 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 17,554 మంది.. రెండో సెషన్‌కు 18,985 మంది దరఖాస్తు చేసుకోగా.. 17,719 మంది పరీక్షకు హాజరయ్యారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.


ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆల్టో కారు ఇన్‌సెట్-వార్షిత (ఫైల్)

## ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు, కారు ఢీ

### చిన్నారిసహా ఇద్దరు మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**కొల్చారం, మే 26, ప్రభాతవార్త:** ప్రమాదాలకు నిలయంగా మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారికి రోజురోజుకు రక్తసిక్తం అవుతుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం సమీపంలోని జైన దేవాలయం ముందు మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు అదుపు తప్పి శుక్రవారం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో అభం శుభం తెలియని తొమ్మిది నెలల చిన్నారితో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీనరవ గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు, క్షతగాత్రులు అందా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కన్నీరు మున్నీరయ్యారు. మెదక్ రూరల్ సీఐ విజయ్, రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి, ఏఎస్ఐ తారాసింగ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ నాగరాజుగౌడ్ (30, టేక్మాల్ హర్షిత (9 నెలలు), టేక్మాల్ దుర్గాగౌడ్, టేక్మాల్ లావణ్య, టేక్మాల్ రామమ్మలు ఆల్టో కారులో శుక్రవారం ఉదయం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి విందు వేడులకలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కొల్చారం జైన దేవాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీఈసీ బస్సు అదుపుతప్పి బలంగా ఢీ కొట్టింది. ఇందులో నాగ రాజుగౌడ్, హర్షిత అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ రూరల్ సీఐ విజయ్ తెలిపారు.

## జూన్‌లో కొత్త కలెక్టరేట్లను ప్రారంభించనున్న కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో కొత్తగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను నిర్మిస్తున్నది. దీనిలో భాగంగా నిర్మాణాలు పూర్తి అయిన పలు కలెక్టరేట్లలో ఇప్పటికే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మరో నాలుగు జిల్లాల కలెక్టరేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జూన్ 4న నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, జూన్ 12న గద్వాల జిల్లా కలెక్టరేట్లను సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టరేట్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో పరిపాలనను ఆయా నూతన కలెక్టరేట్ల నుంచి ప్రారంభించేందుకు సిఎం కెసిఆర్ లాంచనంగా ఆయా రోజుల్లో శ్రీకారం చుట్టనున్నారు.

## రైతులకు 14వ విడత పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపధ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14 వ విడత నిధులను జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిఘా

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని స్థానిక సంస్థలకు కేంద్రం ఇస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తున్న తీరుతెన్నులపై నిఘా ఉంచనుంది. స్థానిక సంస్థలు ఆర్థిక సంఘం నిధుల ద్వారా జరిపే లావాదేవీలన్నింటినీ కేంద్ర వెబ్ సైట్ ఈ మార్కెట్ ప్లేస్ (జీఈఎం)లో పొదుపరచాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలతో పాటు, వాటి పరిధిలోని వివిధ శాఖలు, సంస్థలు ఈ పోర్టల్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతున్నాయి. ఈ విధంగానే ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు వంటి అవసరాలకు స్థానిక సంస్థలు వినియోగిస్తున్నాయి. తాజాగా అక్టోబరు నెల నుండి జీఈఎం పోర్టల్ ద్వారా కొనుగోళ్లు జరిగితే వాటి వివరాలు కేంద్రానికి చేరతాయి.

## ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

### పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి
### ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను చేపట్టాలని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్‌తో కలిసి ఎమ్మెల్సీ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.
అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నింటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పండిట్స్, పీఈటీలకు పదోన్నతులను కల్పించాలన్నారు. జీవో నంబర్ 317తో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఎయిడెడ్ టీచర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యాలు(కేజీబీవీ)ల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సర్వీస్ రూల్స్‌ను రూపొం దించాలన్నారు. హెల్త్ కార్డులతో ప్రతి ఆసుపత్రిలోనూ చికిత్స పొందేలా ఉత్తర్వులివ్వాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు బదలీలకు అవకాశం కల్పించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ స్కీమ్‌లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అవినాష్‌రెడ్డి తల్లి హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కడప ఎంపి అవినాష్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మిని మెరుగైన వైద్యం కోసం శుక్రవారం నాడు కర్నూలు నుంచి హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల ఏఐజి ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజుల నుంచి ఆమె కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఆమె ఆరోగ్యం కా స్త మెరుగడంతో శుక్రవారం నాడు వైద్యుల సూచనల మేరకు అవినాష్ రెడ్డి రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక అంబులెన్స్‌లో ఏఐజి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు వైద్యం కొనసాగుతోంది. కాగా తన తల్లివెంట అవినాష్ రెడ్డి కూడా హైదరాబాద్‌కు వచ్చారు.

**ఉస్మానియా ఆసుపత్రిలో అవినాష్‌రెడ్డి తండ్రికి చికిత్స**

ఇదిలా వుండగా మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా సిబిఐ అరెస్టు చేసిన తరువాత చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యం పాలవడంతో ఆయనను జైలు అధికారులు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా వుందని అధికారులు తెలిపారు.

## యూనివర్సిటీల్లోని పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించాలి

- సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతులు కల్పించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని శుక్రవారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో సుమారు 755 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లు పనిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఓయూలో 427 మంది, కాకతీయ వర్సిటీలో 180 మంది, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 28 మంది, తెలంగాణ యూనివర్సిటీలో 48 మంది, పాలయూరు యూనివర్సిటీలో 52 మంది, శాతవాహన వర్సిటీలో 20 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. వర్క్‌లోడ్ మరియు సరిపడా క్లాసులు లేవనే సాకుతో వీరిని పార్ట్‌టైమ్ ప్రాతిపదికనే కొనసాగిస్తున్నారని లేఖలో గుర్తు చేశారు. వాస్తవాన్ని పరిశీలిస్తే వివిధ విభాగాల్లో రెగ్యులర్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వల్ల వీరిపై తీవ్ర పనిభారం పెరిగింది తప్ప.. తగ్గలేదని తమ్మినేని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ లెక్చరర్లంతా ఉస్మానియా యూనివర్సిటీ రూపొందించిన సెలక్షన్ కమిటీ ద్వారా నియమించబడినందున తగిన అర్హతలన్నీ కలిగి ఉన్నారని తెలిపారు. కాబట్టి వారానికి 16 గంటల వర్క్‌లోడ్ ఉన్నచోట పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారందరికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతి కల్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

## నీతి ఆయోగ్‌ను బహిష్కరించడం మంచిది కాదు

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వివిధ అంశాలపై కేంద్రంతో విబేధించినా, నీతి ఆయోగ్ సమావేశాన్ని మాత్రం బహిష్కరించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి శుక్రవారం ఒక లేఖ రాశారు. ప్రజా స్వామ్యంలో భావ సారుప్యం కలిగిన రాజకీయ పార్టీఉ ఉంటాయని, అయినప్పటికీ పరిపాలన విషయంలో అవన్నీ రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రాలకు తమ పరిధిలోని విషయాలపై పూర్తి అధికారం ఉన్నా అవి స్వతంత్రంగా వ్యవహరించ లేవని చెప్పారు.
చాలా విషయాల్లో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడి పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రాల సమన్వయంతో దేశాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఫెడరల్ స్ఫూర్తితో గ్రామ స్థాయి నుండి అభివృద్ధి ప్రణాళికలు తదితర వాటిని తయారు చేయడం ఉంటాయన్నారు. అయితే గత కొన్ని ఏళ్లుగా సీఎం నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరు కాకపోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారానికి నీతి ఆయోగ్ ఒక వేదిక అని ముఖ్యమంత్రి బేషజాలకు పోయి రాష్ట్ర హితవును పణంగా పెడుతూ అటువంటి సమావేశాలను బహిష్కరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎల 27వ తేదీన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం హాజరై తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.

## బిసి కులగణనపై కేంద్రమంత్రులు జోక్యం చేసుకోవాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మే 26 ,ప్రభాతవార్త:** బిసి కులగణన చేపట్టాలని, 75కోట్ల మంది బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అందుకు కేంద్ర మంత్రులందరూ జోక్యం చేసుకోవాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని కిషన్‌రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లడుతూ కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా ఏరంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదని ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక సామాజిక రంగాల్లో కనీసప్రాతినిథ్యం లభించలేదన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కాబట్టి అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత ,శాంతి ఉంటుందన్నారు. అందుకే బిసిలకు రావాల్సిన వాటాకోసం మరోసారి దేశవ్యాప్తంగా అధ్యయం జరగాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలకు అన్నిరంగాల్లో సమానవాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని, స్వయానా ప్రధానమంత్రే బిసి అని కేంద్రమంత్రి వర్గంలో 27మంది బిసిమంత్రులు ఉన్నారన్నారు. అలాగే కేంద్రంలో బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతు పాత్రగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, నందగోపాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్, వరప్రసాద్, రాకేశ్, లలిత ముదిరాజ్ తదితరులు ఉన్నారు.


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## నేటి నుండి ఇ-గరుడ బస్సుల్లో స్నాక్స్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు బస్ టికెట్‌తో పాటు స్నాక్ బాక్స్‌ను ఇవ్వాలని టిఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ఇందు కోసం 30 రూపాయలను టికెట్ రేటులోనే కలిపి వసూలు చేయనున్నారు. తొలుత ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నుండి విజయవాడ మార్గంలో తిరిగే 9 ఈ గరుడ బస్సుల్లో దీన్ని శనివారం నుండి అమలు చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. స్నాక్ బాక్స్‌లో చిరుధాన్యాలతో తయారు చేసిన కారా, చిక్కి ప్యాకెట్లతో పాటు, మౌత్ ప్రెషనర్, టిష్యూపేపర్ ఉంటాయి. ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వినూత్నకార్యక్రమాల్లో భాగంగా స్నాక్ బాక్స్‌ను ప్రయాణీకులకు అందించాలని నిర్ణయించినట్లు సంస్థ ఎండి సజ్జనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్ఎండిఎ లీగల్ నోటీసులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ లీజు వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు బేషరతుగా 48 గంటల్లో మీడియా ముఖంగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఓఆర్ఆర్‌ను టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చారు. హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అంతర్జాతీయ బిడ్లు పిలిచి, వాటిలో ఎక్కువ కోట్ చేసిన ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చింది. ఈ వ్యవహారంలో అవకతవకలు ఉన్నాయంటూ రేవంత్ ఆరోపించారు. ఐఆర్‌బి ముందుగా చెల్లించాల్సిన 10 శాతం చెల్లించబోమని చెప్పిందని, రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్ ఆస్తుల్ని తెలంగాణ అమ్మేసుకుందంటూ నిరాధార ఆరోపణలు చేశారు. ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్ఎండిఏ పేర్కొంది. ఓఆర్ఆర్‌పై చేసిన ఆరోపణలకు బేషరతుగా మీడియా ముందు బహిరంగ క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,212పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3443మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,89,12,189 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,40,007 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 20మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 94కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 5 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.


సమావేశంలో మాట్లాడుతున్న జయశేఖర్, విగ్రహ శిల్పి పట్టాభి వర్మ తదితరులు

## ఎన్టీఆర్ విగ్రహపర్పాటుపై ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు

### కోర్టు అనుమతి పొందాకే ఏర్పాటు చేస్తాం

### తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్‌బండ్ వద్ద కోర్టు అనుమతి పొందిన తర్వాతే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా )మాజీ అధ్యక్షులు,ఎన్నారై తాళ్లూరి జయశేఖర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. తానా అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో ఖమ్మం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. విగ్రహం ఏర్పాటులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని , దానవీర శూర కర్ణ సినిమాలో ఎన్టీఆర్ రూపాన్ని విగ్రహంగా చేయించామన్నారు. అది శిలాఫలకంపై కూడా స్పష్టంగా లింంచామన్నారు.మూడేళ్ల క్రితమే విగ్రహాన్ని పెట్టాలనుకున్నామని ఈమేరకు మంత్రి పువ్వాడ అజయ్‌తో చర్చించి దాతల సహాయంతో విగ్రహాన్ని పూర్తి చేశామన్నారు. అయినప్పటికీ ఇటీవల కొంతమంది విగ్రహ రూపంపై అభ్యంతరం చెప్పడం వల్ల శ్రీకృష్ణుడి రూపం లేకుండా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో విగ్రహ శిల్పి పట్టాభి వర్మ, దొడ్డి రవి, ఉప్పలపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల టిజిటి పోస్టుల దరఖాస్తుకు నేడు తుది గడువు

### గడువు పొడిగించాలంటున్న అభ్యర్థులు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి నేటి(శనివారం)తో గడువు ముగియనుంది. గత నెల 28 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. వివిధ గురుకులాల్లోని వివిధ రకాలైన 9210 పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో అత్యధికంగా 4006 పోస్టులున్న టీజీటీ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. దరఖాస్తు గడువు మే 27(శనివారం)తో ముగియనుంది. అయితే ఎక్కువ పోస్టులు ఉండటంతోపాటు.. ఈ పోస్టులకే ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్టు ఇటు నిరుద్యోగులు, అటు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మిగిలిన 8 పోస్టులకు సంబంధించిన దరఖాస్తు గడువు ముగిసింది. నేటితో టీజీటీ పోస్టులకు దరఖాస్తు గడువు కూడా ముగియనుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున దరఖాస్తు చేసుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

## రైతుకు అందుబాటులో వానకాలం విత్తనాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజనులో రైతులకు సరఫరా చేసే విత్తనాల ధరలను తెలంగాణ రాష్ట్ర విత్తనాల సంస్థ ఖరారు చేసింది. వానాకాలం సీజనుకు గాను 15 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెచ్చింది. 25 కేజీల ప్యాకింగ్‌తో విత్తన బస్తాలను అందించనున్నారు. ఇందులో ఉమ రకం వంగడం గత సీజన్ నుండే రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. కేఎన్ఎం 1638 రకం వంగడం ఈ సీజన్‌లో మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇది 125 రోజులోలన దిగుబడి వచ్చే సన్నరకం వరి ప్రయోగాత్మక సాగులో మంచి ఫలితాలు రావడంతో పూర్తిస్థాయి సాగు కోసం రైతులకు సరఫరా చేయనున్నారు. ఇక పప్పు దినుసుల విత్తనాలు 4 కేజీల బస్తాల్లో లభ్యమవుతాయని ప్రకటించింది. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 65 శాతం రాయితీ ఇస్తున్నాయి. వరి, కంది, పప్పు దినుసులు, మొక్కజొన్న, కుసుమ, నువ్వుల విత్తనాలను ఎటువంటి రాయితీ లేకుండానే పూర్తి ధరతో విక్రయించనున్నారు. కాగా వరి, మొక్కజొన్న, పప్పుదినుసులు, నువ్వులు తదతర విత్తనాలను నేరుగా డీలర్ గుర్తింపు ఉన్న ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, అగ్రోస్ సంస్థల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచుతోంది.

## దేశ చరిత్రలో తొలిసారి.. రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

### 893.08 మిలియన్ టన్నుల వెలికితీత
### 2023-24లో 1,012 మిలియన్ టన్నుల లక్ష్యం
### 106 గనుల వేలం బిడ్‌లకు జూన్ 27 వరకూ గడువు పెంపు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగింది. 2022-13 ఆర్థిక సంవత్సరంలో 47 శాతం పెరుగుదలతో 893.08 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఇది దేశ చరిత్రలో అత్యధికమని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక గత తొమ్మిదేళ్లలో దేశ మొత్తం బొగ్గు ఉత్పత్తి 45.37 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇక తుది కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 1012 మిలియన్ టన్నులుగా నిర్ధారించింది. నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించడం ద్వారా మొత్తం బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త వాటికి బిడ్లను అహ్వానించనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ప్రక్రియ కొనసాగుతుండగా 2022-23 సంవత్సరంలో 33.224 టన్నుల క్యుములేటివ్ పీక్ రెటెడ్ కెపాసిటీ (పిఆర్‌సి) కలిగిన మొత్తం 23 బొగ్గు గనుల కోసం ఒప్పందాలను కుదుర్చుకుంది.
మరోపక్క 6వ రౌండ్ వాణిజ్య వేలానికి వచ్చిన మంచి స్పందనను పరిగణనలోకి తీసుకుంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య మైనింగ్ కోసం 25 బొగ్గు గనులను కేటాయించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కాగా బొగున మంత్రిత్వ శాఖ 7వ రౌండ్ వాణిజ్య బొగ్గు వేలం కింద బిడ్‌లను సమర్పించేందుకు చివరి తేదీని జూన్ 27వ తేదీ వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసకుంది. ఈ తాజా రౌండ్ వేలంలో బ్లాక్‌లో ఉంచబడిన 106 బొగ్గు గనుల కోసం బిడ్‌లను సమర్పించడానికి ఈ నే 30వ తేదీగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అధిక సంఖ్యలో బిడ్డర్లు నుండి వచ్చిన అభ్యర్థనల దృష్ట్యా వీటి బిడ్లు దాఖలు చేసేందుకు చివరి తేదీని మరో 28 రోజుల పాటు పొడిగించింది. అయితే ఇప్పుడు 7వ రౌండ్ వేలం కోసం బిడ్ సమర్పణకు చివరి తేదీ ఈ నెల 30వ తేదీతో ముగిస్తుండగా, దీన్ని జూన్ 27వ తేదీ వరకూ పొడిగించినట్లు బొగున మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 540 మిలియన్ టన్నుల వార్షిక (ఎంటిపిఎ) క్యుములేటివ్ పీక్ రేటెడ్ కెపాసిటీతో ఇప్పటి వరకూ 133 గనులను కేటాయించడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో క్యాప్టివ్, వాణిజ్య గనుల నుండి 162 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా చేసుకున్న వెల్లడించింది.

# ఐఐఎఫ్‌ఏ అత్యున్నత పురస్కారం



గ్రాండ్ ఇంటర్నేషనల్ ఇండియన్‌ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్‌ఏ అవార్డులు)కు రంగం సిద్ధమైంది... ఈ మెగా మూవీ వేడుక 23వ ఎడిషన్ మే 26,27 తేదీల్లో అబుదాబి లోని యాస్ ఐలాండ్‌లోని ఎతిహాద్ ఎరీనాలో గ్రాండ్ లెవల్లో స్టార్ట్ కాబోతోంది. హిందీ సినిమా స్టార్లు అభిషేక్ బచ్చన్, విక్కీ కౌశల్ ఈఏడాది ఈవెంట్‌కు హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు.. అబుదాబిలో తెల్లవారుజామున జరిగిన కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్‌లో,ఐఐఎఫ్‌ఏ మేనేజ్‌మెంట్‌తో పాటు అడ్వైజరీ బోర్డు సభ్యులు, దిగ్గజ నటుడు, దర్శకుడు కమల్ హాసన్‌కు భారతీయ సినిమాలో ఐఐఎఫ్‌ఏ అత్యుత్తమ విజయ పురస్కారం అంద జేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసింది.. 2023 ఏడాది తమిళ, భారతీయ సినిమాలస్థాయిని మరింతగా పెంచటంలో కమల్‌హాసన్ చేసిన కృషికి ఈ అవార్డును అందజేస్తున్నారు.. ప్రస్తుతం కమల్‌హాసన్ , శంకర్ గ్రాండ్ లెవల్లో తెరకెక్కి స్తున్న భార తీయుడు-2లో నటిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అందరిలో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి సాంగ్ రిలీజ్


చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' సినిమాలో సరికొత్తగా అలరించనున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ ఏడాది



జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో భారీస్థాయిలో విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి ఊపిరే.. అంటూ సాగే మూడవ పాటను విడుదలచేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కథానాయికగా హీరోకి ఉన్న ప్రేమను తెలిపేలా ఎంతో అందంగా ఈపాట ఉంది.. అద్భుతమైన సాహిత్యం ఆకట్టుకుంది.. హీరో, హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.. రొమాంటిక్ యాక్షన్ రైడ్‌ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ నమ్మకంగా తెలిపారు..

# పర్ఫెక్ట్ స్పై థ్రిల్లర్ 'గ్రే'

అరవింద్ కృష్ణ, ఆలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రే'... రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి. పతాకంపై ప్రొడక్షన్ నెం1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ మూవీ మే 26న ప్రేక్షకులముందుకు వచ్చింది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12 మంది న్యూక్లియర్‌సైంటిస్టులు కనపడకుండా పోయారని, ఇలా గతంలో కూడ చాలా సార్లు జరిగిం



దన్నారు.. వీటన్నింటికికీ కారణం ఏంటంటే ఫారిన్ ఇంటెలిజెన్స్ ఏజన్సీస్ వారుచాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్ అందులోనుంచి పుట్టిన ఐడియానే గ్రే మూవీ అన్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్నచిత్రమన్నారు. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేయటం జరిగిందన్నారు. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడ అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయని, అదే ఈ స్పై డ్రామా అన్నారు. ఈచిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత కిరణ్ కాళ్లకూరి తదితరులు మాట్లాడారు.

# 'ప్రియమైన ప్రియ' ట్రైలర్, ఆడియో

గోల్డెన్ గ్లోరి బ్యానర్‌పై అశోక్‌కుమార్ , లీషా ఎక్లెయిర్స్ హీరోహీరోయిన్లుగా ఎజే సుజిత్ దర్శకత్వం వహించిన చిత్రం ప్రియమైన ప్రియ.. ఎజె సుజిత్, ఎ బాబు నిర్మించిన ఈచిత్రం ట్రైలర్, ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వమించారు. ప్రముఖ సంగీత దర్శకుడు దేవా కుమారుడుశ్రీకాంత్ దేవా ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఆయనకు ఇది 100వ చిత్రంకావటం విశేషం.. తెలుగుఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బసిరెడ్డి, నిర్మాతల మండలి



అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నిర్మాత ఎంఆర్ చౌదరి వడ్లపట్ల హాజరయ్యారు.. సిహెచ్ సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వహణలో రూపొందిన ఈచిత్రాన్ని మన స్ట్రీన్ మ్యాక్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా థియేటర్లలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. హీరో అశోక్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక మంచి సైకో థ్రిల్లర్ అన్నారు. ఇందులో తాను హీరోగా నటిస్తున్నానని తెలిపారు.. హీరోయిన్ లీషా మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.




# సూపర్‌స్టార్ మాటలతో మరింత ఉత్సాహం

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి చేసిన మరో ఆసక్తికరమన చిత్రం 'మేమ్ ఫేమస్'.. సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలోనటించారు.. మణి ఏగుర్ల , మౌర్యచౌదరి, సార్య, సిరి రాసి నటించారు.. అనురాగ్‌రెడ్డి, చంద్రు మనోహరన్ నిర్మించారు. శుక్ర వారం ఈచిత్రం విడుదలైంది.. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, నా జీవితంలో చాలా మిరాకిల్స్



చూశానని, పరిశ్రమకి చదువుని పట్టుకొని వచ్చానన్నారు. ఈచిత్రంలో అందరూకొత్తవాళ్లు నటించారన్నారు.. అందరూ మీకు గుర్తుండిపోతారన్నారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబుగారి స్ఫూర్తితోమంచి సినిమాను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. మాకు సపోర్ట్‌చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. అందులో అందరూ కుర్రాళ్లచేశారన్నారు.కార్యక్రమంలో సుమంత్ ప్రభాస్, శరత్‌చంద్ర, ,చంద్రు మనోహర్, సార్య, సిరి రాసి తదితరులు మాట్లాడారు.

# '2018' సక్సెస్ సెలబ్రేషన్స్

మలయాళం మూవీ '2018' కేరళలో మే5న విడుదలైంది.. విడుదలైన పదిరోజుల్లో వసూళ్లు వందకోట్లు దాటేశాయి.. నేటికి వసూళ్లు రూ.140 కోట్లకు చేరింది.. దేశవ్యాప్తంగా వసూళ్ల సంచలనం సృష్టిస్నుత్న 2018 ఇతర భాషల్లో విడుదలైంది.. తెలుగులో ప్రముఖ నిర్మాత బన్నీవాసు విడుదల చేశారు.. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదల్ని, ఆ వరదల్లో బాధితులు ప్రాణాల కోసం వాళ్లు చేసిన పోరాటాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రానిన రూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లేతోపాటు హార్ట్‌టచింగ్ సీన్స్, యాక్టర్స్ పెర్ఫామెన్స్ త్రి ఒక్కరినీ ఆకట్టుకుంది.. టోవినో థామస్ మరోసారిఈసినిమాలో తన పాత్రలో జీవించాడనే ప్రశంసలు వస్తున్నాయి.. ఈచిత్రం తెలుగులో సూపర్‌హిట్స్ కావటం కావటం వల్ల గీతా ఆర్ట్స్‌లో సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంశీ, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాన్స్‌కు తీపి కబురు!



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓమూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకుంది. జూన్ నుంచితదుపరి షెడ్యూల్ షూటిం గ్ స్టార్ట్ అవుతుందని తెలిసిది. పల్నాడు బ్యాక్‌డ్రాప్ లో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాస్ టచ్‌లో కథ ఉంటుందని తెలిసింది.. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌ను మే 31న రిలీజ్ చేస్తారని ప్రచారం జరుగు తున్న విషయం విదితమే.కాగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా టైటిల్‌ను ఆవిష్కరిస్తారని అంటున్నారు. దీనిపై యూనిట్‌క్లారిటీ ఇచ్చిది.. ఒకపోస్టర్ వేసి మరీ టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించింది.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ట్విట్టర్ ద్వారా టైటిల్ రివీల్ గురించి అప్‌డేట్ ఇచ్చారు.. మే 31న డైరెక్టుగా బిగ్‌స్క్రీన్‌పై టైటిల్ ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించారు.. ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు..బాలీవుడ్ సీనియర్ స్టార్ భామ కాజోల్ కీలకపాత్రలోకన్పించనున్నారని టాక్ విన్పిస్తోంది.. పాన్‌ఇండియా స్థాయిలో సూపర్‌స్టార్ మహేష్ నుంచి రాబోతున్న తొలిచిత్రం ఇదే కావటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# చాలా హ్యాపీగా ఉంది: కీర్తిసురేష్



కీర్తి సురేష్.. తెలుగు చిత్ర పరిశ్రమలోస్టార్ నటిగా మంచి సక్సెస్‌లతో రాణిస్తోంది.. ఇటీవల నానితో కలిసి 'దసరా' చిత్రంలో అలరిం చిన సంగతి తెలిసిందే..ఇపుడతామె పలు ప్రాజెక్టు లతో బిజీగాఉంది.. తాజాగా ఆమె సోదరి రేవతి సురేష్ దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. తన సోదరి దర్శకత్వం వహిస్తున్న థాంక్యూ షార్ట్‌ఫిల్మ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కీర్తి సురేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది.. ఈ స్వీట్ షార్ట్‌ఫిల్మ్ థాంక్యూ కి నా సోదరి దర్శకురాలిగా ఎట్టకేలకు అరంగేట్రం చేయటం చాలా సంతో షంగా ఉందని పేర్కొంది.. రేవతి నీకు చాలా లవ్ మరియు హగ్స్ పంపుతున్నాను అంటూ.. ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోది.. ఈ షార్ట్‌ఫిల్మ్ విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.

# 'నేను స్టూడెంట్ సార్' సెన్సార్ కంప్లీట్



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తాజా చిత్రం నేను స్టూడెంట్ సార్.. ఈ చిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్ థ్రిలర్‌గా తెరకెక్కింది.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.. సెన్సార్ బోరుడ యూబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రంలో గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..



# 'ది కేరళ స్టోరీ' రికార్డుల వర్షం!



చిన్నచిత్రంగా 'ది కేరళ స్టోరీ' థియే టర్లలో విడుదలై సంచనల విజయం నమోదు చేసింది. కంటెంట్ బాగుంటే, ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని మరోసారి ఈచిత్రం నిరూపిం చింది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద సూపం స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈ చిత్రం తాజాగా మరో రూ. 3.10 కోట్ల వసూళ్లను రాబట్టింది.. దీంతో ఈసినిమా ఇప్పటి వరకు 213.47 కోట్ల వసూళ్లకు చేరుకుంది.. ఫిమేల్ లీడ్‌తో ఈ తరహా సినిమా వసూళ్లు రాబట్టటం పట్ల యూనిట్ సంతోషం వ్యక్తంచేసింది.. ఈ తరహా చిత్రం 200 కోట్ల క్లబ్‌లోకి చేరటం ఇదే తొలిసారి.. లాంగ్‌రన్‌లో ఈచిత్రం మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.. సుదిప్తో సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రంలో ప్రముఖ హీరో యిన్ ఆదాశర్మ, సిద్ధి ఇర్నానీ కీలకపాత్రల్లో నటించారు.

# సోషల్ మీడియాలో కల్లోలం!

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇండస్ట్రీలో సొంతగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతుందనే సంగతి తెలిసిందే.. నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునే క్యారెక్టర్లను మాత్రమే ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. సినిమాలో ఒకింత మామూలుగా కన్పించే ఈ అందాల భామ సోషల్ మీడియాలో మాత్రం మరోస్థాయిలో కల్లోలం సృష్టిస్తూనే ఉంటోంది.. ఫ్యాన్స్‌కు దగ్గరయ్యేలా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.. తన ఫొటోలను షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లోనే జాక్వీకి 21.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.. అందుకే వారిని మెప్పించేలా ఎపుడూ కొత్తకొత్త ఫొటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా సాగర కన్య మాదిరి మెరిసిన అందంతోమరో బోల్డ్ ఫొటోతోకనువిందు చేసింది.. కెరీర్ పరంగా చూస్తే జాన్వీ త్వరలో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఎన్టీఆర్ సరసన ఆయన 30వ చిత్రం 'దేవర'లో నటిస్తోంది.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.




# మానసిక చికిత్సకు తోడ్పడే ముగ్గు

ఆమె ఓ డిజైనర్.. కెరియర్‌లో దూసుకెలుతున్నారు. అలాంటిది ఓ ప్రమాదం వల్ల మెదడుకీ చేతికీ అనుసంధానం తప్పింది. చేస్తున్న పనేంటో.. తన స్నేహితులెవరో మర్చి పోయారు. అలాంటి ఆమె జీవితాన్ని ముగ్గు తిరిగి గాడిలో పెట్టింది. ఆ స్ఫూర్తితో దాన్ని మరెందరికో పనికొచ్చేలా చేస్తున్నారావిడ. అదెలాగో తెలుసుకోవాలంటే భార్గవిమణిని కలుసుకోవాలి.

భార్గవి.. ఇంటీరియర్ డిజైనింగ్ చదివారు. సింగపూర్, దుబాయ్‌ల్లోడిజైన్ సంస్థలు నెలకొల్పారు. దేశానికి తిరిగొచ్చి 2011లో చెన్నైలో 'ఎడ్జ్ డిజైన్ హౌజ్ (తర్వాత భార్గవి మణి అండ్ కన్సల్టెన్సీగా మార్చారు) ప్రారంభించారు. కమ్యూనికేషన్ డిజైన్, ఫొటోగ్రఫీ, యానిమేషన్.. ఇలా వివిధ అంశాల్లో సేవలందిస్తుంది సంస్థ. కెరియర్ పరంగా రాణిస్తూ గుర్తింపూ సంపాదించరుకున్నారు. 2018లో ప్రమాదంలో పదేళ్ల జ్ఞాపకాలు మర్చిపోయారామె. చుట్టూ ఉన్నవాళ్లు, కెరియర్.. అన్నీ మర్చిపోయారు. మెదడుకీ, చేతికి అనుసంధానం తప్పి.. చేత్తో తినడం, నీళ్ల గ్లాసు పట్టుకోవడమూ కష్టమయ్యేది. తన జీవితమేంటో తనకే తెలియని స్థితిలో పడిపోయారామె. అప్పుడు వాళ్లమ్మ సలహా ఆమె జీవితాన్ని నిలబెట్టింది.


'మాది చెన్నై. చిన్నప్పుడు రోజూ తెల్లవారుజామున లేచి కోలమ్ (ముగ్గు) వేసేదాన్ని. అదో సరదా జ్ఞాపకం. తరువాత చదువు, కెరియర్‌లో పడి మానేశా. అమ్మ 'కోలమ్ ప్రయత్నించి చూడు కనీసం ఓ వ్యాపకంగా అయినా పనికొస్తూందన్న సలహానిచ్చింది. మార్కెట్‌లో చాలా వెదికా ఏవైనా పుస్తకాలు కనిపిస్తాయేమోనని. అవేవీ నేర్చుకోవడానికీ, ప్రయత్నించడానికీ వీలుగా అనిపించలేదు. దీంతో అమ్మ సాయంతో మొదలుపెట్టా. ఒక్క గీత గీయడానికే రోజులు పట్టింది. అయినా పట్టు వదలకుండా ప్రయత్నించా. వారం రోజుల్లోనే చేతికి, కంటికీ సమన్వయం ప్రారంభమైంది. ఆ ఉత్సాహంతో రోజూ కొన్ని గంటలు ముగ్గ వేయడానికే కేటాయించేదాన్ని. ఇంటి ముందూ రోజుకో రకం వేయడం ప్రారంభించా. బాగున్న రోజు పాల అబ్బాయి నుంచి ఇంటి ముందు వాళ్లవరకు అందరూ వచ్చి చెప్పేవారు. క్రమంగా జ్ఞాపకాలూ తిరిగిరావడం ప్రారంభించాయి. ఒక్కొక్కరూ గుర్తుకు రావడం మొదలైంది. నాకెంతో ఇష్టమైన కెమెరానీ,

నా కెరియర్‌నీ మర్చిపోయా కొన్ని రోజులపాటు ఎవరినీ గుర్తించలేక గదికే పరిమితమయ్యా. తర్వాత అవన్నీ గుర్తొచ్చినప్పుడు అనందాన్ని మాటల్లో చెప్పలేను అంటారామె. కోలమ్ (ముగ్గు) మానసిక చికిత్సకీ తోడ్పడుతోంది అని గుర్తించాక దాన్ని అందరికీ చేరువచేయాలనుకున్నారామె.



ఇన్‌స్టా, యూట్యూబ్ మాత్రమే కాదు. 'కోలమ్ పోడు' పేరుతో వెబ్‌సైట్‌నీ ప్రారంభించారు. ఇన్‌స్టాగ్రామ్‌ని దాదాపు లక్షన్నర మంది అనుసరిస్తున్నారు. చుక్కల నుంచి మొత్తం గీయడం వరకూ నేర్చుకునేలా వాటిని తీర్చిదిద్దారు. 'ముగ్గు ఫోకస్‌ను పెంచుతుంది. సృజనాత్మకతతోపాటు సమస్యా పరిష్కార నైపుణ్యాలనూ మెరుగుపరుస్తుంది. నలుగురినీ ఒక చోటికి చేర్చగలదు అనే ఆవిడ తన ఆనెళ్ల ద్వారా వేలమంది పిల్లలు, పెద్దవాళ్లకు సాయపడుతున్నారు కూడా. సంప్రదాయ కళను సులువుగా నేర్చుకోగలుగుతున్నాం. మీ స్ఫూర్తి మేమూ ప్రయత్నిస్తున్నాం, పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది, మీ స్ఫూర్తిత మేమూ ప్రయత్నిస్తున్నాం. పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది. అంటూ కామెంట్లు పెడుతుంటారు. ఇంటి ముందు సాధారణంగా వేసే ముగ్గు. వేలమందికి మానసికంగా సాయపడటం గొప్ప విషయమే కదూ!

# పుచ్చకాయతో మోముకి మెరుపు



మోముకి మెరుపు తెచ్చే పుచ్చకాయ కాలాన్ని బట్టి చర్మ సంరక్షణ అవసరం. ముఖ్యంగా వేసవిలో ఎండ, తేమతో కూడిన వాతావరణం నుంచి మేనుని మెరిపించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం పుచ్చకాయ చక్కగా ఉపయోగపడుతుంది. దీన్నెలా వినియోగించాలంటే..

**ఫేషియల్ మిస్ట్:** పుచ్చకాయలో అధికశాతం నీరు ఉంటుంది. ఇది చర్మాన్ని సహజంగా తేమగా ఉంచుతుంది. పుచ్చకాయ ముక్కల్ని చేత్తో నలిపి రసాన్ని వడకట్టాలి. దీనికి కాస్త నిమ్మరసం చేర్చి ముఖానికి స్ప్రే చేస్తే సరి. చల్లదనంతో పాటూ మోము తాజాగానూ మెరిసిపోతుంది.

షుగర్ స్క్రబ్: ఈ పండులో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లూ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మన్ని మృదువుగా మారుస్తాయి. పుచ్చకాయ రసానికి కొద్దిగా పంచదార, కొబ్బరినూనె కలిపి ఒంటికి రాసుకుని వలయాకారంలో రుద్దాలి. ఇలా ఓ ఇరవై నిమిషాలు చేశాక కడిగేసుకుంటే సరి చర్మం కాంతులీనుతుంది.

**ఫేస్ మాస్క్:** జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్ అధ్యయనం ప్రకారం. పుచ్చకాయకు యూవీ కిరణాల వల్ల చర్మం దెబ్బతినకుండా కాపాడే శక్తి ఉంది. ఇది వాపునీ తగ్గించగలదట. ఇందులో ఉండే లైకోపీన్ ముఖాన్ని వన్నెలీనేలా చేస్తుంది. దీనికోసం పుచ్చకాయ ముక్కని నలిపి దానిలో కొద్దిగా పెరుగు, కొంచెం తేనె కలిపి ముఖానికి పూత వేసి కడిగితే పై ఫలితం మీ సొంతమవుతుంది.

**తలకు పూత:** ఈ వేసవి వేడికి ముఖమే కాదు జుట్టూ నిర్జీవంగా మారి, చిట్లుతుంది. ఈ ఇబ్బందులు తగ్గాలంటే పుచ్చకాయ రసానికి కాస్త కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి తలకు పట్టిస్తే సరి. ఇలా ఓ అరగంట ఉంచి తర్వాత తలస్నానం చేస్తే కేశాలకు కావలసిన పోషణ అంది నిగనిగలాడతాయి. ❑

# వేసవిలో సంప్రదాయ చేనేత



వేసవి మొత్తం కాటన్ డ్రెస్సులతోనే కలర్‌ఫుల్‌గా కనిపించడం ఎలాగా అని ఆలోచించేవారికి అచ్చతెలుగు అమ్మాయిలా లంగావోణీలో కనిపించాలనుకున్నా, లెహంగాలో గ్రాండ్ లుక్‌తో మెరిసిపోవాలన్నా, చుడీదార్‌తో ఆధునికం అనిపించాలన్నా, చీర అంచుతోనే అందాన్ని చుట్టేయాలన్నా మన చేనేతలు ఎప్పుడూ అగ్రభాగాన ఉంటాయి. పట్టుకున్న ప్రాముఖ్యత కాటన్స్‌కు లేదు అనుకునేవారికి సరైన ఎంపిక అవుతున్నాయి. వాటిలో ఖాదీ, మంగళగిరి, ఇక్కత్, నారాయణపేట్, గద్వాల్, వెంకటగిరి వంటి కాటన్ హంగులు తీరైన నిండుదనాన్ని తీసుకువస్తున్నాయి. ఈ వేసవిని ఇంపైన కళగా మార్చేద్దాం.









## చెలి చిట్కా

గ్రే వీల తయారీకి ఇంట్లో ఉల్లి పాయలు లేకపోతే క్యాబేజీ తురుమును ప్రత్యామ్నాయంగా వాడి చూడండి. కూరలు అదే రుచితో నోరూరించడం ఖాయం.

# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**రకాలు:**

1, బాక్టీరియల్ జింజినోస్టోమటైటిస్ : స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా వల్ల నోటి అపరిశుభ్రత వల్ల నోటి లోపం, చిగుళ్లపై పొక్కులు పుండ్లు ఏర్పడడం.

**వైరల్ జింజినోస్టోమటైటిస్ :** (కోల్డ్‌సోర్స్): హెర్పిస్ సింప్లెక్స్, కాక్సకి వైరస్ వల్ల నీటి పొక్కులు, బొబ్బలు, నోటి లోపల, నోరు వెలుపల జ్వరం, గొంతునొప్పి, ఆకలిలేకపోవడంతో వస్తుంది.

**థ్రష్:** నాలుక, పెదవులు లోపల, బుగ్గల లోపల తెల్లటిపూత ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

**ఆప్థాస్ స్టోమటైటిస్ (కాంకర్ సోర్స్):** 20% మందిలో 10-10 సంవత్సరాల ఒక దాని తర్వాత ఒకటి నోటి లోపల వస్తాయి.

**హ్యాండ్ ఫుట్ డిసీజ్:** నోటి ముందు భాగంలో నోటితో పాటు అరికళ్ళు, అరిచేతుల్లో వస్తుంది.

**హెర్పింజినా:** వేసవికాలంలో, నోటివెనుక గొంతులో పొక్కులతోపాటు జ్వరం, గొంతునొప్పి 5 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది.

**ట్రమాటిక్ స్టోమటైటిస్:** గాయాలు, గాట్లు, కోతలు, పగుళ్ళ వల్ల నోటి సమస్యలు వస్తాయి.

**రిస్క్ :** మెంటల్ రిటార్డేషన్, సెరిబ్రల్ పాల్సీ, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్నవారిలో, ఇమ్యూనిటీ ఉన్నవారిలో, ఎయిడ్స్ ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.



**కాంప్లికేషన్స్:** క్రానిక్ అల్సరేషన్, ... అల్సర్, సెకండరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి లక్షణాలు :** నోటి ముందు భాగంలో ఎక్కువగా వస్తుంది. నోటిలో మండుతున్నట్లు, ఏదో గ్రుచ్చుకున్నట్లు ఏర్పడకముందు ఉంటుంది. పొక్కులు, పుండ్లు వచ్చిన తర్వాత జ్వరం అలసట, చిగుళ్ళవాపు, లాలాజలం ఎక్కువగా ఊరడం, మ్రింగడంలో ఇబ్బంది. పుండ్లతో పాటు కొద్దిగా రక్త స్రావం, నొప్పి, నోరు దుర్వాసన లింఫ్ గ్రంథులు వాపు, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు-చికిత్స :** చిన్నవిగా ఉండే మందులు అవసరం లేదు. పొక్కులు 3 వారాలుపైన తరుచుగా ఉండే డాక్టర్ని సంప్రదించాలి. ఉప్పునీరు, బేకింగ్ సోడాతో పుక్కిలించి నోటి శుభ్రత పాటించాలి. మృదువైన బ్రిస్టల్ టూత్ బ్రష్‌తో మృదువుగా తోముకోవాలి. తినకముందు, తిన్న తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు, కూరగాయలు, (జామ, బొప్పాయి, ద్రాక్ష, క్యారెట్, క్యాపికం) తీసుకోవాలి. వేడి చేయకుండా కొబ్బరి నీళ్ల పెరుగు, 2-3 గ్లాసుల మజ్జిగ, పండ్ల రసాలు, సూప్‌లు, గంజి తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి బి కాంప్లెక్స్, జింక్, మల్టీవిటమిన్, ఆంటి బయాటిక్స్,కార్టికోస్టీరాయిడ్స్, ఆస్ట్రింజెట్స్, జెల్స్, వకాత్ వాష్ వాడాల్సి ఉంటుంది. పడని పదార్థాలకి దూరంగా ఉండాలి. సోడా, కారం, జంక్‌ఫుడ్ పుల్లవి తినరాదు. నొప్పి ఉన్న పొక్కులు, పుండ్లపై నెయ్యి, తేనె, లవంగ నూనె, తలసిరసం, వెన్న ఆలోవెరా, గ్లిసరిన్ అప్లై చేయవచ్చు. దంత వైద్యుడి దగ్గర చెకప్‌కి వెళ్ళి దంత సమస్యల్ని సరి చేసుకోవాలి.

**హోమియో చికిత్స :** ఆంటిమ్ క్రూడమ్-కారం, పులుపు తినలేరు. నాలుక మీద తెల్లనిపూత, పొక్కులుంటాయి. సల్ఫర్: క్రానిక్‌గా, తరుచుగా వచ్చేవారికి నాలుక అంచులు ఎర్రగా పొక్కులుంటాయి. మర్క్యుసాల్: నోటి పుండ్ల వల్ల నోరు దుర్వాసన, పసుపురంగుపూత ఇవేగాక అల్యుమినీ,నైట్రిస్ ఆసిడ్, ఆసిడ్ సల్ఫ్ వాడవచ్చు. ❑

# సకలగుణాభిరాముడు



సృష్టికి స్థితికారకుడు శ్రీ మహావిష్ణువు లోకాకళ్యాణం కోసం ఎత్తిన దశావతారాలలో ఏడవది శ్రీరామావతారం. భారతీయులకు ఆరాధ్యదైవం, ఆదర్శ ప్రాయం శ్రీరాముడే! భగవంతుడు ఎత్తిన మానవతారాల్లో రామావతారం పరిపూర్ణమైన అవతారమని రామాయణం చెబుతోంది. ఈ భూమి మీద పుట్టిన మనవుడేలా ప్రవర్తించాలి? ధర్మం తప్పకుండా ఎలా నడుచుకోవాలి? ఇచ్చిన మాటను తప్పకుండా ఎలా నిలుపుకోవాలి? ఇలా ప్రతి సన్నివేశంలో ఎలా ప్రవర్తించాలో కూడా చేసి చూపించాడు శ్రీరామచంద్రుడు. ఆయన ఆచరణే ఇప్పటికీ అందరికీ ఆదర్శప్రాయం. మూర్తీభవించిన ధర్మమే శ్రీరాముడు.



అప్పటినుంచి ఇప్పటిదాకా అన్ని యుగాల తర్వాత కూడా రామరాజ్యమే మనందరి స్వప్నం. మనసుని రంజింపజేసేది రమ్యమైన రామనామం. ఒక్కసారి 'రామా' అని పలికితే వెయ్యి సార్లు పలికిన ఫలితం వస్తుందనీ సాక్షాత్తు పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడని, ఆయన గుండెల్లో సీతారాములు కొలువై ఉంటారని చెబుతారు. శ్రీరాముని జీవితం ధర్మపరిపాలన, తన రాజ్యంలోని ప్రజలపట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, పితృవాక్య పరిపాలన కోసం జీవితాన్నిపణంగా పెట్టిన ఆయన ధర్మనిరతి, తమ్ముడికోసం రాజ్యాన్ని అలవోకగా వదిలిపెట్టిన రాముడి త్యాగనిరతి, ఇలా జీవితంలో ఏ సందర్భంలోనైనా,ఏ సన్నివేశంలోనైనా రామయణమే మనకు మార్గదర్శకం. అందుకే సకల సద్గుణ స్వరూపుడు శ్రీరాముడు మనకు ఆదర్శప్రాయుడయ్యాడు. ఆదర్శ పుత్రుడిగా,ఆదర్శ సోదరుడిగా, ఆదర్శ భర్తగా, ఆదర్శ రాజుగా, భక్తజన రక్షకునిగా వెలగొందిన శ్రీరామచంద్రుడు సర్వభక్తజన హృదయాలలో చెరగని ఇలవేల్పు అయ్యాడు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# ఖర్చు గురించి చర్చించారా ?



పెళ్లికి ముందే అబ్బాయితో ఇష్టాయిష్టాలు, అభిరుచులు వగైరా పంచుకుంటున్నారు. తెలుసుకుంటున్నారు అమ్మాయిలు. ఆర్థిక విషయాలు, భవిష్యత్తు ప్లాన్ చేసేసుకుంటున్నారు. మరి పెళ్లి ఖర్చు సంగతో? వివాహ సమయంలో విభేదాలకు దారితీసే ముఖ్య అంశాల్లో ఇదీ ఒకటి. అందుకే గురించి ముందే చర్చించమంటున్నారు నిపుణులు.

▸ పెళ్లంటే మామూలు ఖర్చా? మధ్యతరగతి కుటుంబాలకు అది ఇప్పటికీ భారమే. మీ ఇంటి, అమ్మానాన్నల ఆర్థిక పరిస్థితి ఎలాగే తెలిసే ఉంటుంది. కాబట్టి, దాన్ని దృష్టిలో ఉంచుకుని పెళ్లి ఖర్చును పంచుకునే విషయంపై అవతలి వారితో మాట్లాడండి. ఎవరు వేటిని చేసుకుంటారన్నది తెలిస్తే ప్రణాళిక వేసుకోవడం సులువవుతుంది.

▸ మన సంప్రదాయంలో పెట్టుపోతలకు ప్రాధాన్య మెుక్కువ. ఏదైనా సంఖ్య తెలుసుకొని ఊరుకోవద్దు. మీ బడ్జెట్ అంచనా వేసుకొని, దానిలోనే తీసుకోగలమని ముందే చెప్పండి. ఏమేమి ఇవ్వాలనుకుంటున్నారో ముందుగానే తెలియజేసినా అనవసర విభేధాలకు చోటుండదు.

▸ జీవితంలో ఒక్కసారి జరిగే వేడుక ఘనంగా అన్న ఆలోచనే చాలా మంచిది. దీనికి తోడు నయా దోరణులను అనుసరించాలన్న కోరిక. మరి ఖర్చు? తడిసి మోపెడవుతుంది. అలాగని అశల్ని వదులుకోనవసరం లేదు. మరీ దగ్గరివారితో హల్దీ, కెమెరాతోనే ఫొటోషూట్‌లు.. ఇలా బోలెడు ప్లాన్ చేసుకోవచ్చు. ప్రాధమ్యాలు గుర్తించాలి. అవతలి వారినీ సర్ అనిపించాలంతే.

▸ అన్నింటిలోనూ సగం సగం అంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. నీకు సగం నాకుసగం, అలా అనుకోకుండా వేడుకలను పంచుకోండి. పెళ్లి ఒకరు చేస్తే ఇంకొకరు రిసెప్షన్.. ఇలా ఏమనుకుంటారో అని ఆలోచించొద్దు. వివాహమంటే ఇద్దరు మనుషులే కాదు.. రెండు కుటుంబాల కలయిక కూడ. ఒకరినొకరు అర్థం చేసుకుంటేనే ఇరు కుటుంబాల మధ్య అనుబంధం పెనవేసుకునేది. గొడవలు, భవిష్యత్ ఇబ్బందులకు తావివ్వొద్దంటే చర్చించడం మార్చిపోకండి మరి. ❑

# శాకాహారులకు ప్రొటీన్లు ఎలా!



శారీరక ఎదుగుదలకూ, జీవక్రియల చురుకుదనానికీ ఎముక వృద్ధికీ, కండరాల ఆరోగ్యానికీ .. ప్రొటీన్లు ఎంతో అవసరం. మాంసాహారులకు ఇవి పుష్కలంగా అందుతాయి. మరి శాకాహారుల మాటేంటి అంటారా? మీ కోసమే ఈ ప్రత్యామ్నాయ ఆహారాలు.

▸ సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృతుల్లో 72 శాతం పొందవచ్చు. ఇందుకోసం మనం ఆహారంలో 30 గ్రాముల సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. ఆ తర్వాత పొట్టుతియకుండా వేసే పెసరట్ల నుంచి కూడా అత్యధికంగా ఆ పోషకాలను అందుకోవచ్చు. ఇవి లేనప్పుడు బీన్స్‌ని కూరల్లో వాడుకోవచ్చు.

▸ నువ్వులూ, అవిసెగింజలూ, గుమ్మడి గింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తుల అవసరం తీరిపోతుంది.

▸ పిస్తా, జీడిపప్పుతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికంగా అందుతాయి. ఇందుకోసం మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఓ ఇరవై గ్రాములు తింటే చాలు.

▸ దంపుడు బియ్యంతో పోలిస్తే మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా రోజవారీ అవసరాల్లో 18 శాతం అందుతాయి.

▸ గుడ్డతో సమానంగా పీనట్‌బటర్ నుంచి ఒక రోజుకు అవసరం అయినా ప్రోటీన్లులో సగం అందుతాయి. అయితే రోజూ కాకుండా అప్పుదప్పుడు తీసుకోవడం మంచిది. పాలతో పోలిస్తే పెరుగు నుంచి అంటే మాంసకృత్తులు అధికం. ❑

# సన్‌రైజర్స్‌పై అభిమానం చాటుకున్న వార్నర్




**న్యూఢిల్లీ:** జట్టునుంచి తనను తొలగించినా, కెప్టెన్సీనుంచి తనను తప్పించినా జట్టు ఫ్రాంచైజీపై ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తన మమకారాన్ని వీడలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది కూడా ఆతడిపేరే. హైదరాబాద్ తనకు రెండో ఇల్లు అని వార్నర్ గర్వంగా చెపుతుండేవాడు. గత సీజన్‌లో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ ఆతడిచేత వాటర్ బాటిళ్లు కూడా మోయించిందని విమర్శలు వచ్చాయి. ఫ్యాన్స్ జీర్ణించుకోలేక పోయారు. తర్వాత సన్‌రైజర్స్‌లో మళ్లీ వార్నర్ కనిపించలేదు. ఇక గత సీజన్‌నుంచి ఢిల్లీకేపిటల్స్ తరపున ఆడుతున్న వార్నర్‌కు తెలుగురాష్ట్రాల్లో భారీ సంఖ్యలోఫ్యాన్స్ ఉంది. వార్నర్‌కు కూడా తెలుగోళ్లంటే విపరీతమైన అభిమానం. తనను తొలగించిన సన్‌రైజర్స్‌పై ఇప్పటివరకూ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. ఇటీవలే ఒక షోలో మాట్లాడుతూ సన్‌రైజర్స్‌కు ఆడిన వేళ తాను ఎంతో ఎంజాయ్ చేసానన్నాడు. 2016లో టోర్నీ గెలవాలంటే మరో నాలుగు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది. గెలుపుబాధ్యతను బౌలర్లకు అప్పగించానని, బౌలింగ్‌కు వచ్చినపుడు ఇదే చివరిది అనుకోవాలని చెప్పానని, అలాగే మేం గెలిచామన్నారు. టోర్నీ గెలవడానికి కారణం మా బౌలర్లేనని చెప్పాడు. 2016లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ టోర్నీ విజేతగా నిలిచింది. ఆసీజన్‌లో బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసారు. డేవిడ్ వార్నర్, శిఖర్‌ధావన్ బ్యాట్‌తోసత్తాచూపించారు. 2016లో తొమ్మిది అర్థశతకాలు చేసిన వర్నార్ 848 పరుగులుచేయగా ధావన్ 501 పరుగులుచేసాడు. అందుకే తనకు సన్‌రైజర్స్ అంటే అభిమానం అంటూ చెప్పుకొచ్చాడు.



# భారత్‌లో ఆఫ్ఘాన్ సిరీస్‌కు సీనియర్లు దూరం!


**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన వెంటనే భారత జట్టు సొంతగడ్డపై ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే తీరికలేని షెడ్యూలు కారణంగా ఈ సిరీస్ నిర్వహణపై సందేహాలున్నాయి. కానీ బిసిసిఐ మాత్రం సిరీస్ నిర్వహిస్తామని చెపుతోంది. ద్వితీయ శ్రేణి జట్టుతో ఈ సిరీస్ ముగించాలనిచూస్తోంది. దీనితో డబ్ల్యుటిసి ఆడిన జట్టంతా కూడా ఆఫ్ఘన్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉంది. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు మాజీ కెప్టెన్ కోహ్లీ ఓపెనర్‌వుభ్‌మన్‌గిలత్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి విశ్రాంతి కల్పిస్తారు. హార్థిక్ పాండ్యా సారథ్యంలో యువ ఆటగాళ్లతో జట్టు ఎంపికచేస్తారని వినికిడి. ఇప్పటికే సెలక్టర్లు జట్టు ఎంపికపై ఫోకస్‌పెట్టారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన ఆటగాళ్లకు ఛాన్స్ఇస్తారని అంచనా. రాజస్థాన్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఆకాశ్‌మధ్వాల్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, జితేశ్‌శర్మ వంటి యువకులతో జట్టును ఎంపికచేస్తారని అంచనా. సిరీస్ షెడ్యూలు బిసిసిఐ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐపిఎల్‌ముగిసాకే క్లారిటీ రానున్నదని అంచనా. ఈ సిరీస్ జూన్‌మధ్యస్తంలో జరుగుతుంది. సిరీస్ ముగిసిన తర్వాత భారత జట్టు వెస్టిండీస్ పర్యటనకువెళుతుంది. అక్కడ రెండు టెస్ట్‌లు, మూడు వన్డేలు, ఐదు టి20లు ఆడుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కోసం అంచనా జట్టు ఈవిధంగా ఉంటుందని తెలుస్తోంది. రుతురాజ్‌గైక్వాడ్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, రాహుల్‌త్రిపాఠి, తిలక్‌వర్మ, నేహల్ వధేరా, జితేశ్‌శర్మ, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, ఆకాశ్‌మధ్వాల్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, మోహిసిన్‌ఖాన్, విజయ్‌శంకర్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలు జోరందుకున్నాయి.

# ఫైనల్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూల్లో తొక్కిసలాట!

## జిసిఎ, బిసిసిఐలపై ఆరోపణల వెల్లువ



**అమ్మాదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ క్వాలిఫయర్2 ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల జారీలో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర విమర్శలపాలయింది. టికెట్ల కోసం ఫ్యాన్స్ వెల్లువెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారు ఫిజికల్ టికెట్లకోసం భారీ క్యూకట్టారు. టికెట్లకోసం గంటలకొద్దీ లైన్లలో నిరీక్షణ తప్పడంలేదు. లక్షమంది సీటింగ్ కెపాసిటీ ఉన్న స్టేడియంలో ఐపిఎల్ క్వాలిఫయర్2తోపాటు ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ వేదికగా అమ్మేసారు.పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌ద్వారా టికెట్లన్నీ అమ్ముడుపోగా ఫిజికల్ టికెట్లకోసం ఫ్యాన్స్ పోటెత్తారు. రెండుమ్యాచ్‌లకు సంబంధించిన అభిమానులు రావడంతో పరిస్థితిచేయిదాటిపోయింది. అభిమానులు కంట్రోల్‌చేసే క్రమంలో జిసిసి పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. 45 డిగ్రీల ఎండలో జనాలు టికెట్లకోసం బారులు తీరారని, మ్యాచ్‌కోసం అభిమానులు తమజీవితాలు పణంగా పెడుతున్నారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. బిసిసిఐతోపాటు జిసిసి అధికారుల తీరుపై ఫ్యాన్స్ ఆగ్రహంతోఉన్నారు. కనీస ఏర్పాట్లుకూడా చేయలేదని మండిపడుతున్నారు. అయినా ఆన్‌లైన్ వేదికగా టికెట్లు అమ్మినతర్వాత ఫిజికల్ టికెట్లు ఎందుకని నిలదీస్తున్నారు. ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉన్నా బిసిసిఐ ఇంకా పాతపద్ధతిని కొనసాగించడం ఎంతవరకూ సమంజసమని నిలదీస్తున్నారు. చాలా టికెట్లను బ్లాక్‌లో అమ్మారని జిసిఎపై తీవ్ర ఆరోపణలువస్తున్నాయి. ఇపుడే ఇలా ఉంటే వన్డేప్రపంచకప్‌లోభాగంగా భారత్‌పాక్ జట్లమధ్య జరిగే మ్యాచ్ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.



# గుడ్‌మార్నింగ్ లండన్..

## ఇన్‌స్టాలో కోహ్లీ పోస్ట్

**లండన్:** రెండునెలలపాటు ఐపిఎల్‌తోపూర్తి బిజీగా గడిపిన ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. వచ్చేనెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడేందుకు టీమిండియా బ్యాచ్లఉగా ఇంగ్లండ్‌కు చేరుతోంది. ఇప్పటికే పుజారా అక్కడికి వెళ్లిప్రాక్టీస్‌ప్రారంభించగా డబ్ల్యుటిసి టెస్టులో ఆడే మిగిలిన టీమిండియా ఆటగాళ్లు బ్యాచ్‌లుగా విడిపోయి ఇంగ్లండ్‌కువెళ్లారు. లండన్ ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం ఇది వరుసగా రెండోసారి. గత ఏడాది న్యూజిలాండ్‌తోజరిగిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఓటమి పాలయింది. ఈసారి మాత్రం ఎలాగైనా ఆసీస్‌ను ఓడించి డబ్ల్యుటిసి ఛాంపియన్‌గా అవతరించాలనిచూస్తోంది. లండన్‌చేరినట్లుగా సూచనచేస్తూ కోహ్లీ సెల్ఫీతీసి ఇన్‌స్టా స్టోరీలో షేర్‌చేసాడు. లండన్‌మార్నింగ్స్ అంటూ క్యాప్షన్ జతచేసాడు. లండన్‌లో వాతావరణం ఎంతో బాగుంది. తొలిరోజు ఆహ్లాదకరంగామొదలైంది అంటూ తెలిపాడు. కోహ్లీని ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న వారి సంఖ్య 2.5 కోట్లకు చేరింది. ఐపిఎల్‌సీజన్‌లో కోహ్లీ తన సూపర్‌ఫామ్ కొనసాగించాడు. 14 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 639 పరుగులుచేసాడు. వీటిలో రెండు వరుస సెంచరీలుచేస్తే ఆరు అర్ధసెంచరీలున్నాయి. ఇదే ఫామ్‌ను డబ్ల్యుటిసి ఫైనల్‌లోచూపించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

# ప్రపంచ టెస్టుఛాంపియన్ విజేత ప్రైజ్‌మనీ ఎంతంటే...

**దుబాయి:** ఐసిసిసి ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ విజేతకి రూ.13.23 కోట్లు నగదు బహుమతి లభిస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి శుక్రవారం అదికారికంగా ప్రకటించింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య జూన్ ఏడునుంచి 11వరకూ ఇంగ్లండ్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. ఈ మేరకు ఇప్పటికే కొంతమంది భారత క్రికెటర్లు ఇంగ్లండ్‌కు వెళ్లిపోగా ఈనెల 28న ఐపిఎల్ ముగిసిన తర్వాత మొత్తం అందరూ లండన్‌కు చేరుకుంటారు. టెస్టు ఛాంపియన్‌షిప్‌కి ఆదరణపెరిగినా మొదటి ఎడిషన్‌లో ఇచ్చినంత ప్రైజ్‌మనీ ఈ ఎడిషన్‌లోను ఇవ్వబోతున్నట్లు ఐసిసి వెల్లడించింది. 2019: 2021 ఎడిషన్‌లో న్యూజిలాండ్ టీమ్ విజేతగా నిలిస్తే అప్పట్లో కివీస్‌కి రూ.13.23 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. అలాగే రన్నరప్‌గా నిలిచిన భారత్ జట్టుకి రూ.6.61 కోట్లని ఐసిసి ఇచ్చింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2011: 2023 ఎడిషన్‌కోసం ఓవరాల్‌గా రూ.31.4 కోట్ల ప్రైజ్‌మనీని ఐసిసి కేటాయించింది. ఇందులో విజేత రన్నరప్‌కి పెద్ద మొత్తంలో దక్కనుండగా ఆ తర్వాత టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో ప్లేస్ ఆధారంగా మిగిలిన ఏడు జట్లకి ఐసిసి పంచు తుంది. మొత్తం తొమ్మిది టెస్టుదేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా మ్యాచ్‌లు ఆడాయి. మూడోస్థానంలో నిలిచిన దక్షిణా ఫ్రికాకు 4.50 లక్షల డాలర్లప్రైజ్‌మనీ దక్కనుంది. పాయింట్ల పట్టికలోనాలుగోస్థానంలోనిలిచిన ఇంగ్లండ్‌కు 3.50 లక్షల డాలర్లు, ఐదోస్థానంలోఉన్న శ్రీలంకకు రెండులక్షలడాలర్లు అందుతాయి. ఆరోస్థానంలోనిలిచిన న్యూజిలాండ్, ఏడోస్థానంలో ఉన్న పాకిస్థాన్, ఎనిమిదోస్థానంలోఉన్న వెస్టిండీస్, చివరిస్థానంలోఉన్న బంగ్లాదేశ్‌లకు ఒక్కొజట్టుకు లక్షడాలర్లు అందనున్నాయి.

# ధోనీకి వచ్చే పాపులారిటీ రోహిత్‌కు ఏదీ?: గవాస్కర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లోముంబయికి అత్యధికంగా ఐదుసార్లు ట్రోఫీని అందించి గొప్ప కెప్టెన్‌గా రోహిత్‌శర్మ కొనసాగుతున్నసంగతి తెలిసిందే. గత ఐపిఎల్‌లోపేలవంగా ప్రదర్శించి తర్వాత పుంజుకుని ఈ సీజన్‌లో తిరిగి తన జట్టును టైటిల్‌రేసులో నిలిపాడు ధోనీ. చెన్నై సారథి ధోనీకి వచ్చినంత పాపులారిటీ రోహిత్‌కు రాలేదని మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో లక్నోపై ఆకాశ్ మధ్వాల్ అద్భుత ప్రదర్శనచేసాడు. ఆతడికి ఛాన్స్ ఇచ్చి ప్రోత్సహించిన సారధి రోహిత్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇలాంటి విషయాల్లో చెన్నై సారధి ధోనీకి వచ్చినంతపేరు హిట్‌మ్యాన్‌కు వస్తుందని భావించడంలేదని గావస్కర్ లన్నాడు. నిజానికి ఆతడిపై అంచనాలు పెద్దగా ఉండవు. అయితే ఆతడు ముంబయి జట్టుకు ఐదు టైటిళ్లు తెచ్చాడు. ఒకవేళ ధోనీ సారథ్యంలో మధ్వాల్ ఈప్రదర్శనచేస్తే క్రికెంట్‌ప్రపంచం ఆతడిగురించి ఎంతో గొప్పగా చెప్పేదని కానీ రోహిత్‌పరంగా అలాజరగదని సన్నీ అన్నాడు. లక్నోతో మ్యాచ్‌లో రోహిత్ వ్యూహాలను గవాస్కర్ ప్రశంసించాడు. వధేరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నారని, తొలుత బ్యాటింగ్‌చేస్తున్నపుడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటర్లను తీసుకోరు. రోహిత్ మాత్రం ఇక్కడ ఇలాంటినిర్ణయం తీసుకుని రిజల్టు సాధించాడని గవాస్కర్ పేర్కొన్నారు. ఆతడిదే ఈ క్రెడిట్‌అని కితాబునిచ్చాడు.

# అలీబాబాలో కొత్తగా 15వేల కొలువులు!

**చైనా, మే 26:** ఆర్థిక అనిశ్చితితో ప్రపంచమంతా అనేక కంపెనీల్లో నియామకాలు మందగించి లేఆఫ్‌ల బాటపడుతున్న వేళ చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఈ సంవత్సరం 15వేల మందిని నియమించుకోనున్నట్లు ప్రకటించింది. చైనీస్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తన ఆరు ప్రధాన వ్యాపార విభాగాలన్నింటిలో కలిసి ఈ యేడాది మొత్తంగా 15వేల మందిని నియమించుకోనున్నట్లు అలీబాబా గ్రూప్ చైనీస్ మైక్రో బ్లాగింగ్ వెబ్‌సైట్ వీబో ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త నియామకాల్లో 3వేల మంది యూనివర్సిటీ గ్రాడ్యుయేటర్లను రిక్రూట్ చేయనున్నట్లు తెలిపింది. అంటే ఫ్రెషర్లకు అవకాశం ఇవ్వనుంది. తమ సంస్థలో భారీగా తొలగింపులు జరగనున్నాయని గతంలో వచ్చిన వార్తలను పుకార్లుగా కొట్టిపారేసింది.




ఉద్యోగులు వెళ్లిపోవడం అనేది సాధారణ ప్రవాహంలో భాగమని పేర్కొంది. కాగా అలీబాబాకు చెందిన క్లౌడ్ విభాగం ఉద్యోగ కోతలను ప్రారంభించిందని, సుమారు 7శాతం సిబ్బందిని తగ్గించవచ్చని కూడా ఇటీవల బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. అలీబాబా 15వేల ఉద్యోగాల నియామకాల గురించి వెల్లడించడం ద్వారా బ్లూమ్‌బర్గ్ నివేదిక అవాస్తవం అని తెలియచేసింది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేనియల్ జాంగ్ మే నెల ప్రారంభంలో మొదటిసారిగా కంపెనీ వివరాలను వెల్లడించారు. 2023 మార్చి నాటికి సంస్థలో 2,35,000 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు.

## ఆరువేల మందికి మెటా గుడ్‌బై




**న్యూయార్క్, మే 26:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసింది. తాజాగా మరో 6వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా ఉద్యోగులను తీసివేయనున్నట్లు మార్చిలో సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ ప్రకటించిన విషయం విదితమే. దాదాపు 10వేల మందికి ఉద్వాసన పలుకుతామని మార్చిలోనే మెటా ప్రకటించింది. వీటిని ఏప్రిల్, మేలో రెండు విడతలుగా చేపడతామని వెల్లడించింది. అందుకనుగుణంగానే ఏప్రిల్‌లో 4వేల మందిని ఇంటికి పంపింది. మిగిలిన 6వేల మందిని తాజాగా తొలగించింది. మార్కెటింగ్, సైట్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ఇంజినీరింగ్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ సహా చాలా విభాగాల్లో తొలగింపులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్‌యేతర విభాగాల్లో అత్యధిక తొలగింపులు ఉన్నట్లు తెలిసింది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు లింక్డిన్ వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తొలగింపుల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల నూ మెటా ఇంటికి పంపింది. పింక్ స్లిప్స్ అందుకున్న వారిలో భారత్‌లో పలువురు ఉన్నతోద్యోగులు ఉన్నట్లు తెలిసింది. మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ అవినాశ్ పంత్, మీడియా పార్ట్‌నర్‌షిప్స్ డైరెక్టర్ సాకేత్ ఝా సౌరభ్ కూడా ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇలా భారత్‌లో మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్, మానవ వనరుల విభాగాల్లో పలువురు ఉద్యోగాలు కోల్పోయారు.

## లక్ష మార్కునకు చేరనున్న సెన్సెక్స్: జెఫరీస్

**ముంబై, మే 26:** ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ సెన్సెక్స్ ఎప్పుడైనా లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుతం సెన్సెక్స్ 62,486 వద్ద ఉంది. అంటే ఇక్కడి నుంచి మరో 60 శాతం పెరిగితే కానీ సెన్సెక్స్ లక్ష మార్కును చేరుకోలేదు. జెఫరీస్ ఈక్విటీస్ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ వూడ్ ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. భారత స్టాక్ మార్కెట్ అనిశ్చితుల్లోనూ ముందుకే కొనసాగుతుందన్న అంచనాలను వ్యక్తం చేశారు. సెన్సెక్స్ 1,00,000 మార్క్‌ను చేరుకునేందుకు ఎంతో సమయం పట్టక పోవచ్చు. భారత్ దీర్ఘకాల బుల్ మార్కెట్ బాటలోనే ఉంది. అవరోధాలను అధిగమించుకుని ముందుకే సాగుతుంది. రాబోయే 12 నెలలకు సంబంధించి ఒక ఆందోళనకరమైన ప్రశ్న ఉదయిస్తోంది. మోడీ తిరిగి ఎన్నికవుతారా? అన్నదే ఈ ప్రశ్న అని క్రిస్టోఫర్ వూడ్ పేర్కొన్నారు. సెన్సెక్స్ 2026 చివరికి లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని గతేడాది ఫిబ్రవరిలో క్రిస్టోఫర్ వూడ్ తన అంచనాను వ్యక్తంచేయడం విశేషం. ఆసియా, వర్ధమానదేశాల్లో భారత్ దీర్ఘకాలంలో మంచి పనితీఉ చూపిస్తుందని జెఫరీస్ అంచనా వేసింది. దీర్ఘ కాలంలో వాల్యూయేషన్లు నిదానిస్తాయని, భారత్ వృద్ధి అవకాశాల పట్ల ఇన్వెస్టర్లు నమ్మకం ప్రదర్శించొచ్చని పేర్కొంది. భారత్‌లో స్థానిక డిమాండ్ బలంగా ఉంది. ఇది ఈక్విటీ మార్కెట్ల అంచనాలకు మద్దతుగా నిలుస్తుంది. రుణాల్లో వృద్ధి కొద్దిగా నిదానించినా, ఇప్పటికీ బలంగా ఉంది అంటూ తన అంచనాలను వ్యక్తీకరించింది.




# వాణిజ్యం


# ఇంధన ధరల వల్లే జర్మనీ మాంద్యం

**బెర్లిన్, మే 26:** గత సంవత్సరం విపరీతంగా పెరిగిన ఇంధన ధర జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడానికి కారణమైంది. అలాగే 2022 చివరి నాటికి యూరప్‌లోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి దెబ్బతింది. ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన డేటా ప్రకారం జనవరి-మార్చి కాలంలో జర్మనీ జిడిపి 0.3శాతం క్షీణించింది. ఇది 2022 చివరి త్రైమాసికంలో యూరప్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో 0.5శాతం తగ్గుదలని అనుసరిస్తుంది. వరుసగా రెండు త్రైమాసికాల్లో జర్మన్ ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. మొదటి త్రైమాసికంలో గృహ వ్యయం 1.2శాతం తగ్గింది. దుకాణదారులు ఆహారం, బట్టలు, ఫర్నిచర్‌పై స్ప్లాష్ చేయడానికి ఇష్టపడరు. గత త్రైమాసికంతో పోలిస్తే ప్రభుత్వ వ్యయం కూడా 4.9శాతం తగ్గింది. అధికంగా పెరిగిన ఇంధన వ్యయాలు ద్రవ్యోల్బణానికి దారితీసింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పుడు యూరోపియన్ ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. ఆ తర్వాత రష్యా యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. జర్మనీ అత్యవసర పరిస్థితిని ప్రకటించేలా చేసింది. రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థ భారీగా ప్రభావితమైంది. రష్యా సహజవాయువు సరఫరా అకస్మాత్తుగా ఆపివేయబడితే, 2023లో దేశ జిడిపి 2.2శాతం తగ్గుతుందని 2022 ఏప్రిల్‌లో జర్మన్ ఎకనామిక్ ఇన్‌స్టిట్యూట్‌ల నివేదిక వెల్లడించింది. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న జర్మనీ మాంద్యంలోకి జారుకోవడం ప్రత్యక్షంగా భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనప్పటికీ ఆ ప్రకంపనల ప్రభావం కొంత ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ పారిశ్రామిక దేశాలలో ఇది చెత్త పనితీరును కలిగి ఉంది.




# రూ.2వేల నోట్లను నిలిపేసిన ఎన్‌బిఎఫ్‌సిలు!

**న్యూఢిల్లీ, మే 26:** ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ ఇటీవల ఆర్‌బిఐ ఉపసంహరించుకున్న రూ.2 వేల నోట్లను వినియోగదారులకు ఇవ్వడం నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముత్తూట్ ఫిన్‌కార్ప్, ఇండెల్ మనీతో సహా ప్రముఖ గోల్డ్ లోన్ కంపెనీలు తమ కస్టమర్లకు రూ.2వేల నోట్లను జారీచేయట్లేదని స్పష్టం చేశాయి. ఆర్‌బిఐ సెప్టెంబరు 30 వరకు పెద్దనోటు చట్టబద్ధంగాఉంటుందని చెప్పినప్పటికీ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు తాజా నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఎన్‌బిఎఫ్‌సీలన్నీ రూ.2వేల నోటును ప్రజల నుంచి తీసుకోవడం కొనసాగిస్తున్నాయని, అవసరమైనప్పుడు కెవైసి వివరాలను కోరుతున్నట్లు పేర్కొంటున్నాయి. వినియోగదారులు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో బంగారంపై రుణంతీసుకునే వారికి రూ.2వేల నోటును ఇవ్వడం లేదని ముత్తూట్ ఫిన్‌కార్ప్ డైరెక్టర్ థామస్ జార్జ్ ముత్తూట్ అన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేస్తారు. అలాగే స్కూళ్లు, కాలేజీల కోసం అంటూ రానున్న మూడు నెలల పాటు బంగారంపై రుణాలు తీసుకోవడం పెరుగుతాయి. ఈ సమయంలో రూ.2వేల నోట్లను వారికి ఇవ్వడం వల్ల మార్పిడి విషయంలో ఇబ్బందులు పడవచ్చు.



## గల్ఫ్‌లో భారతీయులకు రూ.2వేల నోట్ల కష్టాలు!

**న్యూఢిల్లీ, మే 26:** రూ.2వేల నోట్లు ఉపసంహరణ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, భారత పర్యాటకులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. వాటిని మార్చుకునేందుకు ఆయా దేశాల్లోని మనీ ఎక్స్ఛేంజీలు నిరాకరిస్తున్నాయి. ఫలితంగా నోట్ల మార్పిడి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లోని మనీ ఎక్స్ఛేంజీలు నోట్లు మార్చేందుకు నిరాకరిస్తున్నాయి. భారతీయ టూరిస్టుల నుంచి ఆ నోట్లను తీసుకుంటే మళ్లీ తాము వాటిని మార్చుకోగలమో, లేదోనన్న అనుమానం వారిని వేధిస్తోంది. అందుకనే ఎందుకొచ్చిన గొడవ అంటూ వాటిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నాయి. నోట్లను భారతీయ బ్యాంకుల్లోనే మార్చు కోవాలని చెబుతున్నాయని పర్యాటకులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తమకు పాలుపోవడం లేదని వాపోతున్నారు. రూ.2వేల నోటును చలామణి నుంచి ఉపసంహరిస్తుండడం వల్ల తమ వద్ద ఇప్పటికే పేరుకుపోయిన నోట్లకు ఎక్స్ఛేంజ్ రేటు బాగా తగ్గిపోతోందని వారు భయపడుతున్నారని తెలుస్తోంది. అందుకే కొత్తగా మళ్లీ రూ.2వేల నోట్లను తీసుకోవడం లేదని తెలిసింది.



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప నష్టాల్లో కొనసాగిన సూచీలు వెంటనే లాభాల్లోకి మళ్లాయి. చివరి వరకు అదే ట్రెండ్ కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 629 పాయింట్లు పెరిగి 62,502కి చేరింది. నిఫ్టీ కూడా 178 పాయింట్లు పెరిగి 18,499కి చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.79శాతం, సన్‌ఫార్మా 2.36 శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2.02శాతం, హిందుస్థాన్ యూని లీవర్ 1.89శాతం, విప్రో 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.61శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 0.36శాతం, ఎన్‌టిపిసి 0.03శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.